గత వారంలోని వార్తల వివరాలు — సాహితీ పేజీ ప్రచారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఒంగోలు, fb.com/vaartha

PUBLISHED FROM ONGOLE, GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

22-8-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 203, పేజీలు : 12 వెల : 6.50


దేశప్రగతిలో మహిళల కృషి అనిర్వచనీయం: రాష్ట్రపతి
9లో

తీరానికి కొట్టుకొచ్చిన 250 కిలోల డ్రగ్స్

# దసరా కానుకగా ఒక డిఎ

## ఉద్యోగులకు సర్కార్ వరం

## కొత్త పెన్షన్ విధానం అమలుపై ఆర్డినెన్స్

## కాంట్రాక్ట్ రెగ్యులరైజేషన్ జీవోలో మార్పు

## ఎన్జీవోల 21వ మహాసభలో సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు21,ప్రభాతవార్తప్రతినిధి:**సంక్షేమం, అభివృద్ధి, సేవా ఫలాలు ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉద్యోగులే నిలుస్తున్నారని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు.సీపీఎస్ స్ధానే జీపీఎస్‌ను అత్యంత అధ్యయనం తరువాత అమలులోకి తీసుకుని వస్తున్నామన్నారు,త్వరలో ఇందుకు సంబంధించి ఆర్డినెన్స్ విడుదల చేస్తామని స్పష్టం చేస్తారు. ఉద్యోగస్తులకు దసరా కానుకగా ఒక డిఏను మంజూరు చేస్తున్నామని,కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజెషన్ జీవోలో మార్పు చేసామన్నారు.2014 జూన్ కటాఫ్ నిబంధనను తొలిగించామన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులకు, ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారికి మంచి చేసామన్నారు.వైద్యఆరోగ్యశాఖ పరిధిలోని మహిళలకు అయిదు అదనపు క్యాజులీవులు ఇస్తామని ఉద్యోగుల హర్ష ధ్వనుల మధ్య ప్రకటించారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన ఏపీఎన్జీవోస్ 21వ మహాసభల్లో సోమవారం ముఖ్యమంత్రి జగన్ పాల్గొన్నారు.సభలో జ్యోతి ప్రజ్వలన చేసారు.అనంతరం ఉద్యోగుల సమస్యలు,ప్రభుత్వం వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలు,ముఖ్యమంత్రి జగన్ తీసుకుంటున్న శ్రద్ధపై ఏపీఎన్జీవోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి శ్రీనివాసరావు ప్రశంసిస్తూ ప్రసంగించారు.తమకు పెండింగ్‌లో ఉన్న రెండు డిఏల మంజూరు,వైద్యఆరోగ్యశాఖలో మహిళలకు ప్రత్యేకంగా అయిదు క్యాజులీవులు మంజూరు చేయాలని కోరారు.బండి శ్రీనివాసరావు ప్రసంగం అనంతరం సీఎం జగన్ ప్రసంగిస్తూ విధాన నిర్ణయాలు(పాలసీలు) చేసేది ప్రభుత్వమైతే, అమలు చేసేది మాత్రం ఉద్యోగులేనన్నారు.ఉద్యోగుల సంతోషం, భవిష్యత్తు తమ ప్రభుత్వ ప్రాధాన్యత, తన బాధ్యత అన్నారు. ప్రభుత్వ కుటుంబంలో కీలక సభ్యులు ఉద్యోగులని తెలిపారు. గ్రామ స్థాయిలోనే సేవలు అందుబాటులోకి తీసుకుని వస్తూ 1.35లక్షల శాశ్వత ఉద్యోగాలు ప్రారంభంలోనే ఇచ్చామన్నారు.ఏపీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తే సమస్యలు వస్తాయని వారించినా వెనకడుగు వేయలేదని సీఎం జగన్ చెప్పారు.తాము నిజాయితీ, కమిట్మెంట్‌తో అడుగులు వేసామన్నారు.పదవీ విరమణ వయస్సుని 60నుంచి 62 ఏళ్ళకు పెంచామన్నారు.గత ప్రభుత్వంలో ఎన్నికల ముందు వరకు ఒక్క రుపాయి కూడా జీతం పెరగని వారికి ఈ ప్రభుత్వంలో జీతాలు పెంచామన్నారు.ఓట్లు వేయించుకోవాలన్న దుర్బుద్ధితో గత ప్రభుత్వం జీతాలు ఎన్నికల సమయంలో పెంచిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం తగ్గినా,ఖర్చులు పెరిగినా,కోవిడ్ కాలంలో పేదలను బతికించుకున్నామన్నారు.డీబీటీ ద్వారా ప్రజలకు సరాసరి లంచాలకు,వివక్షకు తావివ్వకుండా సంక్షేమ ఫలాలు అందించామన్నారు.ఎవరూ ఊహించని గడ్డుకాలం వచ్చినా,ఈ ప్రభుత్వం వదిలేయలేదన్నారు.నష్టాల్లో ఉన్న ఆర్టీసీని బతికించి, ≫2


సోమవారం విజయవాడలో ఎపిఎన్జీవోస్ 21వ మహాసభలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సిఎం జగన్

# ఆస్పత్రుల్లో ప్రత్యేక వైద్యుల పోస్టులు భర్తీ

## సెప్టెంబర్ 5,7,10 తేదీల్లో మౌఖిక ఇంటర్వ్యూలు

**విజయవాడ,ఆగస్టు21, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వివిధ ఆస్పత్రుల్లో ప్రత్యేక నిపుణతలు గల సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల కోసం నేరుగా మౌఖిక పరీక్షలు నిర్వహిస్తున్నారు.ఏపీఎంఎస్ నియామక సంస్థ(బోర్డు) సభ్య కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు సోమవారం ఉత్తర్వులు జారీ చేసారు.ఇందుకు సంబంధించి ప్రత్యేక షేడ్యూల్ ఈ ఉత్తర్వుల్లో నిర్దేశించారు.నేరుగా నిర్వహించే ఈ మౌఃక పరీక్షలు సెప్టెంబరు5(మంగళవారం) జనరల్ మెడిసిన్, సర్జరీ,చర్మవ్యాధుల నిపుణత,మైక్రోబయాలజీ,ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగాల్లో ఉదయం 10గంటల నుంచి 1గంట వరకు జరుగుతాయి. సెప్టెంబరు 7వ తేది (గురువారం) గైనకాలజీ, అనెస్థియా,ఈఎన్‌టీ,పాథాలజీ విభాగాల్లో కదయం 10గంటల నుంచి 1గంట వరకు వాక్ ఇన్ ఇంటర్వ్యూలు జరుగుతాయి.సెప్టెంబరు 10న(శనివారం) పీడియాట్రిక్స్, ఆర్థోపిడిక్స్, ఆప్తామాలాజీ, రెడియోలాజీ, చెస్ట్ డిజిసిజ్ విభాగాల్లో ఉదయం 10గంటల నుంచి 1 గంట వరకు ఇంటర్వ్యూలు జరుగుతాయి.సెకండరీ హెల్త్(ఏపీవీవీపీ) డైరెక్టర్ కంట్రోలు పరిధిలోని ఆస్పత్రుల్లో ఈ పోస్టులను భర్తీ చేస్తారు.పరిమితి సంఖ్యలో శాశ్వత ప్రాతిపదికన,కాంట్రాక్ట్ విధానంలో ఈ పోస్టు భర్తీ జరుగుతుంద.పూర్తి మార్గదర్శకాలు అంతర్జాలంలో సంబంధించి వెబసైట్ ద్వారా తెలుసుకోవచ్చునని ఉత్తర్వుల్లో వివరించారు.అభ్యర్ధులు తమదరఖాస్తులను నేరుగా మౌఖిక ఇంటర్వ్యూల సందర్భంలో ఇవ్వొచ్చును.సీఎం జగన్ ఆయాఆస్పత్రుల్లో ప్రత్యేక వైద్యులను నియమిస్తున్నట్లు వెల్లడించారు.



# విక్రమ్ ల్యాండర్ తీసిన చంద్రుని దక్షిణ ధృవం

## ఎక్కడ దిగాలని అన్వేషిస్తున్న చంద్రయాన్-3

**శ్రీహరికోట, ఆగస్టు 21, ప్రభాతవార్త:** భారత అంతరిక్ష శాస్త్రవేత్తలు ప్రయోగించిన చంద్రయాన్ 3 లోని విక్రమ్ ల్యాండర్ జాబిల్లి దక్షిణ ధృవం మీద దిగక ముందే పరిశోధన మొదలు పెట్టింది. చీకటి ప్రదేశంలో ఫోటోలుతీసి భూ కేంద్రాలకు పంపించింది. అక్కడ గోతులు, మిట్ట ప్రాంతాలు ఉన్నట్లు గుర్తించింది. ప్రస్తుతం సాఫీగా వున్న ప్రదేశాన్ని అన్వేషిస్తోంది. మిట్ట పల్లాలు లేని సురక్షిత ప్రదేశంలో దిగడానికి సిద్ధమవుతోంది.అలా క్షేమంగా దిగితే రష్యా వారి లూనా25 లాగా కాకుండా మనం చరిత్ర సృష్టించడం ఖాయంగా ఇస్రో వర్గాలు అంటున్నాయి.


గోడౌన్‌లో వేలానికి సిద్ధంగా ఉన్న ఎర్రచందనం దుంగలు

# ఎర్ర బంగారం విక్రయానికి సర్కార్ సిద్ధం

**రాజంపేట అర్బన్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా మరోసారి ఎర్రచందనం విక్రయం ద్వారా వందల కోట్ల ఆదాయంపై దృష్టి సారించింది. గత యేడాది 16వ విడత ఎర్రచందనం దుంగల విక్రయం చేపట్టింది. ఈ యేడాది 17వ విడత ఎర్రచందనం దుంగలు విక్రయించేందుకు ఎపి ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ గ్లోబెల్ టెండర్లను ఆహ్వానించింది. సెప్టెంబరు 1 నుంచి 8 వరకు ఎర్రచందనం దుంగలు విక్రయించేందుకు ఎపిఎఫ్‌డిసి వైస్ ఛైర్మన్ డికె సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎర్రచందనం దుంగలను అక్రమ రవాణ చేస్తుండగా స్వాధీనం చేసుకుని వాటిని గ్రేడింగ్ చేసి విక్రయా ≫2

# టిడిపి రాగానే బిసిలకు శాశ్వత కులధ్రువీకరణ పత్రాలు

## బిసి ఉపకులాలకు దామాషా ప్రకారం నిధులు

## గన్నవరం చేరుకున్న లోకేష్ పాదయాత్ర

**గన్నవరం(కృష్ణా), ఆగస్టు 21, ప్రభాతవార్త :** టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బి.సిలకు శాశ్వత కులధృవీకరణ పత్రాలు అందచేస్తామని టిడిపి జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. బి.సి ఉపకులాలకు దామాషా ప్రకారం నిధులు విడుదల చేసి వారి అభ్యున్నతికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సోమవారం ఉదయం గన్నవరం నియోజకవర్గానికి చేరుకుంది. తెల్లవారుఝామున 3.30గంటలకు యాత్ర గన్నవరం నియోజకవర్గం నిడమానూరుకు చేరుకుంది. తెల్లవారు జామున సైతం లోకేష్‌ను చూసేందుకు ప్రజలు రోడ్లవెంట బారులు తీరారు. ఈసందర్భంగా నిడమానూరు శివారులో క్యాంప్ వద్ద సోమవారు సాయంత్రం వెనుకబడిన తరగతుల ప్రతినిధులతో సమావేశం అయ్యారు. ఈసందర్భంగా పలువురు బిసి నాయకులు మాట్లాడుతూ దేవాలయాల్లో పనిచేసే నాయిబ్రాహ్మణులను పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీని అమలు చేయలేదని ఆరోపించారు. తమకు ఆరోగ్యభద్రత, ప్రత్యేక నిధిని ఏరాప్టు చేయాలని కోరారు. గీత కార్మికులకు, ఇతర బిసి కులాలకు సియం తీరని అన్యాయం చేసారని వాపోయారు. కులధృవీకరణ పత్రాలు సకాలంలో రాకపోవటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. దేవాలయాల్లో దోబీ పనిని రజకులకు ఇవ్వాలని కోరారు. వీరందరి సమస్యలనూ సానుకూలంగా విన్న అనంతరం లోకేష్ మాట్లాడుతూ దేవాలయాల్లో ≫2



సోమవారం హెచ్‌సిఎల్ వద్ద సెల్ఫీ తీస్తున్న లోకేష్

# ప్రజలకు సర్కార్‌పై తగ్గిన నమ్మకం

## తాగుబోతులను తాకట్టుపెట్టి అప్పు చేస్తున్న ప్రభుత్వం

## బిజెపి కార్యకర్తల సమావేశంలో ఎంపి బండి సంజయ్

**విజయవాడ,ఆగస్టు21,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో సీఎం జగన్ ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతోందని భారతీయ జనతా పార్టీ, ఎంపీ బండి సంజయ్ వ్యాఖ్యానించారు.ఏపీలో పెద్ద ఎత్తున మతంపై పెద్ద ఎత్తున దాడి జరుగుతుందన్నారు.రాష్ట్రంలో అవినీతి,అరాచక ప్రభుత్వం రాజ్యమేలుతుందన్నారు.ఈ ప్రభుత్వాన్ని కూకటి వేళ్ళతో పెకలించాల్సిన అవసరం, సమయం ఆసన్నమైందన్నారు.భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఓటరు నమోదు ప్రక్రియపై నిర్వహిస్తున్న శిక్షణ శిబిరం(ఓటర్ చైతన్య మహాభియాన్)లో కార్యకర్తలను ఉద్దేశించి వర్చువల్ విధానంలో మాట్లాడిన బండి సంజయ్ ఏపీ ప్రభుత్వ విధానాలపై ధ్వజమెత్తారు. తాగుబోతులను తాకట్టుపెట్టి అప్పు చేస్తున్న ఏకైక ప్రభుత్వం జగన్‌దేనన్నారు.మద్యానిక్న నిషేదిస్తామని వాగ్దానాలు చేసి లిక్కరు బాండ్లు విడుదల చేస్తారా? అంటూ ప్రశ్నించారు.అప్పులు అరాచకాల్లో ఏపీ,తెలంగాణా ప్రభుత్వాలు పోటీ పడుతున్నాయన్నారు.దొంగ ఓట్లుతో మళ్ళీ గెలిచేందుకు ఏపీ ప్రభుత్వం కుట్ర చేస్తుం దన్నారు.బిజెపి ఏపీలో బలీయంగానే ఉందన్నారు.గతంలో ఏపీలో మాదిరిగా దేశంలోను బిజెపి పట్ల చులకన భావంతో విమర్శలు చేసారన్నారు.తరువాత ఏమైందో అందరికి తెలుసు న్నారు. ఏపీలో అంతో,ఇంతో ప్రజలకు మేలు జరుగుతుందంటే అందుకు కేంద్రం ఇస్తున్న నిధులే కారణమన్నారు.తెలంగాణ ,ఏపీ ప్రభుత్వాలు అవినీతిలో, అప్పులు చేయడంలోను. అరాచక పాలనలోను ఒక దానితో ఒకటి పోటీ పడుతున్నాయన్నారు.డ్రగ్స్,గంజాయి,మద్యం, భూకబ్జాలు దందాలతో ఉభయ రాష్ట్రాల ప్రభుత్వాలు దోచుకుని తింటున్నాయన్నారు. ఏపీలో ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 10వేల నకిలీ ఓట్లును నమోదు చేసే పనిలో అధికార పార్టీ ఉందన్నారు.ఈ విషయంలో కేంద్ర ఎలక్షన్ కమిషన్ సీరియస్‌గా ఉందన్నారు.అనంతపురం జెడ్పీ సీఈవోను సస్పెండ్ చేసారన్నారు.ఈ విషయంలో బిజెపి కార్యకర్తలు ప్రజలను అప్రమత్తంచేసే దిశలో ముందుకు అడుగులేస్తా ≫2


ఎంపి బండి సంజయ్

# అసైన్డ్ భూములపై ఆంక్షలు తొలగింపు

## ఆనందంలో అన్నదాతలు: ఎంపి విజయసాయి

**విశాఖపట్నం, ఆగస్టు 21, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో 32 లక్షల ఎకరాలపై ఆంక్షల తొలగింపుతో భూములపై అన్నదాతలకు సంపూర్ణ హక్కులు లభించాయని, దీంతో రైతన్నలు ఆనందంలో మునిగి తేలుతున్నారని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సామాజిక మాద్యమాల వేదికగా సోమవాం ఆయన పలు అంశాలు వెల్లడించారు. అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించడంతో అన్నదాతల ఆర్థిక, సామాజిక భరోసా ఏర్పడిందని అన్నారు. ఈ భూములన్నింటిని 22(ఎ) జాబితా నుండి ప్రభుత్వం తొలగించిందని, తద్వారా కొత్త కొత్త రుణాలు, భూమార్పిడి, క్రయవిక్రయాలు వెసులుబాటు కల్గిందన్నారు.

**చిరు ధాన్యాల ఎగుమతుల్లో ఏడో స్థానంలో ఆంధ్రప్రదేశ్:** చిరు ధాన్యాల ఎగుమతుల్లో దేశంలో ఏడో స్థానంలో ఆంధ్రప్రదేశ్ నిలిచిందని అన్నారు. 2022-23 ఎగుమతుల్లో దేశం మొత్తం మీద 1,69,049 మెట్రిక్ టన్నులు ఎగుమతి చేస్తే కేవలం ఎపి నుంచి 1,319.78 మెట్రిక్ టన్నులు ఎగుమతి చేసారన్నారు.

**పప్పు ధాన్యాల సాగును కేంద్రం ప్రోత్సహించాలి:** గత సంవత్సరంతో పోలిస్తే విత్తిన విస్తీర్ణం 10 శాతం తగ్గినందున పప్పుల ధరలు పెరగవచ్చని విజయసాయిరెడ్డి అభిప్రాయపడ్డారు. ధరల పెరుగుదలను అరికట్టడానికి, పప్పుధాన్యాలు, మినుములు, కూరగాయల సాగును ప్రోత్సహించడానికి కేంద్రప్రభుత్వం చొవ తీసుకోవాలని అభ్యర్థిస్తునా న్నని అన్నారు.

**సర్వేలన్నింటిలోను ప్రజా తీర్పు వైఎస్సార్సీ వైపే:** టైమ్స్ నౌ, ఈజీజి ఒపీనియన్ పోల్స్ 2024 ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం 25 ఎంపి సీట్లను వైఎస్సార్సీ గెలుచుకుంటుందన్న అంచనాలను బలపరుస్తున్నాయని అన్నారు. సిఎం వైఎస్ జగన్ తన వాగ్ధానాలను నెరవేర్చేందుకు నిస్వార్థంగా పనిచేస్తున్నారని, రాష్ట్రంలో తిరుగులేని ప్రజానాయకుడిగా కొనసాగుతున్నారన్నారు.

**చంద్రబాబు మాయాజాలం:** చంద్రబాబు ఇచ్చే రాఖీ కట్టుకుంటే ఇంటర్ బైపిపి చదివి ఇంజనీర్ కావచ్చు. పోలీస్ అయ్యి వర్క్ ఫ్రమ్ హోమ్ చేయొచ్చు. ఆస్కార్ నామినేషన్లుకి వెళ్తే నోబెల్ ప్రైజ్ రావచ్చు. స్వాతంత్ర్య ఉద్యమంలోను పాల్గొనవచ్చు. అది నేనే కట్టా, ఇది నేనే పెట్టా అని మాట్లాడొచ్చు' అన్నట్టు ఉంటుందని అన్నారు.

## పాతికేళ్ల లోపునే రూ.50లక్షలకు చేరనున్న

# ప్రజల సగటు ఆదాయం

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీసెర్చ్ అంచనా

**విశాఖపట్నం, ఆగస్టు 21, ప్రభాతవార్త:** భారత దేశంలో మధ్య ఆదాయ వర్గం ఎదుగుదలపై 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) పరిశోధనా విభాగం ఎస్బీఐ రీసెర్చ్ విడుదల చేసిన నివేదిక ఎంతో ఆశావహంగాఉంది. ఆర్థిక సంవత్సరాలు 2011, 2022 మధ్య పదేళ్ళ కాలంలో దాఖలు చేసిన ఆదాయపన్ను రిటర్న్లు ఆధారంగా దేశంలోని మధ్య తరగతి ఆదాయాలు పెరిగిన తీరునుఈ నివేదికలోని గణాంకాల ప్రకారం ఆర్థిక సంవత్సరాలు 2013,2022 మధ్యకాలంలో మధ్య తరగతి భారతీయుల సగటు ఆదాయం మూడు రెట్లు పెరిగింది. అంటే వారి ఆదాయం ఈ 11సంవత్సరాల్లో రూ.44లక్షల నుంచి రూ.13 లక్షలకు పెరిగింది. 21వ శతాబ్ధం మొదటిదశాబ్ధం తర్వాత భారతీయుల ఆదాయం పెరగడం గణనీయ పరిణామం.గడచిన పది సంవత్సరాల్లో దిగువ మధ్య తరగతి ప్రజలు ఉన్నత ఆదాయ వర్గం స్థాయికి ఎలా ఎదిగింది. 'కొత్త మధ్య తరగతి ఎదుగుదల' అనే శీర్షికతో వచ్చిన ఎస్బీఐ రీసెర్చ్ నివేదిక వివరించారు. అలాగే ఇదే కాలంలో అసలు ప్రభుత్వానికి పన్నే చెల్లించాల్సిన అవసరం లేని విధంగా ధాఖలు చేసేఆదాయపన్ను రిటర్న్లు సంఖ్య ఎలా పూర్తిగా మాయమైంది ఈ నివేదికలో పొందుపరిచారు.

**పట్టుదలతో లక్ష్యసాధనే భారతీయుల ప్రత్యేకత:** 2047 నాటికి అంటే స్వాతంత్ర్యం వచ్చిన నూరేళ్ళకు ఇండియా పూర్తిగా అభివృద్ధిచెందిన దేశంగా అవతరిస్తుందన్న ఆకాంక్షను ప్రధానమంత్రి తన ఆగస్టు 15 ప్రసంగంలో ఢిల్లీఎర్రకోటపై వ్యక్తం చేసారు. మరో 24 ఏళ్లలో వికసిత్ భారత్‌ను చూస్తామన్న ప్రధాని కోర్కె 140కోట్లకు పైగా ఉన్న భారతీయులందరి మనసులలో ఉందంటే అతిశయోక్తి లేదు. ఆర్థిక సంవత్సరం 2047 నాటికి రూ.14.9 లక్షలకు పెరుతుందని అంచనా. అలాగే మధ్య తరగతి భారతీయుల ప్రస్తుత సగటు ఆదాయం రూ.2 లక్షలు 24 ఏళ్ల తర్వాత 49.7 లక్షలకు పెరుగుతుందని ఎస్బీఐ పరిశోధనా బృందం అంచనా వేసింది.ఈ సంఖ్యా వివరాలు లేదా అంచనాలన్నీ, భారీగా, అత్యంత ఆశాజనకంగా ఉన్నాయి. పెరుగుతున్న భారత జనసఖ్య, ముఖ్యంగా పనిచేసే వయసులో ఉండే యువత జనాభా ఎక్కువ ఉన్న కారణంగా పై అంచనాలను నిజం చేయడం అసలు కష్టమే కాదు.

మూడు దశాబ్దాల క్రితం మొదలైన ఎదగాలనే ఆకాంక్ష.సంపన్న దేశాల సరసన నిలబ డాలనే బలమైన కోర్కె ఫలితంగా దేశాభివృద్ధితో పాటు జనం ఆదాయాలుపై స్తాయిలో పెరగడం కష్టమేమి కాదు. 1947లోనే స్వాతంత్ర్యం సంపాదించిన మన సోదర దేశం పాకిస్థాన్‌తో పాటు, ఇతర దక్షిణాసియా, ఆసియా దేశాల పరిస్థితులతో పోల్చితే భారతదేశంలో అన్నీ సానుకూల ఆంక్షలే కనిపిస్తున్నాయి. దేశంలో కొన్ని దశాబ్దాలుగా రాజకీయ ఆర్థిక సుస్థిరత చట్టప్రకారం సాగే పరిపాలన వంటి అంశాలు వచ్చే పాతికేళ్ళలో ఇండియాను సంపన్న దేశాల జాబితాలో చేర్చుతాయనడంలో సందేహం లేదు. అనేక ఆటుపోట్లు, అననుకూల సంకేతాలు, పరిస్థితుల మధ్య కొట్టుమిట్టాడు తున్న సమకాలీన ప్రపంచంలో భారతదేశం ఏకైక ఆశాజనక ప్రాంతమని అంతర్జాతీయ నిపుణులు, ఆర్థికవేత్తలు భావిస్తున్నారు.



ఆదివారం భోపాల్‌లో 'గరీబ్ కల్యాణ్ మహ అభియాన్' పథకాన్ని ప్రారంభిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా. చిత్రంలో మధ్యప్రదేశ్ సిఎం శివరాజ్ సింగ్ చౌహాన్ ఉన్నారు

# మహిళా ఆరోగ్యానికి పెద్దపీట

≫పున్నారో గణాంకాలు, నివేదికలు చెప్పినా అప్పటి ప్రభుత్వాలు కనీసం స్పందించలేదన్నారు. ఇంట్లో తినడానికి తగిన పోషక విలువలతో కూడిన ఆహారంలేకపోతే,అది పిల్లలు మేదస్సు,ఎదుగుదలలో కనిపిస్తోందన్నారు,.తల్లిదండ్రులకు తగ్గట్టుగా పిల్లలు ఎదుగదల లేకుండా ఉన్నారన్నారు.ఇవన్నీ తెలిసినా కుడా ఎవ్వరు పట్టించుకోలేదన్నారు.అందుకే మన ప్రభుత్వం ముందుకు అడుగు వేసిందన్నారు. ఆ దిశలోనే పిల్లలు,గర్భిణీలు,బాలింతల కోసం పథకాలను అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు.55607 అంగన్‌వాడీల పరిధిలో పూర్తి మార్పులు చేస్తూ పిపి-1,పిపి-2లను అమలులోకి తీసుకుని వస్తున్నామన్నారు..పిపి-1,.పిపి-2 ప్రారంభిస్తూ ఇంగ్లీషు మీడియంలో గట్టి పునాది వేసే విధంగా అంగన్‌వాడీల్లో మార్పు చేస్తున్నామన్నారు.వైఎస్సార్ సంపూర్ణపోషణ పథకం,వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ప్లస్ పథకాల ద్వారా దాదాపు 30.16లక్షల మంది అక్కచెల్లెమ్మలకు లబ్ధి అన్నారు. మొత్తంగా ఏటా రూ.1863.11కోట్లు వ్యయంతో పౌష్టికాహారం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వం రూ.500కోట్లుకూడా వ్యయం చేయలేదని పునరుద్ఘాటించారు. గతంలో బాలింతలు, చూలింతల విషయంలోగాని, నవజాత శిశువుల ఆరోగ్య విషయంలోగాని ఎటువంటి ప్రమాణాలు పాటించలేదన్నారు. ఆ ప్రభుత్వాలు అనుసరించిన విధానాలు కారణంగా బాలింతలు,చూలింతలు,నవజాత శిశువుల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, ప్రాణాంతక పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. తమ ప్రభుత్వం పిల్లలకు,తల్లులకు పౌష్టికాహారాన్ని అందించడాన్ని కీలక లక్ష్యంగా తీసుకుందన్నారు. రక్తహీనత, పౌష్టికాహారలోపంతో బాధపడుతున్న గర్భిణీలు, బాలింతలు 6 నుండి 72 నెలలలోపు పిల్లలకు పౌష్టికాహారం అందిస్తామని, చదువు, ఆలోచనల్లో బలహీనులుగా ఉండకూడదనే ఈ పథకాలు తీసుకువచ్చామన్నారు. గర్భిణీలు, బాలింతలకు నెలలో 25రోజులపాటు వేడిపాలు, అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, గుడ్డు అందజేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ కిట్ క్రింద నెలకు 2కిలోల మల్టీగ్రెయిన్ ఆటా, అరకిలో వేరుశెనగ చిక్కీ, అరకిలో రాగిపిండి, అరకిలో బెల్లం, అరకిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేయనున్నారు. ఒక్కో లబ్దిదారురాలిపై నెలకు రూ.1,100 చొప్పున మొత్తం రూ.87.12కోట్లు ఖర్చుచేయనున్నాము. 36 నుండి 72 నెలలలోపు ఉన్న చిన్నారులకు నెలలో 25రోజులపాటు వేడి అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలతోపాటు 200 మిల్లీ లీటర్ల పాలు, కోడిగుడ్డు, 50గ్రాముల బాలామృతం లడ్డు ఇస్తారు. ఒక్కొక్కరికి రూ.553 చొప్పున ఖర్చు చేయనున్నారు. 6 నుండి 36 నెలలలోపు ఉన్న చిన్నారులకు టేక్‌హోమ్ న్యూట్రిషన్‌కిట్ క్రింద నెలకు 2.5కిలోల బాలామృతం, 30కోడిగుడ్లు, 6లీటర్ల పాలు అందించ నున్నారు. ఒక్కొక్కరిపై నెలకు రూ.620 చొప్పున ఖర్చుచేయనున్నారు. వైయస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం క్రింద 26.36లక్షల మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కొరకు రూ.1555.56 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. 5.80లక్షలమంది గర్భిణీలు, బాలింతలకు నెలలో 25 రోజుల వేడిపాలు, అన్నం,పప్పు, కూరగాయలు లేదా ఆకుకూరలు, కోడిగుడ్లు సరఫరా చేస్తారు.

టేక్‌హోమ్ న్యూట్రిషన్ క్రింద నెలకు 250గ్రాముల వేరుశెనగ చిక్కీ, కిలో రాగిపిండి, 250 గ్రాముల బెల్లం, 250గ్రాముల ఎండుఖర్జూరం, కిలో సజ్జపిండి అందిస్తారు. దీనికోసం ప్రభుత్వం ఒక్కొక్కరిపై నెలకు రూ.850 చొప్పున మొత్తం రూ.591.60కోట్లు ఖర్చుచేయనుంది.ఈ అంశాలన్నింటి సీఎం జగన్ తన ప్రసంగంలో వివరిస్తూ సంపూర్ణ పోషణ పథకంలో మెనువరంగా ఇంకా ఏమైనా మార్పులు తీసుకున రావాలంటే అధికారులు సూచించా లన్నారు. ఎక్కువ ఖర్చయినా పర్వాలేదు,తినడానికి ఆసక్తికరంగా మెను ఉండాలన్నారు.ప్రతి లబ్దిదారునికి గతంలో రూ.రెండువందలు కుడా ఖర్చుచేసిన పరిస్థితిలేదన్నారు.ఆయితే తమ ప్రభుత్వం రూ.1100 ఖర్చు చేస్తోందన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడాలంటే తల్లులు, పిల్లల ఆరోగ్యం బాగుండాలన్నారు. తల్లులకు,పిల్లలకు పౌష్టికాహారం అందించే సంక్షేమ కార్యక్రమాల అలసత్వం ఉండకూడదన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని బాలింతలు,చూలింతలు,నవజాత శిశువుల్లో రక్తహీనత ప్రధాన సమస్యగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో వారికి మంచి పౌష్టికాహారం అందజేయాల్సిన బాధ్యతను అధికారులు కచ్చితంగా గుర్తించాలన్నారు. వైఎస్సార్ సంపూర్ణపోషణప్లస్,వైఎస్సార్‌సంపూర్ణ పోషణ పథకం లను ద్వారా వారికి ప్రయోజనాన్ని కల్పించడంలో అలసత్వాన్ని సహించేది లేదన్నారు.వారికి నిర్దేశించిన పౌష్టికాహారం,గుడ్లు అన్ని వారి చేతికి అందాలన్నారు.బాలింతలు,చూలింతల్లో రక్తహీనత కీలక సమస్యగా ఉందన్నారు.ఈ సమస్యలను అధిగమించడానికే మనం ఈ పథకాలను తీసుకుని వచ్చామన్నారు.ఈ పథకాల నిర్వాహణ విషయంలో జిల్లా కలెక్టరు,జాయింట్ కలెక్టర్లు,స్త్రీ.శిశుసంక్షేమ శాఖాధికారులు నిరంతర పర్యవేక్షణను కలిగివుండాలన్నారు.గ్రామ సచివాలయ ఉద్యోగులు,వాలంటీర్లు పథకం అమలు తీరుపై నిత్య నివేదికలను ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు పంపించాలన్నారు. రాష్ట్రంలో తగిన పోషకాహారంలేక అనేకమంది పిల్లలు,తల్లులు అనారోగ్యం పాలవుతున్నారని అనే విషయంలో పలు నివేదికలను మనం పరిశీలించామని సిఎం జగన్ ఈ సందర్భంగా ప్రస్తావించారు.



ఇరుగుపొరుగు దేశాలతో సౌహార్ద్ర యాత్రలో భాగంగా 'ఐఎన్ఎస్ త్రిఖండ్'ను ఇరాన్‌కు పంపిన దృశ్యం

# యార్లగడ్డ సిద్ధం

≫ వేరేందుకు తన సుముఖతను చంద్రబాబుకు వెంకట్రావు తెలిపారు.19 ఏళ్లపాటు అమెరికాలో ఉన్నప్పటి సంగతులు, అనంతరం రాజకీయాలపై గన్నవరం వచ్చిన విషయాన్ని వివరించారు.సుధీర్ఘ ప్రజాస్వామిక విధానాలపై మక్కువతో తాను రాజకీయాల్లో పాల్గొనేందుకు ఆసక్తి చూపినట్లు వివరించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ తాను తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. తనకు సాదర స్వాగతం పలుకుతున్నట్లు చంద్రబాబు తెలిపారన్నారు.పార్టీలో అందరు కలిసి పనిచేద్దామని చంద్రబాబు అన్నారన్నారు. ప్రజా ప్రతినిధిగా ఉంటే తప్ప రాజకీయాల్లో మనుగడ సాధించలేమని భావించి వైఎస్సార్సీపీలో చేరిన తను 2019లో ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి అతి స్వల్ప ఓట్ల తేడా ఓటమి పాలయ్యాయన్నారు.ఐనా పార్టీని వదిలిపెట్టక పనిచేసానన్నారు. టిడిపి నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి వైకాపాకు మద్దతు తెలపడంతో తనను పక్కన పెట్టారు.దీంతో గత మూడున్నర సంవత్సరాలుగా పార్టీలో ఇమడలేక తాను పడుతున్న ఇబ్బందులను చంద్రబాబుకు వివరించానన్నారు.ఇమ్మడి ఏపిలో అతి చిన్న వయస్సులోనే సిఎం అయిన రెండో వ్యక్తి చంద్రబాబు అన్నారు.రాష్ట్ర ప్రయోజనాలపైనే ఆయన ఎప్పుడు ఆలోచిస్తుంటారన్నారు.రాష్ట్రాన్ని చంద్రబాబు అభివృద్ధిపథంలోకి తీసుకుని వెళ్తారన్న ఏ పార్టీ వారైనా అంగీకరించాల్సిందేనన్నారు. తెలుగుదేశం పార్టీలో చేరాలని నిర్ణయం తీసుకున్న స్పందన జనసే పార్టీ ఏంచెబితే అది చేస్తామన్నారు. గన్నవరం నుంచి పోటీ చేయాలనే ఆసక్తిని చంద్రబాబు ఎదుటవ్యక్తం చేసానన్నారు.పార్టీ ఎక్కడపోటీ చేయమంటే అక్కడనుంచి పోటీ చేస్తానని చంద్రబాబుకు చెప్పినట్లు యార్లగడ్డ తెలిపారు. ఆయన పోటీ చేయమంటే గుడివాడ నుంచి పోటీ చేయడానికైనా సిద్ధంగా ఉన్నానన్నారు.

# ఇక కొన్ని గంటల దూరంలో జాబిల్లి

≫ చివరి డీబూస్టింగ్ ఆపరేషన్ విజయవంతం అయినట్లు ఇస్రో ప్రకటించింది. ఆదివారం తెల్లవారుజామున రెండు గంటలకు చివరి డీబూస్టింగ్ ఆరేషన్ ద్వారా చంద్ర కక్ష్య నుండి చంద్రునికి దగ్గరగా కేవలం 25 కి.మీ దూరం చంద్రునికి దూరంగా 134కి.మీ కక్ష్యలో ప్రవేశపెట్టారు.

దీనితో ఈ నెల 23న సాయంత్రం 5:47 గంటలకు చంద్రయాన్ 3 చంద్రుని దక్షిణ ధృవంపై సాఫ్ట్ లాండింగ్‌కు మార్గం ఏర్పడింది. రష్యా ప్రయోగించిన ఉపగ్రహం చంద్రుని దక్షిణ ధృవంపైకి తక్కువ రోజుల్లోనే దిగుతుంది అని అక్కడ పరిశోధకులు తొలిసారిగా చేసిన దేశంగా రష్యా నిలుస్తుంది అని ప్రపంచ అంతరిక్ష శాస్త్రవేత్తలు భావించారు.

అయితే లూనా వైఫల్యం చంద్రయాన్ 3 ఆఖరి ఘట్టం చేరుకోవడం కారణంగా ఇక దక్షిణ ధృవంపై చంద్రయాన్ 3 సాఫ్ట్ లాండింగ్ జరిగితే ఆ రికార్డు మనకే దక్కుతుందని ఇస్రో శాస్త్రవేత్తలు, 140 కోట్ల మంది భారతీయులు గట్టిగా నమ్ముతున్నారు.

# కాంగ్రెస్ 'ఎన్నికల' ప్రక్షాళన

≫కాంగ్రెస్‌లో అసమ్మతి వర్గంగా పేరొందిన జీ23 నేతలైన శశిథరూర్, ఆనంద్‌శర్మ, ముకుల్‌వాస్నిక్ వంటి నేతలకు ఈకమిటీలోచోటుకల్పించారు. సచిన్ పైలట్‌తోపాటు దీపాదాస్‌మున్షి, సయ్యద్ నసీర్ హుస్సేన్‌లను కొత్తగా సిడబ్ల్యుసిలోకి తీసుకున్నారు. సభ్యులుగా మొత్తం 39 మందిని ఎంపిక చేసారు. ఈ జాబితాలో మల్లిఖర్జున్‌ఖర్గే, సోనియా గాంధీ, మన్మోహన్‌సింగ్; రాహుల్‌గాంధీ, ఆధిర్ రంజన ్‌చౌదరి, ఎకె ఆంటోని, అంబికా సోనీ, మీరాకుమార్, దిగ్విజయ్‌సింగ్; పి.చిదంబరం తారిక్ అన్వర్, లాల్ తన్హ్వాలా, ముకుల్ వాస్నిక్, ఆనంద్‌శర్మ,అశోక్‌చవాన్, అజయ్‌మాకెన్, చరణ్ జిత్‌సింగ్ చన్నీ, ప్రియాంక గాంధీ వాద్రా, కుమారి సెల్జా,గైఖంగం, ఎన్ రఘువీరారెడ్డి,శశిథరూర్, తమ్రాద్వాజ్ సాహు, అభిషేక్ మనుసింఘ్వి, సల్మాన్ ఖుర్షీద్, జైరామ్‌రమేష్,జితేంద్రసింగ్; రణ్‌దీప్ సూర్జేవాలా, సచిన్‌పైలట్, దీపక్ బబారియా, జగదీశ్‌ఠాకూర్, జి.ఎమీర్ అవినాశ్‌పాండే, దీపాదాస్‌మున్షి, మహేంద్రజిత్‌సింగ్ మాలవీయ, గౌరవ్ గగోయ్, సయ్యద్‌నసీర్ హుస్సేన్, కమలేశ్వర్, పటేల్; కెసి వేణుగోపాల్‌లు ఉన్నారు. ఎఐసిసి అధ్యక్షుడిగా గత ఏడాది బాధ్యతలుచేపట్టిన ఖర్గే ఆనాడు 47 మందితో వర్కింగ్‌కమిటీ స్టీరింగ్:కమిటీని ఏర్పాటుచేసారు. తాజాగా మళ్లీ వర్కింగ్‌కమిటీని పునర్వ్యవస్థీకరిస్తూ ఆదివారం జాబితా విడుదలచేసారు. ఎక్స్ అఫీషియోసభ్యులుగా యువజనకాంగ్రెస్ అధ్యక్షుడు బివి శ్రీనివాస్, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు నీరజ్‌కుందన్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నెట్టా డిసౌజా, సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్ లాల్జీ దేశాయిలు ఎన్నికయ్యారు. జీ23 గ్రూప్‌గా ముద్రపడిన నాయకుల్లో ముకుల్ వాస్నిక్, శశిథరూర్‌లతోపాటు రాజస్థాన్‌లో ముఖ్యమంత్రి గెహ్లోత్‌పై తిరుగుబాటు బావుటా ఎగురవేసిన కాంగ్రెస్ మాజీ చీఫ్ సచిన్‌పైలట్‌కు కూడా సిడబ్ల్యుసిలో స్థానం కల్పించారు. అంతకుముందు కాంగ్రెస్ మీడియా విభాగంలో ఉన్నారు. ఇక సిడబ్ల్యుసిలోకి తీసుకున్న పైలట్‌ను ఏదో ఒక పెద్ద రాష్ట్రానికి ఇన్‌ఛార్జిగా నియమిస్తారని అంచనా. శశిథరూర్‌తో పాటు ఆనంద్‌శర్మలు గత జీ23 గ్రూప్ లేఖపై సంతకాలుచేసిన నాయకులే. అంతకుముందు ఈ ఏడాదిలోనే పార్టీ సంస్థాగత వ్యవహారాలప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ మాట్లాడుతూ పార్టీ కార్యవర్గంలో 50ఏళ్లలోపువారే ఉంటారని, మొత్తం 39 మంది సభ్యుల్లో ముగ్గురు మాత్రమే 50 ఏళ్లలోపు వారున్నారు.ఇక వర్కింగ్‌కమిటీలో సభ్యురాలిగా ఎంపికచేసిన ప్రియాంక గాంధీని ఇకపై ఏరాష్ట్రానికి ఇన్‌ఛార్జిగా నియమించబోరని తెలుస్తోంది. వర్కింగ్ కమిటీ సభ్యులను ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే నేరుగా నామినేట్ చేసారు. పార్టీచీఫ్ మల్లిఖార్జున్‌కే అందరు సభ్యుల నియామకాల అధికారాలను దఖలుపరుస్తూ ఫిబ్రవరిలో జరిగిన స్టీరింగ్‌కమిటీ సమావేశం నిర్ణయించింది.

**తెలంగాణ, ఆంధ్రప్రదేశ్..**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి జనరల్ జాబితాలో ఏపి నుంచి మాజీ మంత్రి రఘువీరారెడ్డి ఒక్కరికే అవకాశం లభించింది. శాశ్వత ఆహ్వానితులుగా టి.సుబ్బరామిరెడ్డి, కె.రాజు, దామోదర రాజనర్సింహాకు అవకాశం దక్కింది. అలాగే ప్రత్యేక ఆహ్వానితులుగా పల్లంరాజు, వంశీచంద్‌రెడ్డిలను ఎంపిక చేశారు. గత ఏడాది అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తరువాత మల్లికార్జున కార్గే 47మందితో స్టీరింగ్ కమిటీని తాత్కాలికంగావేశారు. తాజాగాఆదివారం ప్రకటించారు.

**రాజనర్సింహకు వంశీలకు రేవంత్ శుభాకాంక్షలు**

కాంగ్రెస్ అత్యున్నత స్థాయి కమిటీలో అవకాశం లభించిచన దామోదర రాజనర్సింహకు వంశీచందర్‌రెడ్డిలకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి శుభకాంక్షలు తెలిపారు. వారికి అవకాశం కల్పించిన ఏఐసిసి అధ్యక్షుడు ఖార్గేకు సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:20/08/23

DAY - SINGAM SERIES Dr No:200
1st Prize Rs.100000/- 783557
2nd Prize Rs.7000/- 70201
3rd Prize Rs.3500/-
05059 40593 44284 49892 56039
57955 68349 71380 80396 80631
4th Prize Rs.200/-
1052 3558 5028 5401 6211 7479 7802
7826 8242 8693
5th Prize Rs.100/-
0283 1047 1117 1637 2028 2490 4212
4791 5293 5953
6th Prize Rs.50/-
0118 1911 3305 4439 5477 7635 9079
0384 2025 3471 4502 5828 7646 9223
0393 2048 3625 4556 5966 7752 9341
0514 2214 3640 4626 6060 7806 9425
0634 2235 3707 4629 6092 7837 9660
0738 2291 3735 4775 6145 7891 9699
0855 2309 3858 4884 6473 7950 9805
0921 2358 3894 4977 6596 8023 9817
1051 2464 3911 5016 6671 8044 9920
1130 2620 3945 5042 6753 8107 9999
1183 2622 4002 5088 6910 8320
1241 2741 4017 5289 6935 8361
1613 2944 4082 5338 6967 8611
1731 2975 4150 5360 7043 8640
1884 2979 4434 5426 7272 8773

DAY - KUIL SERIES Dr No:200
1st Prize Rs.100000/- 321650
2nd Prize Rs.7000/- 09653
3rd Prize Rs.3500/-
06797 09377 25979 35805 47033
78748 79515 87727 90888 94640
4th Prize Rs.200/-
2478 3075 4191 4768 6039 7084 7492
8474 8599 9101
5th Prize Rs.100/-
0952 2826 2865 3924 5422 5491 6445
8056 8385 9176
6th Prize Rs.50/-
0129 1883 2873 4340 5707 7462 8976
0478 1943 3046 4356 5830 7534 9068
0481 1986 3072 4375 5952 7576 9084
0860 2060 3142 4382 6246 7718 9187
0934 2074 3226 4410 6316 7821 9200
1038 2083 3282 4447 6450 7845 9220
1133 2088 3401 4744 6646 7901 9277
1297 2108 3514 4788 6925 7988 9292
1408 2139 3527 5046 6969 8024 9587
1460 2169 3602 5099 6989 8137 9737
1499 2258 3854 5218 7138 8148
1532 2440 4007 5268 7152 8557
1546 2539 4089 5513 7169 8610
1783 2695 4092 5597 7177 8702
1820 2703 4318 5656 7361 8863

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:20/08/23

DAY - ROSA SERIES Dr No:200
1st Prize Rs.100000/- 517735
2nd Prize Rs.7000/- 87736
3rd Prize Rs.3500/-
00410 00769 05461 17819 23356
23605 36900 59191 76747 86717
4th Prize Rs.200/-
1368 1752 1805 1890 1912 2415 6891
8050 8123 9057
5th Prize Rs.100/-
0173 3495 3572 6430 6469 7511 7811
8107 9568 9652
6th Prize Rs.50/-
0985 1802 2876 4027 5371 7788 8948
0987 1921 2912 4145 5450 7969 9091
1025 1939 3073 4234 5467 7975 9280
1228 1963 3267 4281 5637 8063 9292
1234 1967 3293 4359 5653 8080 9325
1350 2045 3344 4418 6232 8221 9327
1415 2056 3418 4516 6300 8225 9457
1428 2114 3457 4649 6307 8258 9672
1441 2122 3473 4658 6669 8425 9864
1521 2209 3576 4803 6785 8463 9930
1527 2392 3587 4837 7077 8491
1552 2498 3630 5052 7592 8536
1641 2721 3689 5074 7623 8537
1659 2760 3778 5106 7721 8647
1782 2802 3845 5181 7737 8762

DAY - DEAR SERIES Dr No:200
1st Prize Rs.100000/- 265779
2nd Prize Rs.7000/- 51382
3rd Prize Rs.3500/-
12874 15592 32084 33527 51435
53792 56941 82536 89311 93092
4th Prize Rs.200/-
0171 0955 1060 3782 7244 8302 8364
8735 9170 9638
5th Prize Rs.100/-
0092 1582 1928 2137 2610 3754 4776
4896 5670 9958
6th Prize Rs.50/-
0388 1202 2495 4060 6159 7841 9290
0517 1264 2534 4343 6223 8011 9358
0557 1326 2592 4354 6455 8134 9397
0719 1353 2682 4383 6669 8142 9437
0743 1595 2683 4392 7107 8228 9560
0845 1597 2790 4467 7118 8286 9578
0877 1598 2793 4600 7233 8339 9736
0937 1730 2993 4699 7245 8349 9828
0954 1745 3012 4967 7407 8410 9835
1031 1934 3626 5481 7438 8580 9940
1048 1939 3730 5778 7450 8597
1101 2127 3737 5907 7525 8685
1121 2213 3890 6038 7700 8714
1159 2262 3921 6061 7761 9229
1199 2428 3931 6140 7782 9275

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:20/08/23

DAY - THANGAM SERIES Dr No:200
1st Prize Rs.100000/- 149867
2nd Prize Rs.7000/- 89497
3rd Prize Rs.3500/-
06862 17733 23485 31006 50096
50531 60108 63058 77752 81168
4th Prize Rs.200/-
2623 2963 3184 4168 4596 4705 6342
6892 7073 9547
5th Prize Rs.100/-
1020 1121 1313 1581 4981 5100 5320
5416 6711 8285
6th Prize Rs.50/-
0020 1642 3090 4342 5737 7402 8971
0151 1650 3159 4488 5755 7447 9105
0401 1735 3240 4819 5860 7701 9111
0439 1794 3316 4868 6031 7716 9175
0556 1920 3375 4869 6084 7725 9197
0576 2061 3458 4959 6196 7877 9291
0691 2118 3477 5121 6225 7933 9607
0772 2119 3540 5131 6448 8106 9819
0863 2180 3586 5183 6731 8176 9881
0919 2433 3589 5198 6759 8187 9902
1134 2441 3698 5208 6831 8568
1432 2653 3719 5243 6854 8771
1464 2761 3992 5307 6909 8896
1474 2842 4147 5314 7085 8953
1484 3044 4339 5347 7394 8963

DAY - VAIRAM SERIES Dr No:59
1st Prize Rs.50000/- 417553
2nd Prize Rs.7000/- 68612
3rd Prize Rs.3500/-
10165 14467 29608 30926 40578
80522 80680 85733 95985 98779
4th Prize Rs.200/-
0460 1395 1666 2060 3748 4167 5751
6503 7177 8622
5th Prize Rs.100/-
1169 1727 1846 1957 2584 3941 5293
8769 8919 9859
6th Prize Rs.50/-
0065 1043 2581 4280 5466 6490 8613
0093 1341 2582 4323 5476 6827 8813
0180 1371 2586 4436 5498 6950 8947
0342 1495 2881 4448 5616 7025 9018
0343 1556 2999 4580 5625 7062 9046
0483 1609 3043 4662 5701 7188 9213
0509 1737 3078 4835 5706 7666 9504
0510 1757 3313 4839 5798 7691 9513
0548 1777 3387 4840 5811 8028 9588
0725 1834 3716 5184 5989 8185 9596
0778 1985 3726 5191 6052 8211
0795 2041 4000 5224 6063 8378
0846 2176 4073 5270 6285 8381
0868 2365 4154 5433 6335 8418
0970 2391 4216 5449 6449 8439

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:20/08/23

DAY - NALLANERAM SERIES Dr No:200
1st Prize Rs.50000/- 759331
2nd Prize Rs.7000/- 51099
3rd Prize Rs.3500/-
10476 23093 29878 34761 36227
53314 67552 69271 75642 77093
4th Prize Rs.200/-
1241 2380 4280 4301 5093 5181 5504
6598 7480 9683
5th Prize Rs.100/-
0283 3347 5418 5481 7034 7244 7949
9146 9276 9921
6th Prize Rs.50/-
0171 1930 3561 5221 6685 7944 9112
0259 1947 3608 5293 6705 7996 9118
0479 2058 3768 5430 6800 8084 9136
0583 2284 4015 5436 6819 8104 9306
0634 2308 4096 5859 6935 8266 9436
0640 2449 4167 6074 6951 8306 9543
0732 2682 4213 6103 6960 8384 9615
0927 2773 4346 6135 7031 8428 9660
0947 2892 4383 6219 7033 8431 9815
0982 3042 4491 6252 7110 8624 9963
1216 3105 4739 6430 7345 8870
1531 3212 4745 6475 7693 8902
1684 3223 5007 6479 7790 8983
1784 3288 5189 6484 7806 9041
1889 3420 5218 6486 7859 9076

DAY - MANI SERIES Dr No:59
1st Prize Rs.50000/- 863598
2nd Prize Rs.7000/- 28601
3rd Prize Rs.3500/-
09911 10223 11550 17060 27392
54320 55008 63320 63879 78177
4th Prize Rs.200/-
0052 1293 1728 2182 2791 3149 5136
8189 8209 9351
5th Prize Rs.100/-
1771 4546 5175 5577 6311 6530 6612
6972 8196 9544
6th Prize Rs.50/-
0014 0952 3030 3927 6519 7562 8781
0228 1009 3166 4123 6625 7712 8810
0255 1060 3226 4182 6632 7727 9342
0370 1342 3297 4254 6790 7784 9628
0418 1437 3361 4378 6852 7826 9669
0431 1551 3512 4575 6870 7870 9802
0627 1572 3542 4772 6907 7871 9811
0656 1751 3654 4778 6941 7957 9819
0663 1874 3734 4832 6945 8009 9875
0678 2457 3743 4847 7113 8013 9920
0721 2777 3765 4939 7188 8059
0745 2779 3781 5605 7232 8112
0842 2820 3830 5607 7271 8242
0851 2906 3853 5873 7382 8422
0888 2962 3923 5951 7502 8701

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:20/08/23

DAY - KUMARAN SERIES Dr No:200
1st Prize Rs.50000/- 536949
2nd Prize Rs.7000/- 67224
3rd Prize Rs.3500/-
19399 20833 22766 23806 29178
60841 67934 74540 95010 99653
4th Prize Rs.200/-
0128 1527 3354 4703 6939 8168 8688
8837 9201 9394
5th Prize Rs.100/-
0611 1046 1990 2380 3660 5435 5508
6148 7954 9529
6th Prize Rs.50/-
0008 1636 2730 4284 5474 6876 8356
0160 1719 2993 4373 5915 6974 8596
0291 1925 3091 4377 5939 7048 8643
0347 2006 3171 4420 5950 7202 8676
0364 2059 3242 4450 6059 7208 8849
0469 2305 3255 4544 6065 7322 9146
0504 2397 3345 4573 6267 7359 9250
0551 2399 3550 4574 6409 7379 9410
0767 2421 3577 4586 6566 7703 9421
0929 2554 3584 4919 6678 7757 9803
1141 2606 3713 5038 6739 7806
1234 2623 3805 5167 6795 8122
1408 2656 3951 5275 6797 8226
1434 2668 4024 5311 6802 8246
1473 2683 4142 5462 6861 8312

DAY - VISHNU SERIES Dr No:200
1st Prize Rs.50000/- 942611
2nd Prize Rs.7000/- 56741
3rd Prize Rs.3500/-
05474 06010 18529 41328 76332
78363 78615 80087 82505 90937
4th Prize Rs.200/-
0244 0776 1869 3774 4582 5017 6706
8255 8979 9239
5th Prize Rs.100/-
1586 1818 2764 3637 3796 4409 4791
6211 7905 8899
6th Prize Rs.50/-
0226 1519 2949 3840 5883 7516 9185
0331 1697 2997 3855 5943 7737 9327
0428 1745 3035 3868 6110 7824 9421
0631 1880 3051 3963 6149 7978 9534
0681 1899 3052 4267 6246 8093 9547
0686 2130 3217 4324 6408 8114 9630
0713 2205 3380 4422 6611 8153 9688
0744 2380 3433 4434 6701 8260 9797
0828 2504 3438 4645 6819 8341 9835
0982 2597 3472 4692 6824 8639 9918
0992 2666 3585 4828 6981 8901
1069 2726 3651 4984 7024 8907
1370 2767 3672 5055 7220 8951
1477 2780 3723 5103 7280 8993
1483 2907 3814 5658 7348 9071

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:20/08/23

SWARNALAXMI SERIES Dr No:200
1st Prize Rs.50000/- 153440
2nd Prize Rs.7000/- 75171
3rd Prize Rs.3500/-
18924 29105 31425 42647 53707
64308 75500 75700 86805 97426
4th Prize Rs.200/-
0590 2349 4262 6632 7492 7496 7999
8017 8385 9579
5th Prize Rs.100/-
1430 1624 2503 4106 4548 5014 8302
8672 8962 9041
6th Prize Rs.50/-
0126 2060 3195 4147 5530 6938 8537
0482 2102 3230 4159 5762 7262 8647
0554 2226 3366 4269 5816 7388 8661
0623 2234 3457 4340 5937 7454 8666
0666 2251 3508 4465 6070 7645 8806
0710 2307 3520 4498 6131 7693 8823
0758 2397 3572 4513 6366 7737 8937
0876 2466 3638 4798 6393 7780 9032
0931 2539 3657 5073 6489 7871 9357
1113 2605 3745 5263 6580 8025 9748
1247 2648 3984 5277 6700 8066
1392 2653 4031 5304 6701 8179
1721 2662 4067 5385 6801 8204
1896 2685 4120 5452 6906 8227
2044 2989 4131 5485 6915 8277

DAY - LION SERIES Dr No:59
1st Prize Rs.50000/- 728626
2nd Prize Rs.7000/- 96779
3rd Prize Rs.3500/-
17448 28841 39587 41377 52289
52837 63609 74258 85801 96378
4th Prize Rs.200/-
0361 0697 2297 2573 3271 5380 7941
8734 8871 9291
5th Prize Rs.100/-
1008 4176 5035 5060 6212 6540 6934
8627 9233 9840
6th Prize Rs.50/-
0035 1265 2257 3980 6381 8414 9301
0052 1328 2404 4197 6503 8431 9353
0067 1389 2437 4254 6522 8455 9355
0136 1468 2444 4300 6624 8580 9365
0216 1484 2523 4333 6837 8584 9366
0397 1594 2680 4650 7191 8622 9420
0506 1650 2687 4756 7272 8666 9473
0555 1960 2733 5034 7310 8788 9750
0620 1979 2736 5160 7350 8906 9780
0734 2013 2795 5165 7482 9047 9792
0742 2050 3100 5269 7643 9101
0953 2096 3194 5758 7849 9103
0992 2128 3524 5905 8108 9107
1207 2135 3731 5963 8138 9217
1260 2225 3744 5971 8398 9234

# లోయలో పడిన ఆర్టీసీ బస్సు

≫ 32 మంది ప్రయాణికులు తీవ్ర గాయాలు పాలయ్యారు. ఈ ప్రమాదంలో ప్రతీ ఒక్కరూ గాయాలు పాలయ్యారు. ఈ ప్రమాదం నుంచి నెల రోజులు పాప సురక్షితంగా ప్రాణాలతో బయటపడింది. పాడేరు ఘాట్ రోడ్డులో జరిగిన ఆర్టీసి బస్సు ప్రమాద సంఘటనా వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో పాడేరు ఆర్టీసి డిపోకు చెందిన ఎపి 31 జెడ్ 0285 నెంబర్ గల త్రీస్టాప్ బస్సు విశాఖపట్నం నుంచి పాడేరు వస్తుండగా పాడేరు ఘాట్ వంజంగి కాంతమ్మ వ్యూపాయింట్ సమీపంలో పాడేరునుంచి మైదాన ప్రాంతానికి వెళ్లేందుకు ద్వీచక్రవాహనంలో ఎదురుగా వస్తుండగా ఆ ప్రదేశంలో కొండపై నుంచి ఒక చెట్టు కొమ్మ రోడ్డుకు ఆనుకొని పొదవుగా ఉంది. దీంతో ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొనే అవకాశం ఉండటంతో బైక్‌ను తప్పించినా చెట్టు కొమ్మను బస్సు ఢీకొనే అవకాశం ఉండటంతో బస్సు డ్రైవర్ కిముడు సత్తిబాబు సడన్‌గా బ్రేకు వేయడంతో రోడ్డు ప్రక్కనే ఉన్న రక్షణ గోడవరకూ బస్సు వెళ్లిపోయింది.దీంతో రన్నింగ్‌లో ఉన్న బస్సు రక్షణ గోడను ఢీకొనడంతో వంద అడుగులు లోయలో దూసుకుపోయింది. విశాఖపట్నం, చోడవరంతదితర మైదాన ప్రాంతాల నుంచి పాడేరు వస్తున్న సుమారు 40 మందికి పైగా ప్రయాణికులు బస్సులో పాడేరు వస్తున్నారు. దీంతో బస్సు లోయలోకి వెళ్లిపోవడంతో ఈ ప్రామాద సంఘటనలో సబ్బవరం గ్రామానికి చెందిన నరవ నారాయణమ్మ(55) అలాగే పాడేరు మండలం బర్సింగి కొత్తూ గ్రామానికి చెందిన సీసా కొండన్న(57) అక్కడి క్కడే దుర్మరణం చెందారు. బస్సు లోయలోకి దూసుకువెళ్లిన సంఘటనా సమయంలో బస్సులో ఉన్న ప్రాయాణికులు ఆర్తనాదాలతో పాడేరు ఘాట్ అంతా మారోమోగిపోయిందనే చెప్పాలి.

సరిగ్గా ఆదివారం రోజుకు నెల రోజులు పూర్తయిన తాంగుల జ్యోతి కుమార్తె ఈ ప్రమాదంలో ప్రాణాలతో సురక్షితంగా బయటపడింది. ఈ ప్రమాదంలో మాత్రం తల్లి జ్యోతి తలకు తీవ్రంగా గాయాలు తగిలాయి. బస్సు ప్రమాద సంఘటన వార్త సమాచారం తెలుసుకున్న పాడేరు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పాడేరు పోలీసులను సంఘటనా స్థలానికి హుటాహుటిన పంపించి గాయాలు పాలైన క్షతగాత్రులను పాడేరు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి 108 అంబులెన్స్‌ల్లో హుటాహుటిన తరలించి అత్యవసర వైద్యపరీక్షలు అందజేశారు. బస్సు లోయలో పడి మృతి చెందిన నారాయణమ్మ, కొండన్న మృతదేహాలను పాడేరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ సిబ్బంది,ఆర్టీసి సిబ్బంది సహాయంతో మృతదేహాలను రోడ్డుమీదకు తీసుకువచ్చి పోస్టు మార్టం నిమిత్తం పాడేరు ఆస్పత్రికి తరలించారు.బస్సు ప్రమాద సంఘటనా ప్రదేశాన్ని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, తదితరులు సందర్శించి ప్రమాదం ఏవిధంగా జరిగిందే పరిశీలించారు.

ఇదిలా ఉండగా బస్సు ప్రమాదంలో తీవ్రంగా గాయాలు పాలై పరిస్థితి విషమంగా ఉన్న డ్రైవర్ కిముడు సత్తిబాబును,కిల్లోబోదంరాజు,బుట్టా చిన్నమ్మలను 108 అంబులెన్స్‌లో విశాఖ కెజిహెచ్‌కు హుటాహుటిన తరిలించారు.బస్సు ప్రామాదంలో పి.తాతబాబు, (40)వి.కోటి(26), కె.పద్మ (23), జి.వరహాలమ్మ(40), లక్ష్మి(44), జె.సాయిమాధవి(26), బాబురావు(50), గాసన్న (60), వెంకటరమణ(42), సత్తిబాబు(38), రవిబాబు(19), ఎ.అప్పాజీ(52),పి.రఘునాథ్(38), బి.నాగేశ్వరరావు (45), ఎస్.బాబురావు(54), పెంటమ్మ (50), బి.రమణ(8), బి.చిన్నమ్మలు (45), జ్యోతి(1),కె,బోడిరాజు(39), బొంజుబాబు (52),కె.కొండబాబు(26),జిజనాగేష్(23),పి.చిట్టిబాబు(30),బి.రఘునాథ్(35),పి.సింహాద్రి(23),పద్మ(25),పి.దుర్గాభవానీ(14),సుభలక్ష్మణరావు(50),జి.జ్యోతి(28),ఎ.ప్రభ(30),కిముడు చిట్టిబాబు డ్రైవర్ 38) తీవ్ర గాయాలు పాలయ్యారు.దీంతో వీరందరినీ పాడేరు జిల్లా ఆస్పత్రికి తీసుకువచ్చి అత్యవసర చికిత్సలు అందజేసారు.క్షతగాత్రులకు అత్యవసర పరిక్షలు అందించే సహాయ కార్యక్రమంలో ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు,ట్రైకార్ చైర్మన్ సతకముల్లి బాబు, టిడిపి నాయకులు పాండురంగస్వామి, బాకూరు వెంకటరమణరాజు, ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది అత్యవసర సేవలు అందించారు.ఆస్పత్రి ప్రాంగణం అంతా క్షతగాత్రుల ఆర్తనాధాలు చేశారు. క్షత గాత్రులకు అత్యవసర సేవలలపై జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్ ఆరా తీశారు.

క్షతగాత్రులకు వైద్య సేవలను అందించే కార్యక్రమాలు పర్యవేక్షణ గిరిజన సంక్షే శాఖ ఉపంచాలకులు ఐ.కొండలరావు, రెవెన్యూ అదికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పాడేరు ఘాట్‌లో లోయలోకి బస్సు దూసుకువెళ్లిన సంఘటన ఇదే తొలిసారిగా చెప్పవచ్చు.బస్సు ప్రామాదానికి కారణమైన చెట్టు కొమ్మను అగ్ని మాపక లారీతో సిఐ సుధాకర్,ఎస్ఐ రంజిత్,లక్ష్మణరావు,పోలీస్ సిబ్బంది తొలగించారు.

## పాడేరు ఘాట్‌రోడ్డు ప్రమాదంపై
# చంద్రబాబు దిగ్భ్రాంతి

**అమరావతి, ఆగస్టు 20,ప్రభాతవార్త ప్రతినిధి:** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఘాట్ రోడ్డులో ఆర్టీసీ బస్సు ప్రమాదంపై టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు.. బస్సులో లోయలో పడిపోయిన ఘటనలో ఇద్దరు చనిపోవటంపై విచారం వ్యక్తంచేశారు. పలువురు తీవ్రంగా గాయపడినట్టు తెలుస్తోందని, బాధితులకు మెరుగైన చికిత్స అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.. సత్వర చర్యలు ద్వారా బాధితులకు సాయం చేయాలని చంద్రబాబు కోరారు.. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని, ప్రమాద ఘటనలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని చంద్రబాబు డిమాండ్‌చేశారు.

**వారం - వర్జ్యం**

**21-8-2023 సోమవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె మఖ
పంచమి రా.09-24; చిత్త తె.03-21
వర్జ్యం ఉ.10-21 ల 12-02
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

**వార్తాఫలం**

**మేషం:** ఉద్యోగులకు ధన లాభం. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి.

**వృషభం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. బంధువులను కలుసుకుంటారు.

**మిథునం:** ఆకస్మిక ధన లాభం. వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది.

**కర్కాటకం:** ధార్మిక చింతన అలవడుతుంది. ఆరోగ్యం బాగుంటుంది.

**సింహం:** వృత్తి వ్యాపారులకు బాగుంటుంది. రుణాలు తీరుస్తారు.

**కన్య:** దేశాంతర ప్రయాణం చేస్తారు. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**తుల:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వ్యాపారులకు ఆశించిన ఫలితాలుంటాయి.

**వృశ్చికం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**ధనుస్సు:** దేశాంతర ప్రయాణం చేస్తారు. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**మకరం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.

**కుంభం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మీనం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. ఉన్నతాధికారులను సందర్శిస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# వర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ గత ప్రభుత్వం దారిలోనే!



ఆంధ్ర యూనివర్సిటీ



నాగార్జున యూనివర్సిటీ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్టు 20, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విశ్వ విద్యాలయాల్లో అధ్యాపక పోస్టుల భర్తీకి ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోంది.ఈ విషయంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చూపిన మార్గం కాకుండా గత తెలుగుదేశం ప్రభుత్వం నడిచిన దారిలోనే ప్రస్తుత వైఎస్సార్సీ ప్రభుత్వంకూడా నడుస్తున్నట్లుతెలుస్తుంది. 2009/ 10 తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాల భర్తీ జరగలేదు. 2013లో కొన్ని యూనివర్సిటీలు అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు ఇచ్చినా అవి స్క్రూటినీ స్థాయిలోనే ఆగిపోయాయి. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి వచ్చాక యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి చర్యలుచేపట్టింది.తొలి మూడు సంవ త్సరాలు పోస్టుల భర్తీపై ఆసక్తి చూపని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం 2018లో ఏకంగా వెయ్యికి పైగా పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేన్లు జారీ చేసింది.ఈ క్రమంలో ఏపిపిఎస్సీ ద్వారా స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించింది.ఈ స్క్రీనింగ్ టెస్ట్‌లో అర్హత సాధించిన వారికి ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యో గాలు ఇచ్చేలా ప్రణాళికా రూపొందించింది.స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహణ,ఫలితాలు విడుదల వరకు మాత్రమే ప్రభుత్వం ముందుకు వెళ్లింది. అయితే పోస్టుల భర్తీ విషయంలో కొన్ని వివాదాలు రావడంతో అవి కోర్టులకుఎక్కాయి. అప్పటినుంచి ఈ పోస్టుల విషయంలో చాలామంది అర్హులైన నిరుద్యోగులు ప్రభుత్వాన్ని సంప్రదించినా, ధర్నాలు చేసినా, కోర్టు లను ఆశ్రయించిన ఫలితం లేకుండా పోయింది. అయితే స్క్రీనింగ్ టెస్ట్ క్వాలిఫై అయిన కొందరు సుప్రీంకోర్టును ఆ శ్రయించారు.ప్రస్తుతం ఆ కేసు వివరాలు కోర్టు పరిధిలో ఉన్నట్లు సమాచారం. యూనివర్సిటీలో స్క్రీనింగ్ టెస్ట్ అర్హత పరీక్షపై యూనివర్సిటీ వర్గాలు భగ్గుమంటున్నాయి. పిహెచ్‌డి,యూజీసీ నెట్,సెట్,బోధనలో అనుభవం ఉన్నాకూడా మళ్లీ అర్హతపరీక్ష రాయడంపై వర్సిటీల స్థాయిలో నిరుద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అన్ని అర్హతలు సాధించిన తర్వాత తమకు పిహెచ్‌డి వచ్చిందంటూ పేర్కొంటున్నారు.

యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ విషయంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రెండు పర్యాయాలు పోస్టులు భర్తీని చేపట్టారు.ఆయన హాయాంలో 2006,2009/10 లలో పోస్టుల భర్తీకి సంబంధించి అన్ని రకాల చర్యలు తీసుకున్నారు.యూనివర్సిటీ నియమ నిబంధన లకు అనుగుణంగా అప్పట్లో ఎటువంటి అర్హత పరీక్ష నిర్వహించకుండానే పారదర్శకంగా పోస్టులను భర్తీ చేశారు. ఇప్పటికి యూనివర్సిటీలు మనగలుగుతున్నాయంటే ఆయన పుణ్యంగానే భావించాలి. యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొపెసర్ పోస్టుల భర్తీకి అవసరమైన పిహెచ్‌డి అర్హత, నెట్ లేదా సెట్ అర్హతను పరిగణనలోనికి తీసుకుంటారు. నాటి వైఎస్సార్ చేపట్టిన అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులభర్తీని నేడు స్క్రీనింగ్‌టెస్ట్ పేరుతో వైఎస్సార్ ఆలోచనను వెనక్కి నెట్టినట్లు అర్థమవుతుంది.

**యూజిసి నిబంధనలు కూడా**

యూనివర్సిటీల్లో పోస్టుల భర్తీపై యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ కూడా కనీస అర్హత పిహెచ్‌డి ఉండాలని యూజిసి నెట్,పరీక్షలు అర్హత కలిగితే అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు ఎలిజిబిలిటి ఉంటుందంటూ నిరుద్యోగులు పేర్కొంటున్నారు. అన్ని రకాల అనుమతులను యూజిసి ఇస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం స్క్రీనింగ్ టెస్ట్ పేరుతో అభ్యర్థులను ఇరు కును పెట్టేలా చేస్తుందని వాపోతున్నారు. దాదాపు 20ఏళ్ల అనుభవం ఉన్నవారు స్క్రీనింగ్ టెస్ట్ విషయంలో ఆందోళన చెందుతున్నారు.

## స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహణపై తకరారు

### ఈ వారంలో నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం

రాష్ట్ర ప్రభుత్వం మరో వారం రోజుల్లో వర్సిటీలోని అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టుల భర్తీకి సంబంధించి ఆయా యూనివర్సిటీలు వేర్వేరుగా నోటిఫికేషన్లు విడుదల చేయనున్నాయి.వీటికి ఏపిపిఎస్సీ ద్వారా స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించాలని నిబంధన పెట్టను న్నట్లు సమాచారం.అయితే ఇప్పటికే అన్ని యూనివర్సిటీల్లో వందల సంఖ్యలో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు,టిచింగ్ అసిస్టెంట్లు,గెస్ట్ ఫ్యాకల్టీలు ఎంతోమంది విధులు నిర్వహిస్తున్నారు. వీరు ఆయా సబ్జెక్టులకే పరిమితం కావడంతో బోధనలో వారికి అనుభవం ఉంది.ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో వారిలో ఆందో ళన వ్యక్తమవుతుంది.స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహణ జరిగితే తాము నష్టపోతామంటూ వాపోతున్నారు.

**సిఎం తన నిర్ణయంపై పునరాలోచన చేయాలి**

యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ విషయంలో సీఎం జగన్మోహనరెడ్డి తన నిర్ణయంపై పునఃపరిశీలన చేయాలని నిరుద్యోగులు వేడుకుంటు న్నారు.స్క్రీనింగ్ టెస్ట్ కాకుండా ఇంటర్వ్యూల ద్వారా చేపట్టాలని పలువురు నిరుద్యోగ అభ్యర్థులు విన్నవిస్తున్నారు.ఎక్కువమంది నిరుద్యోగులు యూనివర్సిటీలో పోస్టుల కోసం ఎదురుచూ స్తుండగా ప్రభుత్వం పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తంచేసినా స్క్రీనింగ్ టెస్ట్ పేరుతో అలజడిని నింపినట్లు వారు పేర్కొంటున్నారు.సీఎం జగన్మోహనరెడ్డి తన తండ్రి మార్గాన్ని అనుసరించి యూజిసి నిబంధనలకు అనుగుణంగా యూనివర్సిటీలకు స్వయం ప్రతిపత్తి కల్పించి స్క్రీనింగ్ టెస్ట్‌ని నిలిపివేసి పోస్టుల భర్తీని చేపట్టాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అర్హులైన పిహెచ్‌డి డాక్టరేట్ హోల్డర్స్ వేడుకుంటున్నారు.



# భక్తుల భద్రతకు అన్ని జాగ్రత్తలు!

### చిరుత, ఎలుగుబంటి సంచారంపై పుకార్లు వద్దు:అటవీశాఖ డిఎఫ్ఓ శ్రీనివాస్

**తిరుమల,ఆగస్టు 20ప్రభాతవార్తప్రతినిధి:** దట్టమైన శేషాచలం అటవీప్రాంతంలో ఉన్న తిరుమలకు వచ్చే నడకదారులు, ఘాట్‌రోడ్లు ఇటీవల కొద్ది రోజు లుగా చిరుతపులుల, ఎలుగుబంట్లు సంచారంతో భక్తులు హడలిపోయారు. నడకమార్గంలో ఇద్దరు చిన్నారులపై చిరుత దాడి చేయడం,ఓ బాలికను చంపి తినేయడం విషాదఘటన జరిగింది. దీంతో అప్రమతనతమైన టిటిడి అధికారులు, పోలీసు, అటవీశాఖ అధికారులు స్పందించి నడకమార్గంలో చిరుతల కదలికలను గమనిస్తూ సిసికెమెరాల ట్రాఫ్ చేస్తూ బోనుల్లో బందీచేస్తున్నారు. ఇప్పటి వరకు నడకమార్గాల్లో సంచరిస్తున్న మూడు చిరుత పులులను బంధించి తిరుపతి ఎస్వీజూకు తరలించారు.

ఇక ఎలుగుబంట్లు సంచారంపై ఫోకస్ పెట్టి వాటి కదలికలను గమనిస్తూ పట్టుకునేందుకు ప్రత్యేకంగా మహారాష్ట్ర నుండి తెప్పించిన అధునాతన 6బోనులు ఏర్పాటు చేశారు. తిరుమల కాలినడక మార్గాల్లో, ఘాట్‌రోడ్లలో భక్తులకు పూర్తి రక్షణ కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకున్నా మని, కెమెరాలతో నిఘా ఉంచామని టిటిడి అటవీ శాఖ డిఎఫ్ఓ శ్రీనివాస్ తెలిపారు.

**Ref.D/205/2023, dt. 19-08-2023**

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

**ఫారమ్ నెం. VII**

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11 (1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 19, సబ్‌రూల్ (1) ననుసరించి)

**రూఢి ప్రకటన**

ఈ దిగువ షెడ్యూల్‌లో నిర్దిష్టపరిచిన పశ్చిమగోదావరి జిల్లా, వేలేరుపాడు మండలం, చిట్టెంరెడ్డిపాలెం గామము నందలి ప్రజా ప్రయోజనమునకై అనగా కాంటూరు + 41.15 ఆఫ్ పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే నిమిత్తం భూమి కావలయునని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించినందున 2013వ సంవత్సరం 30వ చట్టంవలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) నిబంధనలనుసరించి ఈ విషయం గురించి ఇందుకు యావన్మందికి యెరుక నిమిత్తం ఇందుమూలంగా నోటీసు జారీచేయబడినది.

పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, కు సంబంధించిన పర్యావరణ ప్రభావ మధింపు క్లియరెన్స్ భారత ప్రభుత్వం వారి అటవీ మరియు పర్యావరణ మంత్రిత్వశాఖ వారి లేఖ నెం.జి **12011/74/2005-A1,** తేది. 25.10.2005 ప్రకారం జారీచేయబడినది.

చట్టంలోని విభాగం 43(1) క్రింద ప్రాజెక్ట్ ఆఫీసర్, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, **K.R.** పురం, పశ్చిమగోదావరిజిల్లా వారిని బాధిత కుటుంబాలకు పునరావాస పునరుపాధి కల్పన కల్పించు నిమిత్తం కార్యనిర్వాహకుని నియమించుచూ ప్రభుత్వ(భూసేకరణ), డిపార్టుమెంటు తేది. 18.06.2016 నందు ప్రకటించబడును. స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, రాజమహేంద్రవరం వారు చట్టంలోని విభాగము 12 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించెదరు. స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, రాజమహేంద్రవరం వారు / స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ. సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, యూనిట్-2, ఏలూరు వారికి, వారి సిబ్బందికి, పనివారికి ఇందుములముగా అధికారం ఇవ్వబడినది. పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాధమిక ప్రకటన వెలువడిన తేదీ నుంచి ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, రాజమహేంద్రవరం/ ప్రత్యేక ఉపకలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన, కాలువ, యూనిట్-2, ఏలూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకం/కొనుగోలు క్రయ విక్రయములు లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియచేయడమైనది.

పై చట్టంలో సెక్షన్ 15 ననుసరించి భూసేకరణ పై ఏమైనా అభ్యంతరములు/ ఆక్షేపణలు ఉన్నయెడల సంబధించిన వ్యక్తి/వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, రాజమహేంద్రవరం/ ప్రత్యేక ఉప కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్-2, ఏలూరు వారి ఎదుట అభ్యర్ధనలు దాఖలు చేసుకోవచ్చును.

**షెడ్యూల్**

గ్రామం : **చిట్టెంరెడ్డిపాలెం** మండలం : **వేలేరుపాడు** జిల్లా : **పశ్చిమగోదావరి**

| వరుస సంఖ్య | రి.సర్వే. నెం. | విస్తీర్ణం (Sq.ft) | డోర్ నెం. | రైతు పేరు, తండ్రి/భర్త పేరు | భూమి తరగతి | ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | అందుగల కట్టడము | అందుగల చెట్ల వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | గ్రామ కంఠం | --- | 1-2 | కెచళ్ళ పార్వతమ్మ భర్త కొమ్మిరెడ్డి | పుంజ | దారి | ఖాళీ స్థలం | కేచళ్ళ రామ కృష్ణా రెడ్డి | కేచళ్ళ సురేష్ రెడ్డి | ఆర్ సి సి బిల్డింగ్, తాటాకుల ఇల్లు | ----- |
| 2 | గ్రామ కంఠం | --- | 1-9 | కెచళ్ళ రామకృష్ణా రెడ్డి తండ్రి రామిరెడ్డి | పుంజ | దారి | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | కేచళ్ళ పార్వత మ్మ | ఆర్ సి సి బిల్డింగ్, బాత్ రూమ్, వంట పాక | తాటి -8, నిమ్మ -1, మామిడి -5 |
| 3 | గ్రామ కంఠం | --- | 2-65 | కెచళ్ళ పోతెమ్మ భర్త భూమి రెడ్డి | పుంజ | దారి | ఖాళీ స్థలం | కెచ్చాల సురేష్ రెడ్డి | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు | తాడి -6 |
| 4 | గ్రామ కంఠం | --- | 6-41 | చెదల సురేష్ రెడ్డి తండ్రి వల్లప్పరెడ్డి | పుంజ | దారి | ఖాళీ స్థలం | కెచ్చాల పార్వత మ్మ | కేచళ్ళ పోతమ్మ | తాటాకు ఇల్లు | తాటి -4, కుంకుడు -1 |
| 5 | గ్రామ కంఠం | --- | 1-24 | అందాల లక్ష్మమ్మ తండ్రి రామి రెడ్డి | పుంజ | దారి | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఆర్ సి సి బిల్డింగ్, తాటాకుల ఇల్లు | మామిడి -2, నిమ్మ -1, జీడి మామిడి -1 |
| 6 | గ్రామ కంఠం | --- | 2-45 | కెచళ్ళ మంగమ్మ భర్త కన్నం రెడ్డి | పుంజ | ఖాళీ స్థలం | రోడ్డు | రోడ్డు | అంగన వాడి కేంద్రం | తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలు | తాడి -1, కుంకుడు -1 |
| 7 | గ్రామ కంఠం | --- | 1-8 | కడల భూమి రెడ్డి తండ్రి చిన్నం రెడ్డి | పుంజ | సుత్రు కుసుమ | రోడ్డు | బొల్లి కన్నా రెడ్డి | బొల్లి నాగోజి రెడ్డి | తాటాకు ఇల్లు | ----- |
| 8 | గ్రామ కంఠం | --- | 6-40 | సుత్రు కుసుమ భర్త ప్రసాద్ | పుంజ | దారి | వెదల భూమి రెడ్డి | మాడి లీలావతి | వెదల లచ్చి రెడ్డి | ఆర్ సి సి బిల్డింగ్, బాత్ రూమ్ | మామిడి -1, జామ -1, నిమ్మ -1 |
| 9 | గ్రామ కంఠం | --- | 6-12 | కెచళ్ళ వెంకటేశ్వర రెడ్డి తండ్రి ముత్యాల రెడ్డి | పుంజ | బొల్లి చిన్న రెడ్డి | ఖాళీ స్థలం | నుపా మంగమ్మ | ఖాళీ స్థలం | ఆర్ సి సి బిల్డింగ్, తాటాకుల ఇల్లు | అరటి -10, టేకు -1, చింత -1, కొబ్బరి -2, బొప్పాయి -1 |
| 10 | గ్రామ కంఠం | --- | 5-80 | మాడి మంగమ్మ భర్త శివాజీ రెడ్డి | పుంజ | బొల్లి రామ కృష్ణ రెడ్డి | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | కేచళ్ళ వెంకటే శ్వర రెడ్డి | ఆర్ సి సి బిల్డింగ్, టైల్స్, బాత్ రూమ్ | సీతాఫలం -1, అరటి -2, మామిడి -1 |
| 11 | గ్రామ కంఠం | --- | 5-78 | బొల్లి రామకృష్ణ రెడ్డి తండ్రి చిన్నం రెడ్డి | పుంజ | కెచళ్ళ రాధ మ్మ | మాడి మంగ మ్మ | ఖాళీ స్థలం | బొల్లి చిన్నం రెడ్డి | తాటాకు ఇల్లు | అరటి -2, జామ -1, టేకు -1 |
| 12 | గ్రామ కంఠం | --- | 6-14 | మాడి లీలావతి భర్త రామి రెడ్డి | పుంజ | దారి | బొల్లి చిన్న రెడ్డి | కెచ్చాల రాదమ్మ | సూత్రరు కుసుమ | ఆర్ సి సి బిల్డింగ్, బాత్ రూమ్ | అరటి -10, మామిడి -2 |
| 13 | గ్రామ కంఠం | --- | 5-75 | కెచళ్ళ రాధమ్మ భర్త మాధవ రెడ్డి | పుంజ | కెచ్చాల బుల్లె మ్మ | బొల్లి రాధమ్మ | ఖాళీ స్థలం | రోడ్డు | ఆర్ సి సి బిల్డింగ్, తాటాకుల ఇల్లు | కుంకుడు -1, టేకు-2, మామిడి -3, తాటి -4 |
| 14 | గ్రామ కంఠం | --- | 6-1 | కెచళ్ళ చిన మాదవ రెడ్డి తండ్రి రామిరెడ్డి | పుంజ | కెచ్చాల దుర్గ రెడ్డి | కెచళ్ళ రాధమ్మ | ఖాళీ స్థలం | కేచళ్ళ బుల్లెమ్మ | తాటాకు ఇల్లు, టైల్స్ | జీడి మామిడి -5, సీతాఫలం -5 |
| 15 | గ్రామ కంఠం | --- | 5-82 | కెచళ్ళ బుల్లెమ్మ భర్త రామిరెడ్డి | పుంజ | కెచ్చాల దుర్గ రెడ్డి | కెచళ్ళ రాధమ్మ | ఖాళీ స్థలం | రోడ్డు | ఆర్ సి సి బిల్డింగ్, టైల్స్, బాత్ రూమ్ | మామిడి -6, జామ -1, తాటి -4, నిమ్మ -2, చింత-2 |
| 16 | గ్రామ కంఠం | --- | 5-83 | కెచళ్ళ దుర్గ రెడ్డి తండ్రి రామి రెడ్డి | పుంజ | ఖాళీ స్థలం | కెచళ్ళ బుల్లెమ్మ | ఖాళీ స్థలం | రోడ్డు | ఆర్ సి సి బిల్డింగ్, టైల్స్ | కుంకుడు -4, జామ -1, నిమ్మ -1, మామిడి -1, జీడి మామిడి -1, సీతాఫలం -2 |
| 17 | గ్రామ కంఠం | --- | 5-89 | మాడి పెద లచ్చి రెడ్డి తండ్రి రామిరెడ్డి | పుంజ | ఖాళీ స్థలం | సిసి రోడ్డు | బొల్ల రాజా రెడ్డి | గ్రావెల్ రోడ్డు | ఆర్ సి సి స్లాబ్ బిల్డింగ్ మరియు పెంకుటిల్లు, అసంపూర్తి బాత్ | చింత -1, మామిడి -1, బొప్పాయి -2, సీతాఫలం -5, తాటి -1 |
| 18 | గ్రామ కంఠం | --- | 6-20 | వాళ్ళ లచ్చి రెడ్డి తండ్రి సూరప్ప రెడ్డి | పుంజ | సిసి రోడ్డు | దారి | వాళ్ళసూర ప్ప రెడ్డి | రోడ్డు | తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలతో, వంట పాక | చింత -3, మామిడి-1, జామ -1 |
| 19 | గ్రామ కంఠం | --- | 5-80 | వాళ్ళ సురప రెడ్డి తండ్రి లచ్చి రెడ్డి | పుంజ | సిసి రోడ్డు | సిసి రోడ్డు | దారి | వాళ్ళ లచ్చి రెడ్డి | ఆర్ సి సి స్లాబ్ మరియు పెంకుటిల్లు | ----- |
| 20 | గ్రామ కంఠం | --- | 5-85 | బొల్లి రాజీ రెడ్డి తండ్రి గంగిరెడ్డి | పుంజ | ఖాళీ స్థలం | సిసి రోడ్డు | మాడి వెంకట రెడ్డి | మాడి లచ్చి రెడ్డి | ఆర్ సి సి స్లాబ్ బిల్డింగ్ మరియు తాటాకుల ఇల్లు, అసంపూర్తి బాత్ రూమ్ | మామిడి -1, చింత -3 |
| 21 | గ్రామ కంఠం | --- | 5-84 | మాడి వెంకట రెడ్డి తండ్రి కన్నాం రెడ్డి | పుంజ | ఖాళీ స్థలం | సిసి రోడ్డు | రోడ్డు | బొల్లి రాజా రెడ్డి | ఆర్ సి సి స్లాబ్ బిల్డింగ్ మరియు తాటాకుల ఇల్లు | చింత -4, నిమ్మ -1, మామిడి -3 |
| 22 | గ్రామ కంఠం | --- | 5-81 | చేదల బుల్లెమ్మ భర్త జోగిరెడ్డి | పుంజ | సిసి రోడ్డు | అందాల సరమ్మ | బొల్లి పోటా రెడ్డి | మాడి బాబు రెడ్డి | తాటాకు ఇల్లు, మట్టి గోడలు | మామిడి -1, కొబ్బరి -1 |
| 23 | గ్రామ కంఠం | --- | 5-73 | అందాల శారమ్మ భర్త గంగిరెడ్డి | పుంజ | బొల్లి పోటా రెడ్డి, చెదల బుల్లె మ్మ | సిసి రోడ్డు | సిసి రోడ్డు | పదాల లచ్చి రెడ్డి | ఆర్ సి సి స్లాబ్ బిల్డింగ్ మరియు పెంకుటిల్లు, బాత్ రూమ్ | ----- |
| 24 | గ్రామ కంఠం | --- | 5-73 | అందాల కన్నం రెడ్డి తండ్రి గంగి రెడ్డి | పుంజ | సూత్రరు కుసుమ | ఖాళీ స్థలం | కెచ్చాల వెంకటేశ్వర్లు | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు | జామ -1, అరటి -5, నిమ్మ -1 |
| 25 | గ్రామ కంఠం | --- | | అంగినవాడీ కేంద్రం | పుంజ | ఖాళీ స్థలం | రోడ్డు | చిచ్చల మంగమ్మ | స్కూల్ | రెసిడెన్షియల్ బిల్డింగ్ | ----- |
| 26 | గ్రామ కంఠం | --- | | ఎ.టి.డి.ఎ.గవర్నమెంట్ స్కూల్ | పుంజ | ఖాళీ స్థలం | రోడ్డు | అంగనవాడి కేంద్రం | ఖాళీ స్థలం | రెసిడెన్షియల్ బిల్డింగ్, బాత్ రూమ్ | ----- |
| 27 | గ్రామ కంఠం | --- | 5-95 | కటకాల శ్రీరాములు రెడ్డి తండ్రి సంకురు రెడ్డి | పుంజ | వాళ్ళ రామ చంద్ర రెడ్డి | దారి | సిసి రోడ్డు | కేచళ్ళ లక్ష్మమ్మ | ఆర్ సి సి స్లాబ్ బిల్డింగ్, సి సి ఫ్లోరింగ్ | చింత -1 |
| 28 | గ్రామ కంఠం | --- | 1-13 | మాడి బాబు రెడ్డి తండ్రి పోతురెడ్డి | పుంజ | వాళ్ళ సూరప్ప రెడ్డి | సిసి రోడ్డు | దారి | వాళ్ళ లచ్చి రెడ్డి | ఆర్ సి సి స్లాబ్ బిల్డింగ్ | ----- |
| 29 | గ్రామ కంఠం | --- | 5-94 | వాళ్ళ సోమి రెడ్డి తండ్రి రామి రెడ్డి | పుంజ | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | వల్ల వెంకమ్మ | కటకుల సంకురు రెడ్డి | ఆర్ సి సి బిల్డింగ్, తాటాకుల ఇల్లు, వంట పాక, ఎడ్ల పాక, బాత్ రూమ్, మేకల పాక | జామ -1, కరివేపాకు -1, నిమ్మ -1, అరటి -4, మామిడి -4, చింత 7 |
| 30 | గ్రామ కంఠం | --- | 5-93 | వాళ్ళ వెంకమ్మ భర్త రామి రెడ్డి | పుంజ | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | వాళ్ళ సోమి రెడ్డి | ఆర్ సి సి బిల్డింగ్, తాటాకుల ఇల్లు, బాత్ రూమ్ | మామిడి -5, జీడి మామిడి-2 |
| 31 | గ్రామ కంఠం | --- | 5-77 | బొల్లి చిన్నం రెడ్డి తండ్రి ముక్క రెడ్డి | పుంజ | మాడి లీలావ తి | కెచ్చాల వెంకట రెడ్డి | బొల్లి రామేశ్వర రావు | చెదల భూమి రెడ్డి | తాటాకు ఇల్లు | మామిడి -2, జామ -1, అరటి -4 |
| 32 | గ్రామ కంఠం | --- | 5-96 | కెచళ్ళ వెంకట రెడ్డి తండ్రి భీమిరెడ్డి | పుంజ | ఖాళీ స్థలం | మాడి నాగి రెడ్డి | ఖాళీ స్థలం | రోడ్డు | తాటాకు ఇల్లు, బాత్ రూమ్ | మామిడి 6, వేప -2, చింత -2, సీతాఫలం -6, అరటి -12 |
| 33 | గ్రామ కంఠం | --- | 6-7 | వెన్నల పోతురెడ్డి తండ్రి భీమి రెడ్డి | పుంజ | ఖాళీ స్థలం | కెచ్చాల వెంకట రెడ్డి | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఆర్ సిసి బిల్డింగ్, తాటాకుల ఇల్లు, బాత్ రూమ్ | మామిడి -1, నిమ్మ -1, చింత -2 |
| 34 | గ్రామ కంఠం | --- | 5-103 | కెచళ్ళ రాగి రెడ్డి తండ్రి లచ్చి రెడ్డి | పుంజ | గురు గుంటు ల కన్నం | కెచ్చాల సీతా రామి రెడ్డి | గ్రావెల్ రోడ్డు | పల్లెల లచ్చి రెడ్డి | ఆర్ సి సి స్లాబ్ బిల్డింగ్, తాటాకుల ఇల్లు, బాత్ రూమ్ | మామిడి -2, తాటి -4 |
| 35 | గ్రామ కంఠం | --- | 5-104 | కెచళ్ళ సీత రామి రెడ్డి తండ్రి రాగి రెడ్డి | పుంజ | కెచళ్ళ రాగి రెడ్డి | సూత్రరు పద్మ | దారి | ఖాళీ స్థలం | ఆర్ సి సి స్లాబ్ బిల్డింగ్, తాటాకుల ఇల్లు, బాత్ రూమ్ | మామిడి -1, తాటి -5 |
| 36 | గ్రామ కంఠం | --- | 2-118 | గురుగుంటుల కన్నం రెడ్డి తండ్రి పోతు రెడ్డి | పుంజ | కెచళ్ళ రాజా రెడ్డి | కెచళ్ళ రాగి రెడ్డి | గ్రావెల్ రోడ్డు | పల్లెల సోమి రెడ్డి | ఆర్ సి సి స్లాబ్ బిల్డింగ్, తాటాకుల ఇల్లు | మామిడి -1, తాటి -4, నిమ్మ -2, చింత -1 |
| 37 | గ్రామ కంఠం | --- | 9-19 | పల్లెల సోమి రెడ్డి తండ్రి లచ్చి రెడ్డి | పుంజ | పల్లెల గంగి రెడ్డి | పల్లెల లచ్చి రెడ్డి | గురుగుం టుల కన్నం రెడ్డి | ఖాళీ స్థలం | ఆర్ సి సి స్లాబ్ బిల్డింగ్, తాటాకుల ఇల్లు, బాత్ రూమ్ | మామిడి -2, నిమ్మ -1, జామ -1 |
| 38 | గ్రామ కంఠం | --- | 6-30 | పల్లెల లచ్చి రెడ్డి తండ్రి సోమి రెడ్డి | పుంజ | పల్లెల సోమి రెడ్డి | కెచళ్ళ రాగి రెడ్డి | గురుగుం టుల కన్నం రెడ్డి | ఖాళీ స్థలం | ఆర్ సి సి స్లాబ్ బిల్డింగ్, తాటాకుల ఇల్లు | సీతాఫలం -10, మామిడి -2 |
| 39 | గ్రామ కంఠం | --- | 5-106 | కెచళ్ళ రాజా రెడ్డి తండ్రి వల్లప్పరెడ్డి | పుంజ | కెచ్చాల సంజీవ రెడ్డి | గురుగుం టు కన్నా రెడ్డి | సిసి రోడ్డు | పల్లెల గంగి రెడ్డి | తాటాకు ఇల్లు వెదురు మట్టి గోడలతో | సీతాఫలం -6, తాటి -1, మామిడి -2, అరటి -5 |
| 40 | గ్రామ కంఠం | --- | 5-107 | పల్లెల గంగి రెడ్డి తండ్రి రాజా రెడ్డి | పుంజ | ఖాళీ స్థలం | పల్లెల సోమి రెడ్డి | కెచళ్ళ రాజా రెడ్డి | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు వెదురు మట్టి గోడలతో | వెదురు -1, చింత -6, సీతాఫలం -10 |
| 41 | గ్రామ కంఠం | --- | 1-1 | పల్లెల మంగి రెడ్డి తండ్రి పోతు రెడ్డి | పుంజ | కెచళ్ళ లక్ష్మమ్మ | మాడి లచ్చి రెడ్డి | మాడి రామి రెడ్డి | పల్లెల పోతు రెడ్డి | ఆర్ సి సి స్లాబ్ బిల్డింగ్, పెంకుటిల్లు | మామిడి -6, నిమ్మ -1, నారింజ -1, సీతాఫలం -20 |
| 42 | గ్రామ కంఠం | --- | 5-131 | పల్లెల పోతు రెడ్డి తండ్రి మంగి రెడ్డి | పుంజ | కెచళ్ళ లక్ష్మమ్మ | మాడి లచ్చి రెడ్డి | పల్లెల మంగి రెడ్డి | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలతో, మేకల పాక, వంట పాక, బాత్ రూమ్ | తాటి -15 |
| 43 | గ్రామ కంఠం | --- | 5-108 | మాడి లచ్చి రెడ్డి తండ్రి రామి రెడ్డి | పుంజ | పల్లెల మంగి రెడ్డి | ఖాళీ స్థలం | మాడి రాజా రెడ్డి, కెచ్చాల వెంకట లక్ష్మి, కెచ్చాల సంజీవి రెడ్డి | ఖాళీ స్థలం | ఆర్ సి సి స్లాబ్ బిల్డింగ్ , పెంకుటిల్లు | మామిడి -1, తాటి -1 |
| 44 | గ్రామ కంఠం | --- | 5-124 | కెచళ్ళ సంజీవ రెడ్డి తండ్రి వల్లప్పరెడ్డి | పుంజ | కెచళ్ళ వెంకట లక్ష్మి | కెచ్చాల రాజా రెడ్డి | సిసి రోడ్డు | కేచళ్ళ పోతు రెడ్డి | తాటాకు ఇల్లు వెదురు మట్టి గోడలతో, బాత్ రూమ్ | నిమ్మ -1, జామ -1 |
| 45 | గ్రామ కంఠం | --- | 5-109 | కెచళ్ళ వెంకట లక్ష్మి D/o లచ్చి రెడ్డి | పుంజ | మాడి రామి రెడ్డి | కెచ్చాల సంజీవ రెడ్డి | సిసి రోడ్డు | మాడి లచ్చి రెడ్డి | తాటాకు ఇల్లు వెదురు మట్టి గోడలతో | సీతాఫలం -3 |
| 46 | గ్రామ కంఠం | --- | 5-110 | మాడి రామి రెడ్డి తండ్రి లచ్చి రెడ్డి | పుంజ | దారి | కెచ్చాల వెంకట లక్ష్మి | సిసి రోడ్డు | మాడి లచ్చి రెడ్డి | తాటాకు ఇల్లు వెదురు మట్టి గోడలతో, బాత్ రూమ్ | మామిడి -1, సీతాఫలం -2, జామ -2 |
| 47 | గ్రామ కంఠం | --- | 5-14 | కెచళ్ళ లక్ష్మమ్మ భర్త కన్నాం రెడ్డి | పుంజ | వాళ్ళ చెల్లమ్మ | పల్లెల మంగి రెడ్డి | కటకల శ్రీ రాములు రెడ్డి | ఖాళీ స్థలం | ఆర్ సి సి స్లాబ్ బిల్డింగ్, తాటాకుల ఇల్లు, బాత్ రూమ్ | చింత -1, మామిడి -1, నిమ్మ -2, సీతాఫలం -1 |
| 48 | గ్రామ కంఠం | --- | 5-91 | కాటకాల సంకురు రెడ్డి తండ్రి కన్నం రెడ్డి | పుంజ | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | సోమి రెడ్డి | శ్రీ రాముడు రెడ్డి | తాటాకు ఇల్లు, ఎడ్ల పాక, మేకల పాక | చింత -1, మామిడి -1, జీడిమామిడి -2 |
| 49 | గ్రామ కంఠం | --- | 5-126 | వాళ్ళ రామచంద్ర రెడ్డి తండ్రి గణపతి రెడ్డి | పుంజ | కెచ్చాల వెంకటే శ్వర రెడ్డి | కటకల శ్రీ రాములు రెడ్డి | సిసి రోడ్డు | వాళ్ళ చెల్లమ్మ | ఆర్ సి సి స్లాబ్ బిల్డింగ్, తాటాకుల ఇల్లు | చింత -1, తాటి -3, సీతాఫలం -2 |
| 50 | గ్రామ కంఠం | --- | 1-127 | వాళ్ళ చెల్లమ్మ భర్త లచ్చి రెడ్డి | పుంజ | కెచ్చాల సీతా రామి రెడ్డి | కెచ్చాల లక్ష్మమ్మ | వాళ్ళ రామ చంద్ర రావు | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు | జీరిగ-1, సీతాఫలం 10 |
| 51 | గ్రామ కంఠం | --- | 5-114 | కెచళ్ళ వెంకటేశ్వర రెడ్డి తండ్రి సీత రామి రెడ్డి | పుంజ | కెచ్చాల జనార్ధన్ రెడ్డి | వల్ల రామ చంద్ర రెడ్డి | సిసి రోడ్డు | కేచళ్ళ సీతా రామి రెడ్డి | ఆర్ సి సి స్లాబ్ బిల్డింగ్, తాటాకుల ఇల్లు | మామిడి -2, సీతాఫలం -2, అరటి -2 |
| 52 | గ్రామ కంఠం | --- | 5-114 | కెచళ్ళ సీత రామి రెడ్డి తండ్రి భూమి రెడ్డి | పుంజ | ఖాళీ స్థలం | వల్ల చెల్లమ్మ | కేచళ్ళ వెంకటేశ్వ ర రెడ్డి | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలతో | మామిడి -1, సీతాఫలం -4, తాటి -7 |
| 53 | గ్రామ కంఠం | --- | 5-116 | కెచళ్ళ జనార్ధన్ రెడ్డి తండ్రి సీతారామి రెడ్డి | పుంజ | ఖాళీ స్థలం | కెచ్చాల సీతా రామి రెడ్డి | సిసి రోడ్డు | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలు | — |
| 54 | గ్రామ కంఠం | — | 1-36 | కెచళ్ళ వెంకట రెడ్డి తండ్రి రామి రెడ్డి | పుంజ | వెన్నెల పోతు రెడ్డి | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఆర్ సి సి బిల్డింగ్, బాత్ రూమ్ | సీతాఫలం -3, జామ -1 |
| 55 | గ్రామ కంఠం | --- | 5-121 | మాడి నాగిరెడ్డి తండ్రి చిన్నం రెడ్డి | పుంజ | కెచ్చాల వెంకట రెడ్డి | మాడి కన్నం రెడ్డి | ఖాళీ స్థలం | రోడ్డు | ఆర్ సి సి బిల్డింగ్, తాటాకుల ఇల్లు, టైల్స్, వంట పాక | సీతాఫలం -6, మామిడి -1, వేప -1 |
| 56 | గ్రామ కంఠం | — | 9-20 | మాడి జోగిరెడ్డి తండ్రి పోతు రెడ్డి | పుంజ | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఆర్ సి సి బిల్డింగ్, తాటాకుల ఇల్లు, ఎడ్ల పాక | సీతాఫలం -5, చింత -1, మామిడి -1, జామ -1 |
| 57 | గ్రామ కంఠం | --- | 2-94 | మాడి కన్నం రెడ్డి తండ్రి చిన్నం రెడ్డి | పుంజ | మాడి నాగి రెడ్డి | మాడి కృష్ణ వేణి | ఖాళీ స్థలం | రోడ్డు | ఆర్ సి సి బిల్డింగ్, తాటాకుల ఇల్లు, బాత్ రూమ్ | జామా -1, మామిడి -1, సీతాఫలం -6 |
| 58 | గ్రామ కంఠం | — | 9-27 | కెచళ్ళ వెంకట నరసమ్మ భర్త సోమి రెడ్డి | పుంజ | మాడి జోగి రెడ్డి | చెదల చిన్న లచ్చి రెడ్డి | కెచళ్ళ బాబు రావు రెడ్డి | మాడి నాగి రెడ్డి | ఆర్ సి సి బిల్డింగ్, వంట పాక | మామిడి -1, నిమ్మ -1 |
| 59 | గ్రామ కంఠం | — | 5-125 | కెచళ్ళ బాబు రావు రెడ్డి తండ్రి భూమి రెడ్డి | పుంజ | మాడి జోగి రెడ్డి | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | కేచళ్ళ వెంకట నరసమ్మ | తాటాకు ఇల్లు | — |
| 60 | గ్రామ కంఠం | --- | 9-23 | కెచళ్ళ చంద్రమ్మ భర్త మల్లప్ప రెడ్డి | పుంజ | పెద్ద లచ్చి రెడ్డి | చిన్నం రెడ్డి | కాంతమ్మ | రోడ్డు | ఆర్ సి సి బిల్డింగ్, తాటాకుల ఇల్లు | తాడి -5, మామిడి -3 |
| 61 | గ్రామ కంఠం | — | 2-102 | కెచళ్ళ చిన్న లచ్చిరెడ్డి తండ్రి అబద్ధం రెడ్డి | పుంజ | కెచ్చాల నరస మ్మ | లచ్చి రెడ్డి | ఖాళీ స్థలం | సుధాకర్ రెడ్డి | ఆర్ సి సి బిల్డింగ్, తాటాకుల ఇల్లు | అరటి -6, సీతాఫలం -2, మామిడి -1 |
| 62 | గ్రామ కంఠం | — | 5-125 | కెచళ్ళ సుధాకర్ రెడ్డి తండ్రి అబద్ధం రెడ్డి | పుంజ | మాడి నాగి రెడ్డి | కెచ్చాల లచ్చి రెడ్డి | కెచ్చాల లచ్చి రెడ్డి | రోడ్డు | తాటాకు ఇల్లు, బాత్ రూమ్ | ఎర్ర చందనం -6, నిమ్మ -1, సీతాఫలం -1, కొబ్బరి -1 |
| 63 | గ్రామ కంఠం | --- | 9-24 | కెచళ్ళ లచ్చి రెడ్డి తండ్రి రామి రెడ్డి | పుంజ | కెచ్చాల సుధాక ర్ రెడ్డి | ఖాళీ స్థలం | కెచ్చాల చంద్రమ్మ | రోడ్డు | తాటాకు ఇల్లు, ఆర్ సి సి బిల్డింగ్, బాత్ రూమ్, ఎడ్ల పాక్ | మామిడి -1, తాటి -3, సీతాఫలం -4, అరటి -4 |
| 64 | గ్రామ కంఠం | — | 5-123 | కెచళ్ళ కాంతమ్మ భర్త రామి రెడ్డి | పుంజ | పెద్ద లచ్చి రెడ్డి | కెచ్చాల చిన్నం రెడ్డి | ఖాళీ స్థలం | దారి | ఆర్ సి సి బిల్డింగ్, తాటాకుల ఇల్లు, బాత్ రూమ్ | నిమ్మ -1, మామిడి 1, అరటి -4 |
| 65 | గ్రామ కంఠం | --- | 5-199 | కెచళ్ళ చిన్నం రెడ్డి తండ్రి లింగ రెడ్డి | పుంజ | కెచ్చాల భూమి రెడ్డి | ఖాళీ స్థలం | విజయ రెడ్డి | రోడ్డు | ఆర్ సి సి బిల్డింగ్, వంట పాక | చింత -1, సీతాఫలం -4, మామిడి -1 |
| 66 | గ్రామ కంఠం | --- | 5-199 | కెచళ్ళ భూమి రెడ్డి తండ్రి చిన్నం రెడ్డి | పుంజ | కాంత మ్మ | చిన్నం రెడ్డి | చెదల విజయ రెడ్డి | దారి | ఆర్ సి సి బిల్డింగ్, బాత్ రూమ్ | మామిడి -1, నిమ్మ -1, సీతాఫలం -2 |

సం/- ఎస్.సరళా వందనం
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (LA)
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

# సిడబ్ల్యూసి మెంబర్‌గా రఘువీరాకు భారీ బాధ్యత

### పెద్దగుర్తింపును ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టాన వర్గం

### ఇక క్రియాశీలక రాజకీయాల్లోకి



**అనంతపురం, ఆగస్టు 20 ప్రభాతవార్త బ్యూరో :** మాజీ మంత్రి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు నీలకంఠాపురం రఘువీరారెడ్డిని సిడబ్ల్యూసి మెంబర్‌గా కాంగ్రెస్ అగ్రనాయకత్వం నియమించింది. కాంగ్రెస్ పార్టీలో సీనియార్టీని కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి రఘువీరారెడ్డికి పెద్ద బాధ్యతలు అప్పగించింది. సిడబ్ల్యూసి మెంబర్‌గా నియమించి మంచి గుర్తింపు ఇచ్చిందని చెప్పవచ్చు. రఘువీరారెడ్డి ఇక కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించే అవకాశం ఉంది. ముఖ్యంగా దేశ రాజకీయాల్లోనే కాక ఎపి రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున రాబోయే రోజుల్లో క్రియాశీలకం కానున్నారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా గతఎన్నికల సమయంలో పని చేశారు. గత శాసనసభ, ఎంపి ఎన్నికల్లో కళ్యాణదుర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో 2019 ఎన్నికల్లో ఒక్క అసెంబ్లీ స్థానంకానీ, లోక్ సభ స్థానం కానీ కాంగ్రెస్ పార్టీ గెలుచుకోలేక పోయింది. ఆ ఎన్నికల్లో వైఎస్సార్సీ హవాతో, ప్రధాన ప్రతిపక్షమైన టిడిపి కూడా కోలుకోలేని స్థితిలో దెబ్బతినింది. ఈ నేపథ్యంలో ఏడాదిపాటు పిసిసి అధ్యక్షునిగా పని చేశారు. ఆ తర్వాత డాక్టర్ శైలజానాథ్‌కు పిసిసి అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు.

ఆ తర్వాత రాజకీయాలకు దూరంగా ఉంటూ స్వగ్రామమైన నీలకంఠాపురంలోనే వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతూ, మరోవైపు నీలకంఠా పురం గ్రూప్ ఆఫ్ టెంపుల్స్‌ను అద్భుతంగా నిర్మించారు. గ్రూప్ ఆఫ్ టెంపుల్స్‌ను నిర్మించి రాష్ట్రంలోనే గుర్తింపు వచ్చే విధంగా చేశారు. పూర్తి ఆద్యాత్మిక భావాలతో నీలకంఠాపురంలో సామాన్య జీవితాన్ని గడుపుతూ వచ్చారు. ఇటీవల జరగిన జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ పరిశీలకునిగా రఘువీరారెడ్డిని కాంగ్రెస్ అధిష్టాన వర్గం నియమించింది. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో రఘువీరారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించిన విషయం తెలిసిందే. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కొంత రఘువీరారెడ్డి కృషి కూడా ఉంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టాన వర్గం కర్ణాటక నుంచి రాజ్యసభ సభ్యునిగా రఘువీరారెడ్డిని నియమిస్తుందని కాంగ్రెస్ అభిమానులు ఆశిస్తువచ్చారు. ఈ పరిస్థి తుల్లో సిడబ్ల్యూసి మెంబర్‌గా రఘువీరారెడ్డిని కాంగ్రెస్ అధిష్టాన వర్గం నియమించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం వచ్చింది. నీలకంఠాపురం రఘువీరారెడ్డి అనంతపురం జిల్లాలోని మడకశిర, పెనుకొండ, కళ్యాణదుర్గం అసెంబ్లీ స్థానాల్లో వివిధ సందర్భాల్లో గతంలో పోటీ చేశారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి అత్యంత ఆప్తులైన వారిలో రఘువీరారెడ్డి ఒకరు. 1989 ఎన్నికల్లో మడకశిర నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా రఘువీరారెడ్డి పోటీ చేసి గెలుపొందారు. ఆ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి నరయ్యగౌడ్‌ను ఓడించారు. 1994 ఎన్నికల్లో అదే మడకశిర స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిగాపోటీ చేసి టిడిపి అభ్యర్థి వైటి ప్రభాకర్‌రెడ్డి చేతిలో ఓడిపోయారు. 1999 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్.రఘువీరారెడ్డి మడకశిర నుంచి టిడిపి వీరే గౌడ్‌ను ఓడించి గెలుపొందారు. 2004లో కూడా రఘువీరారెడ్డి ఎమ్మెల్యేగా మడకశిర నుంచి గెలుపొందారు. 2009 ఎన్నికల నాటికి మడకశిర ఎస్సీ నియోజకవర్గం రావడంతో కళ్యాణదుర్గం శాసనసభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా రఘువీరారెడ్డి పోటీ చేసి విజయం సాధించారు. 2004, 2009లో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రాష్ట్ర క్యాబినెట్‌లో ఉన్నారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి మంత్రి వర్గంలో క్రియాశీలకంగా పని చేశారు. 2014లో పెనుకొండ నుంచి, 2019లో కళ్యాణ దుర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరుపున ఎన్.రఘువీరారెడ్డి పోట చేసి ఓడిపోయారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టాన వర్గం సిడబ్ల్యూసీ మెంబర్‌గా ఎన్.రఘువీరారెడ్డిని నియమించడంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మళ్లీ చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నారు.


వార్త

మేధ పెరిగే కొద్దీ ప్రతి మనిషిలోని ప్రత్యేకతను గుర్తిస్తాం. సగటు మనుషులకు మనుషులంతా ఒక్కటిగానే కన్పిస్తారు.
-బ్లైస్ పాస్కల్

# హింసలేని ఎన్నికలు పాక్‌లో సాధ్యమా?


ఉగ్రకార్యకలాపాలు, ఉగ్రస్థావరాలకు పెట్టిందిపేరుగా ఉన్న పాకిస్థాన్‌లో నెలకొన్న అంతర్గత ఆర్థిక సంక్షోభంనుంచి బయటపడిందనుకుంటే ఇపుడు రాజకీయ అస్థిరత వెంటాడుతోంది. ప్రస్తుత సంకీర్ణ కూటమి ప్రభుత్వ ప్రధానిషెహబాజ్ షరీఫ్‌ప్రభుత్వాన్ని రద్దుచేసి ఎన్నికలకు వెళ్లారు. దీనితో ఇపుడు ఆపద్ధర్మ ప్రధాని పాక్ పాలనను కొనసాగిస్తున్నారు. అయితే ఈసారైనా గతానికి భిన్నంగా స్వేచ్ఛగా ఎన్నికలు జరుగుతాయా అనుకుంటే అదిపాత పాటే. 336 స్థానాలున్న నేషనల్ అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా దేశాధ్యక్షుడికి ప్రధాని సిఫారసు చేయడంతో ఇపుడు ఆపద్ధర్మ ప్రభుత్వం కొనసాగుతోంది. 2014నుంచి చూస్తే పాక్‌లోజరిగిన ఎన్నికలన్నీ కూడా రక్తసిక్తమే. సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న సమయంలో హింస ఎప్పుడూ అక్కడ సాంప్రదాయంగా నమోదవుతోంది. డజన్లకొద్దీ జరిగిన బాంబు పేలుళ్లు, దాడుల్లో 2013 ఎన్నికలపుడు వందలమంది చనిపోయారు. ఖైబర్ ఫఖ్తూన్‌క్వాలో పేలుళ్ల కారణంగా అవామి నేషనల్‌పార్టీ ఎన్నికల ప్రచారమే నిలిపివేసింది. దక్షిణాసియా ఉగ్రవాద గణాంకాలుసేకరించేపోర్టల్ ప్రకారంచూస్తే ఆకాలంలో మొత్తం రెండువేలకుపైగా కేసులు నమోదయ్యాయి. ఐదువేలమంది చనిపోయారు. ఇక 2018లో కొంతద సజావుగానే జరిగినా ప్రత్యర్థులే లక్ష్యంగా హత్యలు, ఆత్మాహుతి దాడులు జరిగాయి. రాజకీయ పార్టీల సమావేశాలు కాకుండా పోటీచేసే నాయకులపైనే ఉగ్రవాదులు గురిపెట్టారు. మొత్తం 164 భారీ దాడులుజరిగితే 600 మందికిపైగా చనిపోయారు. భద్రతాధికారులు, సాధారణ పౌరులేకాకుండా వివిధ పార్టీల కార్యకర్తలు సైతం మృతిచెందారు. వచ్చే ఏడాదిప్రారంభంలో ఇపుడు మళ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఈకారణంగా చూస్తే ఈ ఏడాది మొదటి ఆరునెలల్లోనే 230 దాడులు జరిగాయి.500 మందికిపైగా చనిపోయారంటే గతంకంటే ఎక్కువేనని చెప్పాలి. ఇక పార్టీలపరంగాచూస్తే అవామి నేషనల్‌పార్టీ ఐదేళ్లకాలంలోనే ఎక్కువగా దాడులు జరిగాయి. ఎన్నికలముందు పార్టీకార్యకలాపాలు నిలిపివేయాలన్న ఒత్తిళ్లకూడా పార్టీ అధినేత ఎదుర్కొన్నారు. ఇపుడు ఐసిస్ ఖొరాసన్, పాకిస్థాన్ తెహ్రీక్ తాలిబన్ సంస్థలు పాక్‌లో ఉగ్ర కార్యకలాపాలకు కేంద్ర బిందువు అయ్యాయి. ఈ సంస్థల దాడులే ఎక్కువ ఉన్నాయి. అఫ్ఘానిస్థాన్‌తోసరిహద్దు పంచుకోవడం వల్లకూడా కొంత ఉగ్రవాదం మరింత పెరుగుతున్నదనడానికి కారణం అనే చెప్పాలి. ఇపుడు జరగబోయే ఎన్నికలు కూడా అటు సంకీర్ణ కూటమి ప్రభుత్వానికి ప్రస్తుతం జైలులో ఉన్న ఇమ్రాన్ పార్టీ పిటిఐకి అగ్నిపరీక్ష వంటివని చెప్పాలి. దేశంలో సార్వత్రిక ఎన్నికలకు ముందు పాకిస్థాన్ అఫ్ఘాన్ తాలిబన్ సర్కారుతో కఠిన వైఖరిని సర్దుబాటుచేసుకుని పరిష్కారంచేసుకోవాల్సి ఉంటే పరిస్థితులు కొంత మెరుగుపడతాయని పాక్ మాజీ మంత్రులు, సీనియర్లు చెపుతున్నారు. ఈపరిస్థితుల్లో ప్రస్తుతం షెహబాజ్ హుస్సేన్ సంకీర్ణ ప్రభుత్వంలో ప్రధాన పార్టీలంటూ ఉంటే నవాజ షరీఫ్ ముస్లింలీగ్, భుట్టో పీపుల్స్ పార్టీ, ఇమ్రాన్ సొంత పార్టీ పిటిఐల మధ్యనే ప్రధాన పోటీ ఉంటుందనడంలో అతిశయోక్తిలేదు. ఏదిఎలా ఉన్నా ఇపుడు ఖైబర్‌ఫఖ్తూన్‌క్వా రాష్ట్రం మొత్తం ఉగ్రచర్యలతో అతలాకుతలం అవుతున్నది. ఈనేపథ్యంలో వచ్చే ఏడాది జరిగే పాకిస్థాన్ సార్వత్రిక ఎన్నికలు సజావుగా శాంతియుతంగా జరుగుతాయని భావించలేం. పైగా పాకిస్థాన్‌లో ఏర్పడే ప్రభుత్వాలపై మిలిటరీ ప్రభావం కూడా ఎక్కువగానే ఉంటుంది. ప్రభుత్వాలను దించేయాలన్నా, నిలబెట్టాలన్నా కూడా సైనిక యంత్రాంగం పాత్రం బలంగా ఉంటుంది. గత ప్రభుత్వాధినేత ఇమ్రాన్ పదవీచ్యుతికి ఇదికూడా ఒక కారణం అనే చెప్పాలి. గల్ఫ్‌దేశాల్లోజరిగే సార్వత్రిక ఎన్నికలు ఒక ఎత్తు అయితే పాకిస్థాన్‌లోజరిగే సార్వత్రిక ఎన్నికలు మరో ఎత్తు అనే చెప్పాలి. హింసాత్మక సంఘటనలు లేకుండా ఈదేశంలో ఎన్నికలు జరుగతాయంటే అది ఆశ్చర్యమే. ఒకవిధంగా చెప్పాలంటే పాక్‌లో జరిగే ఎన్నికలు అత్యంత ఘోరమైన ఎన్నికలుగా అంతర్జాతీయ మీడియా కూడా కోడై కూస్తుంది. ఈ అప్రతిష్టనుంచి బయటపడాలంటే ప్రస్తుత ఆపద్ధర్మ ప్రభుత్వం తక్షణ కార్యాచరణ అమలుచేయాల్సిన అవసరం ఎంతో ఉంది. పాకిస్థాన్ సెంట్రల్‌ప్రాంతంతోపాటు ఖైబర్ ఫఖ్తూన్‌ఖ్వా, పంజాబ్‌లో తాత్కాలిక ప్రభుత్వాలు నడుస్తున్నాయి. పాకిస్థాన్ రాజ్యాంగం ప్రకారం దేశంలో శాంతిభద్రతలను కాపాడుతూ పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాల్సిన బాధ్యత ఈ ఆపద్ధర్మ ప్రభుత్వాలదే. ఆత్మాహుతి దాడులు, బాంబుదాడులు,తుపాకీ గుళ్లమోత పాకిస్థాన్‌కు కొత్తేమీ కాదు. వీటన్నింటినుంచి అధిగమించి వచ్చే ఏడాదిజరిగే సార్వత్రిక ఎన్నికల్లో మెజార్టీకి పైబడిన సీట్లు ఏ ఒక్క పార్టీ అయినా సాధిస్తుందా అంటే అదికూడా నిక్కచ్చిగా చెప్పలేం. అలాంటి పరిస్థితులే ఇపుడు పాకిస్థాన్‌లో నెలకొన్నాయి. ప్రజలు వివేకవంతులయితే దేశాన్ని ద్రవ్యోల్బణంనుంచి బయటపడేయడం, ఆర్థికసంక్షోభం నుంచి గట్టెక్కించడం, పన్నుభారంలేని ప్రభుత్వం నడిపించే సత్తా ఉన్నవారినే ఎన్నుకుంటే పాకిస్థాన్‌కు ప్రస్తుత పరిస్థితులనుంచి విముక్తి లభిస్తుంది. అన్నింటికంటే పాకిస్థాన్ అనుసరించే విదేశాంగ విధానం కూడా ఈ ఎన్నికల్లోకీలకం అవుతుంది. చైనా,రష్యాలతో అంటకాగడం, గల్ఫ్‌దేశాల మద్దతును మరింతగా కూడగట్టుకోవడంలో విఫలం కావడం వంటి అంశాలు ప్రస్తుత ప్రభుత్వానికి కొంత ప్రతికూలంగా ఉన్నాయి. పార్టీ సిద్ధాంతాలు ఏవయినా, భిన్న సారూప్యతలతో పార్టీలున్నా పాక్ ఆర్థికవృద్ధి ప్రధాన అజెండాగా ఎన్నికలు జరగాలి. ఆదిశగా ఆదేశ ప్రజలు కూడా చైతన్య వంతులు కావాల్సిన అత్యవసర తరుణం ఇదే.

మార్పు అంటే ప్రపంచానికి గిట్టదు. కాని మార్పువల్లనే అభివృద్ధికి అవకాశం కలుగుతుంది.



శామ్యూల్ బట్లర్

చెడు నుంచి మంచికైనా సరే అసౌకర్యం కలిగించకుండా మార్పు సాధ్యం కాదు.



రిచర్డ్ హూకర్

# ప్రజావాక్కు



### బాధ్యతారాహిత్యం

నిత్యావసర సరుకులు వాటితోపాటు కూరగాయలు సమస్త వస్తువుల ధరలు భగ్గుమని మండుతున్నాయి. దేశంలోని కొన్ని రాష్ట్రాలు కూడా ధరల్లానే మండుతున్నాయి. ఆ మంటల్లో పడి ఎంతో మంది మాడి మసవుతున్నారు. ఆ మాటలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుఆర్పలేకపోతున్నాయి. ప్రజలను కాపాడలేకపోతున్నాయి. అవమానభారంతో కొందరు, తమ ఆప్తులను పోగొట్టుకుని మరికొందరు, నిరాశ్రయులై నడిరోడ్డున నిలబడి రోధిస్తూ ఇంకొందరు ఇలా ఎందరెందరివో హృదయాలు కన్నీటి సంద్రాలు. హృదయ విదాకర దృశ్యాలతో అంధకార బందురమై విలవిల్లాడితే కేంద్ర ప్రభుత్వం ఏమి పట్టించుకోలేదు. నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించింది. పార్లమెంటు ఉభయ సభల్లో కూడా మణిపూర్ హింసపై చర్చ జరగలేదు. సభలో లేని వారిని లోక్‌సభ సభ్యులు కాని వీరి గురించి బిజెపి ఎమ్పిలు మంత్రులు సభలో ప్రస్తావించారు.వారిని తీవ్ర పదజాలంతో విమర్శించారు. విమర్శలు సరికావు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### అంటురోగాలు షురూ

రెండు తెలుగురాష్ట్రాల్లో రుతుపవనాల రాకతో వానలు మొదలయ్యాయి. వర్షాకాలం వచ్చేసింది. వాతావరణంలో తేమ, చల్లగా ఉండడం వలన దోమలు, ఈగలు ఎక్కువవుతున్నాయి. సూక్ష్మజీవులు, వైరస్‌లు వృద్ధి చెందుతాయి. వీటి కారణంగా మలేరియా, ఫైలేరియా, డెంగీ, టైఫాయిడ్, కలరా, అతిసారం,ఫ్లూ వంటి జబ్బులతోపాటు వైరస్‌జ్వరాలు సోకే ప్రమాదం పొంచి ఉంది. ఎక్కువగా చిన్న పిల్లలు, వృద్ధులు, వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండే వారు వీరి బారిన పడతారు. మలేరియా తీవ్రమైన చలిజ్వరంతో మొదలవుతుంది. రోజూ విడిచి రోజూ జ్వరం వస్తూ ఉంటుంది.

- జె.మోహన్‌రావు, శ్రీకాకుళం

### వైద్యశాఖలో ఖాళీలను భర్తీ చేయాలి

రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖలో త్వరలో ఖాళీలభర్తీ అంటూ ముఖ్యమంత్రి మరోసారి ప్రకటన చేశారు. ఇలాంటి ప్రకటనలు ప్రతి మూడుమాసాలకు ఒకసారివస్తున్నాయి. అయినా ఖాళీలు భర్తీ కావడంలేదు. ప్రభుత్వ టెండర్లకు గుత్తేదార్లు ముందుకు రానట్లుగా వైద్యశాఖలో పని చేయడానికి వైద్యులు ఆసక్తి చూపడం లేదన్నది స్పష్టమవుతున్నది.మౌలిక వసతుల లేమి, సిబ్బంది, మందుల కొరత,వేతనాలు,ఇతర బకాయిల చెల్లింపులో అంతులేని జాప్యం,ఆపైన రాజకీయ జోక్యంతో వైద్యులు పనిచేయడానికి ముందుకు రావడం లేదు.

-కె. రామారావు, నల్గొండజిల్లా

### విస్తరిస్తున్న సికిల్‌సెల్ వ్యాధి

సికిల్‌సెల్ వ్యాధి దేశవ్యాప్తంగా చాపకింద నీరులా వ్యాపిస్తున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ఈ వ్యాధిని ప్రజారోగ్య సమస్యగా గుర్తించాలని 2008 డిసెంబరు 22న జరిగిన ఐక్యరాజ్య సమితి 63వ జనరల్ అసెంబ్లీ ప్లీనరీ సమావేశం ప్రత్యేకంగా తీర్మానించింది. ముఖ్యంగా మనదేశంలో గిరిజన ప్రాంతాల్లో ఈ వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉంది. సికిల్ సెల్ అనీమియాతోపాటు రక్త రుగ్మతలు, రక్తాన్ని ప్రభావితం చేసే అనేక రకాల వ్యాధులను నివారించడానికి కేంద్ర కుటుంబ ఆరోగ్య మంత్రిత్వశాఖ విడుదల చేసిన మార్గదర్శకాలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాలు అశ్రద్ధ చూపిస్తున్నాయి. ఈ వ్యాధి నిర్ధారణ ప్రాథమిక పరీక్షను ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పిహెచ్‌సి స్థాయిలోనే జరిపే అవకాశం ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దిశగా తగు చర్యలు తీసుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### కామన్ స్కూల్ విధానం అమలు చేయాలి

విద్య, ఉద్యోగం కోసం, ఉపాధి కోసమని, ఉన్నత జీవితం కోసమని, తక్కువ శ్రమతో ఎక్కువ సంపాదన అనే ఒక నిరర్థక, అసమంజస, ఆలోచనారహిత,అమానవీయ నిరంతర ప్రచారం నేడు విద్యార్థులు ఉసురుతీస్తున్నది. ప్రతివాడూ చదవడం శాస్త్రీయమైనదే. సమంజసమే కావొచ్చు. కానీ ప్రతి వానికి ఉద్యోగం కల్పించడం అసంభవం,అశాస్త్రీయం. చదువుకొన్న ప్రతి వాడిని ఉత్పత్తిలో భాగస్వామ్యంచేయాలి కదా. చదువుకున్నవాళ్ల ఉత్పత్తిలో భాగస్వామ్యం కావడం నామూషిగా చులకనగా భావించే ధోరణి వల్లే ఆత్మహత్యల పరంపర కొనసాగుతున్నది. విద్య మనిషి సర్వతోముఖాభివృద్ధికి అనే నినాదాన్ని సామాన్య ప్రజలకుచదువుకుంటున్న ప్రజాసమూహానికి చేరాల్సిన స్ఫూర్తిదాయక అత్యవసరం నేడున్నది. అప్పుడే విద్యార్థుల బలవన్మరణాలకు పరిష్కారం లభిస్తుంది. కామన్ స్కూల్ విధానంతో విద్యార్థులు స్వేచ్ఛగాచదివే ఒరవడికి శ్రీకారం చుట్టాలి.

-గడీల సుధాకర్ రెడ్డి, హైదరాబాద్

### సరిహద్దు వదలొద్దు!

దేశసరిహద్దుల్లో ప్రాణాలు సైతం పణంగా పెట్టడానికి వెనుకాడనిమన సైనికులకు ముందుగా సెల్యూట్. ప్రత్యక్షంగా, పరోక్షంగా కారుకులైన యోధుల దూకుడు వెలకట్టలేనిది. కుటుంబాన్ని బంధుమిత్రులకు దూరంగా శారీర కంగా, మానసికంగా దృఢంగా ఉంటూ దేశప్రతిష్టను ఇనుమ డింప చేస్తున్న పోరాట వీరులకు మరోసారి వందనం. మన ప్రధాని రక్షణ రంగానికి మరింత చేయూత నివ్వాలి.

-ఆర్. వెంకటేశ్ చరన్, బెంగళూరు

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నూతన చట్ట సంస్కరణలు అమలయ్యేనా?

ఈ చట్టాల్లో డిజిటల్ ఎలక్ట్రానిక్ సాక్ష్యానికి 'ఆడియో, వీడియో'లకు కూడా వీలు కల్పించారు.నేరం ఎక్కడ జరిగినా పోలీసుస్టేషన్ పరిధిలోఉన్నా కేసులు రిజిష్టరు చేసుకోవచ్చు.ఎక్కడైనా జీరో ఎఫ్.ఐ.ఆర్‌దాఖలు చేయవచ్చు. ముఖ్యంగా ప్రజలే ఈ ఎఫ్.ఐ.ఆర్‌ను ఆన్‌లైన్‌లో కూడా దాఖలు చేసేందుకు అనుమతించడం వంటి వినూత్న ప్రతిపాదనలు ఈ చట్టాల్లో ఉన్నాయి. అంతేకాదు దర్యాప్తులోభాగంగా సోదాలు నిర్వహించవలసి వస్తే సాక్షాలు బలంగా పారదర్శకంగా ఉండేందుకు ఆ సోదాలను వీడియో రికార్డుచేస్తారు.ఒకవేళ నేరస్తులు దొరకున్నా లేదా తప్పించుకున్నా, విచారణ ప్రక్రియ ఆగదు.వారి ఆస్తులు జప్తుచేస్తారు. బ్యాంక్ లావాదేవీలు నిలిపివేస్తారు.మూడేళ్లలో న్యాయం అందించేందుకు నిబంధనలను విధించడం వంటివి న్యాయవ్యవస్థ వేగంగా పని చేసేందుకు దోహదం చేస్తాయి.

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

నూతన చట్టాలతో భారత పౌరులకు సత్వర న్యాయం సిద్ధించాలి. పౌర హక్కులు రక్షించబడాలి అని కేంద్ర ప్రభుత్వం కోరుకుంటుంది. ఈ విషయాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా లోక్‌సభలో ప్రకటించారు. అందుకు అనుగుణంగా లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఈ నూతన బిల్లుల వల్ల భవిష్యత్తులో అనేక మార్పులు రానున్నాయి. 164ఏళ్ల క్రితం థామస్ మెకాలే రూపొందించిన ఇండియన్ పీనల్ కోడ్‌నే మనం ఇంత కాలం ఉపయోగిస్తూ వచ్చాం. కాంగ్రెస్ హయాంలో 1973లో క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లో కొన్ని మార్పులు ప్రవేశపెట్టినా అవి నామమాత్రమే. 1898లో బ్రిటీష్ కాలంలో రూపొందించబడిన క్రిమినల్ చట్టాలనే ఇంతకాలం అనుసరిస్తూ వచ్చాం. కాలానుగుణంగా వాటిని మార్చింది లేదు. ఆనాటి చట్టాలు బ్రిటీష్ వారు, వారి పరిపాలనా సౌలభ్యం కోసం రూపొందించుకొన్నవే. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెంటనే మొత్తం న్యాయవ్యవస్థలో పాతచట్టాలను సంస్కరించి, నూతనంగా తిరిగి రాసేందుకు దేశంలోని న్యాయ నిపుణులకు ఈ బాధ్యతలు అప్పగించింది. కొన్నేళ్ల కృషి తర్వాత ఈ న్యాయ సంహితకు సంబంధించిన చట్టాల నమూనా రూపొందించారు. సమకాలీన సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక మార్పులకు అనుగుణంగా చట్టాల్లో మార్పులు తెచ్చారు. ఇంతకాలం నేరస్తులు శిక్షపడకుండా స్వేచ్ఛగా తిరుగుతూ, మరిన్ని నేరాలకు పాల్పడుతున్న సామాజిక అస్థిర స్థితిని మనం ఇంతకాలం చూస్తూనే ఉన్నాం. ఆ ముష్కరులు అశాంతికి, సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న ధోరణులను మనం రోజూ మీడియాలో చూసేదే.వీటిని అరికట్టాలంటే చట్టంలో లోపాలు సవరించి పోలీసు, న్యాయవ్యవస్థలో సంస్కరణలు జరిగితీరాలి. పాతచట్టాల పేర్లలో మార్పు తెచ్చారు. ఇండియన్ పీనల్ కోడ్ స్థానంలో చేయబోయే కొత్త చట్టం 'భారతీయ న్యాయ సంహిత'2023 బిల్లును తీసుకొచ్చింది. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ స్థానాల్లో కొత్త చట్టం 'భారతీయ నాగరిక్ సురక్షా సంహిత' 2023 బిల్లును తెచ్చింది. ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానాల్లో కొత్త చట్టం 'భారతీయ సాక్ష్య సంహిత బిల్లు' 2023ను రూపొందించింది. ఈ మూడు బిల్లులను మరింత లోతుగా పరిశీలన జరిపి లోపరహితంగా చూడటం కోసం పార్లమెంటరీ ప్యానల్‌కు పంపనున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా లోక్‌సభలో వెల్లడించారు. ఇప్పటి వరకు పాతకాలం నాటి చట్టాలు నేరస్తులను శిక్షించడమే తప్ప న్యాయం చేయడంలో విఫలమైనాయి. కేసుల విచారణలో అనవసరమైన, అంతులేని జాప్యాన్ని సత్వరన్యాయం కలిగించే ఉద్దేశంతో ఈ కొత్త చట్టాలను రూపొందించారు. న్యాయ ప్రక్రియలో సరళతర విధానాలను ప్రవేశపెట్టారు. కాలం చెల్లిన వాటిని రద్దుచేశారు. సాక్షాలను సమన్వయపరచి శిక్ష పడాల్సిన వారు తప్పించుకోకుండా చూడటం, పిల్లలు, స్త్రీల పట్ల జరిగే నేరాలను తీవ్రంగా పరిగణించడం దేశ వ్యతిరేక కార్యకలాపాలను ఉక్కుపాదంతో అణచివేయడం, ఈ చట్టాల లక్ష్యంగా ప్రకటించారు. వీటిల్లో చట్టపరమైన అంశాలు, వ్యవస్థ పనితీరు, నిర్వాహణా అంశాలు చర్చకు వస్తాయి. రాజ్యాంగాన్ని పలుమార్లు మార్చినా న్యాయవ్యవస్థ తీరుతెన్నులుఏమాత్రం మార్పులు రాలేదు. ఇప్పటికే దాదాపు ఐదు కోట్ల కేసులు వివిధ



కోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి. స్త్రీలపై సామూహిక అత్యాచారాలు, ప్రజల ఆస్తుల విధ్వంసాలు, పిల్లల పట్ల క్రూరంగా వ్యవహరించడం వంటి ఘోరమైన నేరాలకు పాల్పడిన వారు సైతం తప్పించుకొని తిరుగుతూ ఉంటే అమాయకులు జైళ్లలో మగ్గుతున్నారు. అమాయకులను కాపాడి నేరస్తులను శిక్షించాల్సిన న్యాయవ్యవస్థ న్యాయమూర్తుల కొరత సిబ్బంది కొరతలతో నత్తనడకన నడుస్తుంది. కేసుల తీరు,కేసుల సంఖ్య ఆధారంగా ఇంకా అనేక ప్రత్యేక కోర్టుల ఏర్పాటు చేయవలసి ఉంది. కోర్టులు పని చేసే వేళలు,పనిగంటలు నిర్ణయించాలి. కోర్టుల సెలవులపై సమీక్ష జరపాలి. చిన్నచిన్న నేరాలకు పాల్పడిన అభాగ్యులు విచారణ జాప్యంతో దీర్ఘకాలం శిక్షలు అనుభవిస్తున్నారు. ఇక మీదట అలా జరగకుండా చూడాలని మోడీ ప్రభుత్వం భావిస్తుంది. దీనికితోడు ఈ చట్టాల్లో డిజిటల్ ఎలక్ట్రానిక్ సాక్ష్యానికి 'ఆడియో, వీడియో'లకు కూడా వీలు కల్పించారు. నేరం ఎక్కడ జరిగినా పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్నా కేసులు రిజిష్టరు చేసుకోవచ్చు. ఎక్కడైనా జీరో ఎఫ్.ఐ.ఆర్‌దాఖలు చేయవచ్చు. ముఖ్యంగా ప్రజలే ఈ ఎఫ్.ఐ.ఆర్‌ను ఆన్‌లైన్‌లో కూడా దాఖలు చేసేందుకు అనుమతించడం వంటి వినూత్న ప్రతిపాదనలు ఈ చట్టాల్లో ఉన్నాయి. అంతేకాదు దర్యాప్తులో భాగంగా సోదాలు నిర్వహించవలసి వస్తే సాక్షాలు బలంగా పారదర్శకంగా ఉండేందుకు ఆ సోదాలను వీడియో రికార్డు చేస్తారు. ఒకవేళ నేరస్తులు దొరకున్నా లేదా తప్పించుకున్నా,విచారణ ప్రక్రియ ఆగదు.వారి ఆస్తులు జప్తు చేస్తారు. బ్యాంక్ లావాదేవీలు నిలిపివేస్తారు. మూడేళ్లలో న్యాయం అందించేందుకు నిబంధనలను విధించడం వంటివి న్యాయ వ్యవస్థ వేగంగా పని చేసేందుకు దోహదం చేస్తాయి. డిజిటల్ సాంకేతికత వల్ల కేసుల ఫైల్ ట్యాంపరింగ్ జరిగే అవకాశం ఉండదు. సాక్ష్యాలు నిర్ధారించడం సులభతరం అవుతుంది. లైంగిక హింసకు గురైనటువంటి ఒక స్త్రీ వాంగ్మూలాన్ని ఆమె నివాసంలోనే మహిళా మెజిస్ట్రేట్ రికార్డు చేయడమే గాక, ఆమె పేరు బయటపెట్టడాన్ని శిక్షార్హంగా చేశారు. మైనర్లపై లైంగికదాడులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షిస్తారు. మరణశిక్షలు విధించవచ్చు. మూడు సంవత్సరాల కంటే తక్కువ శిక్షపడే నేరాలకు పాల్పడిన వారిని డియస్పిస్థాయి అధికారి అనుమతి లేకుండా అరెస్టు చేయడానికి ఇకపై అవకాశం ఉండదు.దీనివల్ల అభాగ్యులను ఇష్టానుసారం అరెస్ట్ చేయడానికి వీలు ఉండదు.అరెస్ట్ అయిన సమాచారాన్ని ఇకపై దాచిపెట్టకుండా సరైనటువంటి వ్యవస్థను ఏర్పాటుచేయవలసి ఉంటుంది. ప్రతిజిల్లాలో ప్రతి పోలీసుస్టేషన్‌లో అరెస్టుకు బాధ్యత వహించేందుకు, అరెస్టు అయిన వారి వివరాలను వారి కుటుంబ సభ్యులకు తెలియచేసేందు కు ప్రభుత్వాలు ఒక అధికారాని నియమించాల్సి ఉంటుంది. ఏ బాధితుడికైనా దర్యాప్తు ప్రగతిని 90రోజుల్లోపు చెప్పాల్సిన బాధ్యత పోలీసులపై ఉంటుంది.ఒక కేసులో దర్యాప్తు 140 రోజుల్లోపూర్తిచేసి, చార్జిషీటును 90రోజుల్లోపు దాఖలు చేయవలసి ఉంటుంది.న్యాయాధికారులు చార్జిషీట్ దాఖలైన వెంటనే 60 రోజుల్లో కోర్టు ఆరోపణలను నిర్ధారించి,విచారణ జరిపి 30 రోజుల్లో తీర్పును వెలువరించాల్సి ఉంటుంది.ఏడురోజుల్లో తీర్పు కాపీని ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాల్సిఉంటుంది. తమ గరిష్ట శిక్షలో సగానికిపైగా శిక్ష అనుభవించినా విచారణలో ఉన్న ఖైదీలకు ఎవరి ప్రమేయం లేకుండానే బెయిలు లభిస్తుంది.ఇక తరచూ వాయిదాలు కోరకుండా వాయిదాల సంఖ్య పరిమితంచేశారు. వేరే కోర్టులో విచారణ ఉన్నదని వాయిదా కోరి, కేసును ఆలస్యం చేయడానికి ఇకమీదట వీలుండదు. సాక్షుల భద్రతకు కూడా కొత్తచట్టాల్లో కట్టు దిట్టమైన ఏర్పాటు చేశారు.ఎఫ్.ఐ.ఆర్. ఛార్జిషీట్ నుంచి కోర్టు తీర్పులవరకు అన్నీ ఇక డిజిటల్ రూపంలోనే డాక్యు మెంట్లు ఉంటాయి. వాద, ప్రతివాదాల వివరాలు పొందేందుకు ఇరు పక్షాలకూ వీలుకల్పించారు.ఈ కొత్త చట్టాలను పార్లమెంట్ సెలెక్ట్‌కమిటీ పరిశీలించి అభ్యుదయలక్షణాలు తీసుకురావడంలో మేధావులు,న్యాయ నిపుణులు, సామాజిక,ఆర్థిక,శాస్త్రవేత్తల సలహాలు కోరవచ్చు.ఈ నూతన చట్టాలతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలని ఆశిద్దాం.ఈనూతన చట్టాల్లో ప్రజలు స్వాగతించవలసిన అనేక అంశాలు ఇమిడి ఉన్నాయి. ●

# సమష్టి కృషే భక్తుల భద్రతకు భరోసా!

కైలాసాని శివప్రసాద్

తిరుమల నడకదారిలో గత శుక్రవారం ఆరేళ్ల చిన్నారిని చిరుత బలి తీసుకోవడం బాధాకరం. జూన్ 23వ తేదీన అయిదు సంవత్సరాల బాలుడు చిరుత దాడిలో గాయపడ్డాడు. వరుస ఘటనలతో కాలిబాటన శ్రీవారి దర్శనానికి భక్తులు బెంబేలెత్తుతున్నారు. భక్తులలో నెలకొన్న భయాందోళనలు తొలగించి వారిలో ధైర్యం నింపవలసిన బాధ్యత ఆలయ అధికారులపై ఉంది. అందులో భాగంగా టిటిడి పాలకమండలి నూతన అధ్యక్షులు టిటిడి అధికారులు, ఫారెస్ట్ అధికారులు, పోలీసు అధికారులతో సమావేశమై అనేక కీలక నిర్ణయాలు తీసుకోవడం గమనార్హం. కాలినడకన తిరుమలకు వెళ్లే ప్రతి భక్తునికి చేతికర్ర ఇవ్వడం, అలిపిరి నుండి తిరుమల వరకు వన్యప్రాణుల కదలికలు గుర్తించేందుకు అయిదు వందల కెమెరా ట్రూప్స్, డ్రోన్లు ఏర్పాటు, కీలక ప్రాంతాల్లో ఇరువైపులా ముప్పై అడుగుల వరకు ఫోకస్ లైట్ల ఏర్పాటు, అలిపిరి, గాలిగోపురం, ఏడవ మైలురాయి వంద సూచికలు, లఘుచిత్రాలు ప్రదర్శించి స్వీయ రక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి భక్తులకు తెలియచేయడం, పన్నెండు సంవత్సరాల లోపు పిల్లలను ఉదయం అయిదు గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటలలోపు మాత్రమే నడక దారిలో శేషాచలవాసుని దర్శనానికి అనుమతించడం, ఉదయం ఆరుగంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు మాత్రమే ఘాట్ రోడ్డులో ద్విచక్ర వాహనాలను అనుమతించడం, జంతువుల సంచార పర్యవేక్షణ కొరకు వైల్డ్ లైఫ్ ఔట్ పోస్టు ఏర్పాటు చేసి దానిలో 24 గంటలు వైద్యులను అందుబాటులో ఉంచడం, తర్ఫీదు పొందిన ఫారెస్ట్ సిబ్బందిని అడుగడుగునా భక్తుల భద్రత కొరకు నియమించడం, నడక మార్గంలో వ్యర్థ పదార్థాలను వేసే హోటళ్ల, దుకాణాదారుల యాజమానులపై కఠిన చర్యలు తీసుకోవడం వంటివి ముఖ్యమైనవి. అదే విధంగా భూదేవి కాంప్లెక్స్‌లో దివ్యదర్శనం టోకెన్లు తీసుకున్న వారిని ఇతర మార్గాలలో కూడా వెళ్లేందుకు టిటిడి అనుమతిని ఇచ్చింది. నడక దారిలో గుంపులు గుంపులుగా వెళ్లమని, సాధు జంతువులకు ఆహార పదార్థాలు పెట్టవద్దని భక్తులకు టిటిడి సూచించింది. కేంద్ర అటవీశాఖాధికారుల సూచనలకు అనుగుణం



గా నడక మార్గంలో కంచె ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవాలని టిటిడి నిర్ణయించింది. నడక దారిలో కంచె ఏర్పాటు చేయమని దశాబ్దాల తరబడి భక్తులు ప్రభుత్వాన్ని టిటిడి అధికారులను కోరుతున్నారు. ఆ ప్రదేశంలో కంచె నిర్మించాలంటే కేంద్ర అటవీ శాఖ ఉన్నతాధికారుల అనుమతి తప్పనిసరి. భక్తుల భద్రతకు టిటిడి ఎంత ప్రాముఖ్యత ఇస్తుందో! అటవీ శాఖ వారు కూడా వన్యప్రాణుల ప్రాణాలు, భద్రతకుఅంతే ప్రాముఖ్యత ఇస్తారు. ఈ పరిణామం వల్లే టిటిడి అధికారులు, అటవీశాఖ అధికారులమధ్య సమన్వయం లోపించిందనే వార్తలు చాలా కాలంగా ప్రజలలో బలంగా ఉన్నాయి. పర్యవసానంగా భక్తుల భద్రతను గాలికి వదిలేశారనే అపవాదు టిటిడి, ఫారెస్ట్ అధికారులు మూటగట్టుకోవడం శోచనీయం. అటవీశాఖ సంపద, వన్యప్రాణుల భద్రత విషయంలో అటవీశాఖ నియమాలు చాలా కఠినమైనవి అనడంలో ఎటువంటి సందేహంలేదు. సుమారు పదిహేను వందల సంవత్సరాల క్రితం తిరుమలలో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది హిందువుల ఆధ్యాత్మిక మనోభావాలకు నిలువుటద్దం అనడంలో ఎటువంటి సందేహంలేదు. ప్రతిరోజు ఎనభై వేల నుంచి ఒక లక్ష వరకు భక్తులు ఆపదమొక్కుల వాని దర్శన భాగ్యం కొరకు తిరుమలకు వస్తూ ఉంటారు. వారిలో ఇరవైవేలనుంచి ముప్పైవేల వరకు అలిపిరి నడక మార్గంలో వస్తూ ఉండడం గమనార్హం. అదేవిధంగా గతంలో కూడా అటవీ ప్రాంతం దాటి జనావాసాలైన తిరుపతిలోని రుయా ఆస్పత్రి, స్విమ్స్,పద్మావతీ ఆస్పత్రి ప్రాంగణాలలో చిరుత సంచరించి కలకలం సృష్టించింది. ఈ పరిణామాలు అన్నీ అటవీశాఖ పనితీరుపై ప్రజలలో తీవ్ర అసంతృప్తిని కలిగేటట్లు చేస్తున్నాయి. కనుక అటవీశాఖాధికారులు ఇప్పటికైనా మేల్కొని భక్తులు, ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించే చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టి భక్తులు,ప్రజలలో నెలకొన్న భయాందోళనలు తొలగించాలి. అదే సమయంలో అటవీశాఖకు అన్నివిధాలా సహకారం అందించాల్సిన బాధ్యత ఆర్థికంగా,అన్ని విధాలుగా బలీయమైన స్థితిలోఉన్న టిటిడిపై కూడా ఉందనేది నిర్వివాదాంశం. అదేవిధంగా భక్తులు కూడా చిన్నపాటి స్వీయ జాగ్రత్తలతో నడక మార్గంలో క్రూరమృగాల వలన ఎదురయ్యే ప్రమాదాల నుంచి పూర్తిగా బయటపడవచ్చు. భక్తులు ప్రతిఒక్కరూ భయాన్ని వదలి సంబంధిత అధికారుల సూచనలు తూచతప్పక పాటిస్తూ భద్రతా సిబ్బందికి సహకరించినప్పుడే అది సాధ్యమవుతుంది. టిటిడి అధికారులు, ఫారెస్ట్ అధికారులు, పోలీసు అధికారులు, ప్రజలు సమన్వయంతో వ్యవహరించినప్పుడే భక్తుల భద్రతకు భరోసా ఏర్పడుతుందని ఈ పరిణామాలు తేటతెల్లం చేస్తున్నాయి. ●

# ఆర్థికవ్యవస్థపై వినియోగ ధరల సూచి ప్రభావం

జి.కిషోర్‌కుమార్

నిర్ణీత ప్రాంతాలలో నిర్దిష్ట జన సమూహం వినియోగించే వస్తుసేవల రిటైల్ ధరలలో ఎప్పటికప్పుడు జరుగుతున్న మార్పులకు కొలమానంగా వినియోగించే ధరల సూచీ కన్జ్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (సిపిఐ). అనేది నిర్ణీత సమయంలో నిర్దేశిత ప్రాంతాలలో ప్రజలు వినియోగించే వివిధ వస్తుసేవల ధరలలో వచ్చే మార్పులను నిర్ధారించే ప్రామాణికంగా పరిగణించినప్పుడు క్షేత్రస్థాయి మార్కెట్‌లో వస్తు సేవల వాస్తవ ధరల ప్రభావం ఈ ప్రక్రియలో ప్రతిబింబించడం లేదనేది గమనార్హం. ద్రవ్యోల్బణ గణనకు, వినియోగదారుల ధరల సూచి (సిపిఐ) సహకారిగా ఉంటూ సగటు మనిషికి ధరల పెరుగుదల తీరుతెన్నులను తెలియచేసే ప్రధాన కొలమానంగా నిలిచి ప్రజల జీవన వ్యయాన్ని నిర్ధారించవలసిన ఈ సూచి దీనికి భిన్నంగా నియంత్రణా సంస్థలు నిర్దేశించిన పరిమితులకు లోబడి నివేదికలను విడుదల చేయడంతో ప్రభుత్వ ద్రవ్యోల్బణ గణాంకాలకు, ఆకాశాన్ని తాకుతున్న వస్తూత్పత్తుల వాస్తవ ధరలకు సారూప్యత ఉండడం లేదు. రిజర్వ్‌బ్యాంకు ద్రవ్య పరపతి విధాన సమీక్షలకు కన్జ్యూమర్ ప్రైస్ ఇండెక్స్ కీలక భూమి పోషించటం తోపాటుగా, ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయాలన్న రిజర్వ్‌బ్యాంకు ప్రాథమిక లక్ష్యానికి సిపిఐ గణాంకాలు అత్యంత ఉపయుక్తం. ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణం స్థాయిని బట్టి రిజర్వ్‌బ్యాంకు మానిటరీ పాలసీ, రెపోరేటు వంటి అంశాల మీద నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. కన్జ్యూమర్ ప్రైస్ ఇండెక్స్ లెక్కింపు ప్రక్రియ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి ప్రభుత్వం, నియంత్రణా సంస్థలు తీసుకునే నిర్ణయాలను ప్రభావితం చేస్తుంది. ఆర్థిక వ్యవస్థలో పొంచివున్న సవాళ్లను, సంక్షోభ ప్రభావాన్ని ఎదుర్కోవాలంటే ఉన్నత ప్రమాణాలతో కూడిన సమాచారం, డేటాలో ఖచ్చితత్వం అనివార్యం. వస్తుసేవల విలువ, గణన, వివిధ బాస్కెట్‌లుగా పరిగణించడంతోపాటుగా బాస్కెట్‌లో ఉన్న ప్రతి ఐటమ్‌కు వినియోగదారుల అభిరుచులలో మార్పులకనుగుణంగా, వాటిని ఉపయోగించే తీరునుబట్టి వెయిటేజ్ ఇవ్వడం జరుగుతుంది. విద్య, కమ్యూనికేషన్, రవాణా, వినోదం, దుస్తు లు, ఆహారం, పానీయాలు, గృహ, వైద్య సౌకర్యాలు వంటి వివిధ కేటగిరిలుగా విభజించి వినియోగదారుల ధరల సూచీని గణనచేస్తారు. వివిధ గ్రూపులు, సబ్ గ్రూపుల కూర్పుతో వెయి టేజిపరంగా చూసినప్పుడు ఆహారం, పానీయాలకు 45.86 శాతం, పాన్ టొబాకో ఉత్పత్తులు2.38 శాతం, దుస్తులు, పాద రక్షలు 6.53 శాతం, హౌసింగ్ 10.07 శాతం,ఇంధనం,విద్యుత్ 6.84 శాతం ఇతరాలు 28.32 శాతంగా కన్జ్యూమర్ ప్రైజ్ ఇండెక్స్ నిర్మాణం ఇమిడి ఉంది. నిత్యావసారాలైన బియ్యం కిలో రూ.60కి చేరి 26 కిలోల బస్తా రూ. 1550 మేరకు, కందిపప్పు వంటివి అతిస్వల్ప కాలంలోనే కిలో 100 నుంచి 150కి, వెల్లుల్లి 80 నుంచి 170కి, అల్లం 80 నుంచి 200 రూపాయల స్థాయికి చేరి, సామాన్యుడికి కొనుగోలు శక్తిని హరించివేస్తున్నాయి. మరొక పక్క గతంలో వాడిన విద్యుత్‌కు కూడా సర్దుబాటు ఛార్జీల పేరు తో అదనపు భారాలు, నియంత్రణ లేని పాఠశాలల ఫీజులు వంటి భారాలు, సామాన్యుడికి అందు బాటులో లేని కార్పొరేట్ వైద్యం, ప్రజల జీవన ప్రమాణస్థాయిని దిగజారుస్తున్నాయి. వాస్తవ ధరల భారాల తీరుకు భిన్నంగా కన్జ్యూమర్ ప్రైస్ ఇండెక్స్ కూర్పులో అంశాలుగా ఇమిడివున్న వెజి టబుల్స్ 6.04 శాతం, వంటనూనె లు 3.56 శాతం, ఫ్రూట్స్ 2.89 శాతం, రవాణా, కమ్యూనికే షన్ 8.59 శాతం విద్య, 4.46 శాతంగా మాత్రమే వెయిటేజ్ ఇవ్వడం అంతరాలకు అద్దం పడుతుంది. కన్జ్యూమర్ ప్రైస్‌ఇండెక్స్ బాస్కెట్ పరిమాణంలోని అంశాలకు సంబంధించి గ్రామీణ ప్రాం తాల నుండి 448ఐటమ్స్, పట్టణ ప్రాంతాల నుండి 460 ఐటమ్స్ ప్రాతిపదికగా సర్వేను నిర్వహిస్తారు. రిటైలర్స్, సర్వీస్ ప్రొవైడర్స్, ప్రభుత్వ విభాగాల వంటి వివిధ మూలాల నుంచి స్టాటిస్టికల్ ఏజెన్సీలు ఈ సమా చారాన్ని రాబడతాయి. అయితే బాస్కెట్‌లోని వస్తువులకు ఇచ్చే వెయిటేజ వినియోగదారుల అభిరుచులు, ఖర్చుల తీరుతెన్నులలో వచ్చే మార్పుల ఆధారంగా సర్వే ప్రామాణికంగా నిర్ణయించ బడుతుంది. దేశంలోని 1114 పట్టణ, 1181 గ్రామీణ ప్రాంతాల మార్కెట్ల నుంచి వివరాలను నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ నెలవారీ ప్రాతిపదికన సమాచారం సేకరిస్తుంది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధ నేపథ్యంలో వంటనూనెల దిగుమతుల ప్రభావంతో ఏర్పడిన ధరల పెరుగుదల పరిస్థితులు, ఇటీవల కాలంలో సంభవించిన తీవ్ర వరదలు, వానల వలన కూరగాయలు, పండ్ల సరఫరాలో కొరత వల్ల ఏర్పడిన ధరల పెరుగుదల వంటి వాస్తవ పరిస్థితుల నేపథ్యాన్ని వినియోగదారుల సూచీ విస్మరిస్తోంది. ప్రపంచీకరణ పేరుతో అంతర్జాతీయంగా మార్కెట్లు అనుసంధానమైన నేపథ్యం లో వివిధ వస్తూత్పత్తులు డిమాండ్- సప్లయ్ సూత్రీకరణలకు భిన్నంగా, వ్యవసాయ సరుకులను ఫూచర్, ఫార్వార్డ్ ట్రేడింగ్‌లకు అనుమతించడం వలన స్పెక్యులేషన్ వ్యాపార ప్రక్రియ ద్వారా పెరుగుతున్న ధరలు జన బాహుళ్యంలోపై ప్రభావాన్ని చూపుతున్నాయి. ఆర్థిక వ్యవస్థలో మార్పులను అంచనా వేసి వ్యాపార వ్యూహాలకు, రిజర్వ్‌బ్యాంకు ద్రవ్యపరపతి విధాన నిర్ణయ ప్రామాణికతకు, ఉద్యోగుల, పెన్షనర్ల కరవు భత్యం గణనకు కన్జ్యూమర్ ప్రైస్ ఇండెక్స్ కొలమానం. ఈ నేపథ్యంలో కన్జ్యూమర్ ప్రైస్ ఇండెక్స్ రూపకల్పనలో లోపభూయిష్టత కారణంగానే పెరుగుతున్న ధరల కనుగుణంగా కరవుభత్యం పెరగకపోవడానికి కారణమని వేతన జీవులు పెన్షనర్ల ప్రధాన ఆరోపణ. ఈనేపథ్యంలో అంతర్జాతీయంగా ప్రమాణాలకు అనుగుణంగా కన్జ్యూమర్ ప్రైస్ ఇండెక్స్ బేస్ ఇయర్‌ను పది సంవత్సరాలకొకసారి మార్పుచేయడం, సాంకేతికత, టెక్నాలజీలో వస్తున్న మార్పులను అంచనా వేయడం, మారుతున్న జన బాహుళ్యం ప్రాముఖ్యతలు, అభిరుచులకు అనుగుణంగా పరిస్థితులను అధ్యయనం చేయడం, భారంగా మారిన విద్య, వైద్యం, చమురు, విద్యుత్, నిత్యావసర వస్తువుల ధరలను ఖచ్చితత్వంతో కూర్పు చేయడంతోపాటు వినియోగదారుల ధరల సూచీ ప్రజల జీవన ప్రమాణస్థాయి, కొనుగోలు శక్తి ప్రతిబింబించేలా ప్రాధాన్యతలతో రూపొందించడం అనివార్యం. ●

# మందారంలో జుట్టు విటమిన్లు



మందారంలో ఉండే విటమిన్లు జుట్టు రాలడాన్ని తగ్గించడమే కాకుండా కుదుళ్ల దృఢంగానూ మారుస్తాయి. మరి ఇందుకోసం ఏం చేయాలంటే..

**మందారపూల నూనె :** పది చొప్పున మందార ఆకులు, పువ్వులను తీసుకుని మిక్సీలో మెత్తగా రుబ్బి కప్పు నూనెలో వేసి మరిగించాలి. ఆపై అది సగం అయ్యాక చలారనిచ్చి ఒక గాజు సీసాలోకి తీసుకోండి. దీన్ని వారానికోసారైనా కుదుళ్ల నుంచి మొదళ్ల వరకూ పట్టించి అరగంట ఆగి గాఢత తక్కువ ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరి.

**పెరుగు-మందార ప్యాక్ :** నాలుగు చొప్పున మందార పూలను, ఆకులను తీసుకుని మెత్తగా రుబ్బుకోవాలి. ఈ మిశ్రమానికి నాలుగు టీ స్పూన్‌ల పెరుగు కలిపి మాడు నుంచి చివర్ల వరకూ ప్యాక్ వేసుకోవాలి. దీన్ని ఓ గంట ఉంచి గోరువెచ్చని నీటితో తలస్నానం చేస్తే సరి. జుట్టు నిగనిగలాడుతూ కనిపిస్తుంది.

**మెంతితో...** చుండ్రుని నివారించడానికి ఇది చక్కగా ఉపయోగపడుతుంది. ఒక స్పూన్ మెంతులు గుప్పెడు మందారాకులు తీసుకుని మిక్సీ పట్టి, కప్పు పెరుగులో దీన్ని కలిపి కుదుళ్లకు పట్టించి ఆరనివ్వాలి. ఆపై అరగంటాగి తలస్నానం చేస్తే సరి. చుండ్రు తగ్గుతుంది.

**గోరింటాకు వేసి :** ఇది జుట్టు రాలడాన్ని నియంత్రిస్తుంది. గుప్పెడు గోరింటాకు, నాలుగు మందార ఆకులు, పువ్వులు తీసుకుని పేస్ట్‌లా చేసుకోవాలి. ఇందులో కొద్దిగా నిమ్మరసం పిండాలి. దీన్ని మొదళ్ల నుంచి కుదుళ్ల వరకూ పట్టించి గంటసేపు ఆరనివ్వాలి. సాంద్రత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే కురులు పట్టు కుచ్చులా నిగనిగలాడతాయి.

**కొబ్బరిపాలు కలిపి :** కప్పు కొబ్బరి పాలల్లో రెండు స్పూన్ల పెరుగు, మందార పువ్వుల పేస్ట్. నాలుగు స్పూన్ల కలబంద గుజ్జును కలపాలి. ఈ మిశ్రమాన్ని మాడుకు పట్టించి అరగంట ఆగి తలస్నానం చేస్తే జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. ఇలా వారానికి రెండుసార్ల చొప్పున చేస్తే చక్కని ఫలితం ఉంటుంది.

**ఉసిరి-మందార ప్యాక్ :** ఉసిరిలో ఉండే సి విటమిన్ జుట్టుని ఆరోగ్యంగా ఉంచుతుంది. పావు కప్పు ఉసిరిపొడికి, ఆరుటేబుల్ స్పూన్‌ల మందారపొడి, అరకప్పు పెరుగు, రెండు స్పూన్ల పాలను కలిపి తలకు బాగా పట్టించాలి. ఆరాక గోరువెచ్చని నీటితో తలస్నానం చేస్తే సరిపోతుంది. నెలలో కనీసం నాలుగుసార్లైనా ఇలా చేయడం వల్ల జుట్టురాలే సమస్యను నియంత్రించవచ్చు. ❑

# దేశంలో తొలి మహిళా డిజైన్ చీఫ్..



**ప్రకృతి అందాలు.. శిల్పి సృజనాత్మకత.. చిరుత చురుకుదనం.. ఇవీ రామకృప అనంతన్‌కు స్ఫూర్తి. అలాగని ఆవిడ శిల్పో, చిత్రకారిణోకాదు.. వాహనాల డిజైనర్ ! దేశంలో తొలి మహిళా డిజైన్ చీఫ్ ఆవిడ! యువతకు కట్టిపడేసిన మహీంద్ర థార్, ఎక్స్‌యూవీ 700 ఆమె సృజనాత్మకతకు ప్రతిరూపాలే! ఆటోమొబైల్ రంగానికీ, ప్రకృతికీ సంబంధమేంటని సందేహమా? ఆవిడ మాటల్లోనే తెలుసుకుందాం..**

ట్రె క్కింగ్, పురాతన కట్టడాల సందర్శన, ఆలయాల్లో శిల్పకళను పరిశీలించడం నా అభిరుచులు. చిన్నప్పట్నుంచీ ఏటా ఏదోక ప్రాంతాన్ని చుట్టిరావడం అలవాటు. మాది తమిళనాడులోని మధురై. అక్కడి మీనాక్షి అమ్మవారి ఆలయం ఎన్నిసార్లు చూసినా నాకు కొత్తగానే తోస్తుంది. వెయ్యికాళ్ల మండపంలో ప్రతి స్తంభమూ ఓ కళాఖండమే. వేల ఏళ్లనాటి ఆ రాతి శిల్పాల్లో వస్త్రాలు, ఆభరణాలు చెక్కిన విధానం ఆశ్చర్యపరుస్తుంది. ట్రెక్కింగ్ చేసేటప్పుడు ప్రకృతి వర్ణాలు, వన్యమృగాలను పరిశీలించడం నా ఇష్టమైన వ్యాపకం. వీటన్నింటినీ కారు డిజైనింగ్‌లో ఉపయోగిస్తుంటా.

ఆటోమొబైల్ రంగంలో అడుగు పెట్టాలనేది చిన్నప్పటి కల. బిట్స్-పిలానీ నుంచి మెకానికల్ ఇంజినీరింగ్, ఐడిసి స్కూల్ ఆఫ్ డిజైన్, ఐఐటి-ముంబయి నుంచి డిజైనింగ్ కోర్సులు చేశా. 1997లో మహీంద్రా అండ్ మహీంద్రాలో చేరి.. బొలెరో, స్కార్పియో వంటి కార్లకు ఇంటీరియర్ డిజైనింగ్ చేశా. కారు ప్రయాణానికి సౌకర్యవంతంగా ఉండాలి. చూడగానే మనసు దోచేయాలి. అనేవి సూత్రాలుగా పెట్టుకున్నా.

**నూతన శకానికి...** ఆటోమొబైల్ డిజైనర్‌లో ఓ కళాకారుడు ఉండాలి. అప్పుడే అభిరుచి, సృజనాత్మకతలను మేళవించగలం, వినియోగదారుడిని ఆకట్టుకోగలమని నమ్ముతాన్నేను. అందుకే నింగిలో మారే రంగులే నేను డిజైన్ చేసే వాహనాల వర్ణాలవుతాయి. శిల్పి సృజనాత్మకత, చిరుత వేగం, చురుకైన దాని కళ్లు. వంటివన్నీ నా డిజైన్లలో ప్రతిఫలిస్తాయి. హెడ్‌లైట్లు, హ్యాండిల్స్, వెనుక టెయిల్ సహా అన్నింటికీ చిరుతను స్ఫూర్తిగా తీసుకుంటా. అవే నాకు ప్రత్యేకతను తెచ్చిపెట్టాయి. 2019 నుంచి రెండేళ్లపాటు మహీంద్రాలో చీఫ్ డిజైనర్‌గా సేవలం దించి, దేశంలోనే తొలి మహిళా డిజైన్ చీఫ్‌నయ్యా, 2021 బయటికొచ్చి సొంతంగా 'కక్స్ స్టూడియో' ప్రారంభించా. ఆటోమొబైల్ పరిశ్రమలో నూతన శకాన్ని ఆవిష్కరించాలన్నది నా లక్ష్యం. అందుకే మైక్రో మొబిలిటీ విధానంలో 'టీడబ్ల్యూఓ 2' వాహనాలను డిజైన్ చేశా. ఆటోమొబైల్ పరిశ్రమలోని వృథానే వీటికి ఆధారం. ప్రస్తుతం వీటిని అభివృద్ధి చేసే పనిలోఉన్నా. ఓలా ఎలక్ట్రిక్‌లో హెడ్ ఆఫ్ డిజైనర్‌గానూ చేస్తున్నా. నేను డిజైన్ చేస్తున్న ఎలక్ట్రిక్ కారు, బైకు త్వరలో మార్కెట్‌లోకి విడుదలవనున్నాయి. తాము తక్కువన్న భావనతో అమ్మాయిలు కొత్త ప్రయత్నానికి జంకుతారు. ఇంట్లో చూపే భేదభావమూ దానికి కారణమే! వాటిని పక్కనపెట్టి మీ ప్రత్యేకతను గుర్తించండి. ఆ దారిలో సవాళ్లెన్ని ఎదురైనా ధైర్యంగా సాగండి. ఏ అడ్డంకులూ మిమ్మల్ని ఆపలేవు.

**ఆ దారులే.. తెలిపాయి..** మొదటిసారి వాహనాన్ని డిజైన్ చేసే అవకాశం వచ్చినప్పుడు అద్భుతంగా చేసి, నిరూపించుకోవాలనుకున్నా. ఎన్నో ఆలోచనలు చేశా. మహీంద్రా సంస్థ కూడా యువత ఏం కోరుకుంటోందన్న దానిపై సర్వే నిర్వహించింది. అది తెలిసి, నేనూ భాగస్వామిని అవుతానన్నా. అందులో భాగంగానే పర్వత ప్రాంతాలకు ఎలాంటి వాహనాలు అనువైనవో ప్రయోగాత్మకంగా తెలుసుకోవాలనిపించింది. అక్కడి రోడ్డు మార్గాన్ని పరిశీలించడానికి మనాలి నుంచి శ్రీనగర్‌కు దాదాపు 15 గంటలు బజాజ్ అవెంజర్ బైకుపై ప్రయాణించా. ఆ అనుభవం అలాంటి ప్రాంతాల్లో ఏవిధమైన కారు అనువైనదో తెలుసుకునేలా చేసింది. అలా మొదలైన నా మొదటి ప్రాజెక్టుకు నాలుగేళ్ల పట్టింది. వందల డిజైన్లు, 20 మంది బృందంతో రాత్రనకా పగలనకా కష్టపడి 2011లో ఎక్స్‌యూవీ 500 డిజైన్ చేశా. మార్కెట్‌లో అదో హిట్ డిజైన్‌గా నిలిచింది. ఆ తర్వాత చేసిన మహీంద్ర బొలెరో నియో, ఎక్స్‌యూవీ 300, ఎక్స్‌యూవీ 700లకు మార్కెట్‌లో మంచి డిమాండ్ వచ్చింది 'థార్' విజయంతో గుర్తింపూ తెచ్చుకున్నా. ❑

# ముఖానికి కొత్త కాంతి !

ఐస్‌క్యూబ్స్ ముఖాన్ని మెరిపిస్తాయి. ఆ క్యూబ్‌కి కొన్ని పోషకాలను జోడిస్తే.. చర్మ ఆరోగ్యమూ మెరుగుపడుతుంది..

చిక్కని కాఫీ డికాక్షన్‌ను ఐస్‌క్యూబ్స్ ట్రేలో నింపి ఫ్రీజర్‌లో ఉంచి ప్రతిరోజు ఉదయం ఈ క్యూబ్‌తో ముఖాన్ని రుద్దాలి. ఆ తర్వాత మంచినీటితో కడిగితే రోజంతా ముఖం తాజాగా, కాంతిమంతంగా



కనిపిస్తుంది. అలాగే గుప్పెడు కీరదోస ముక్కలను మిక్సీలో వేసి గుజ్జుగా చేసుకోవాలి. దీనికి రెండు చెంచాల నిమ్మరసాన్ని కలిపి క్యూబ్స్‌లో నింపి ఫ్రీజర్‌లో ఉంచితే చాలు. ఉదయాన్నే దీంతో ముఖాన్ని రుద్దితే మచ్చలు దూరమవుతాయి. ముఖచర్మం పొడిపారకుండానూ ఉంటుంది.

**తులసిలో..** గుప్పెడు తులసి ఆకులను మెత్తని ముద్దగా చేసి, అందులో రెండు చెంచాల కలబంద గుజ్జు కలిపి ఐస్‌క్యూబ్స్ ట్రేలో నింపి ఫ్రీజర్‌లో ఉంచాలి. దీంతో రాత్రి నిద్రపోయే ముందు ముఖాన్ని రుద్దితే మచ్చలు దూరమవుతాయి. ఎండ వల్ల కమిలిన భాగమంతా శరీరఛాయలో కలిసి పోతుంది. ఇందులోని యాంటీబయాటిక్ గుణాలు మొటిమలు రాకుండా కాపాడతాయి. ❑

## చెలి చిట్కా

దుస్తులపై కుంకుమ మరకలు పడితే.. ఆ ప్రాంతాన్ని ముందుగా చల్లని నీటితో తడపండి. తర్వాత మొక్కజొన్న పిండితో రుద్ది కాసేపయ్యాక ఉతికేయండి. ❑

# బ్రెడ్ పిజా



**కావల సినవి :** బ్రెడ్ స్లైసులు - ఆరేడు, ఉప్పు కలపని వెన్న - రెండు చెంచాలు, ఉల్లిపాయ, టొమాటో, క్యాప్సికం- ఒక్కోటి చొప్పున, చీజ్ తురుము- అరకప్పు, టిమాటో కెచెప్ లేదా పిజా సాస్- పావుకప్పు, ఉప్పు, మిరియాలపొడి- తగినంత.

**తయారీ విధానం :** ముందుగా ఉల్లిపాయ, టొమాటో, క్యాప్సికంలను సన్నగా తరిగి పెట్టుకోవాలి. ఒక బ్రెడ్‌స్లైసు తీసుకుని కొద్దిగా వెన్నరాసి దానిపై టొమాటో కెచెప్ లేదా పిజా సాస్‌ని టాపింగ్‌లా రాయాలి. పైన తరగి పెట్టుకున్న కూరగాయ ముక్కలు పరిచి, కొద్దిగా ఉప్పు, మిరియాలపొడి చల్లాలి. దానిపైన తగినంత చీజ్‌ని పరవాలి. ఇలా మిగిలిన స్లైసులను కూడా చేసుకోఆలి. వీటన్నింటినీ ఓవెన్‌లో ఉంచి మూడు నాలుగు నిమిషాలు బేక్ చేస్తే సరిపోతుంది. పైన కావాలనుకుంటే మరికాస్త మిరియాలపొడి చట్టుకోవచ్చు. ఈ పిజాలు వేడివేడిగా తింటేనే ❑

# గాలి తగిలేలా..

తాజా పండ్లను తీసుకొచ్చి భోజనాల బల్లపై ఉంచుతాం. అవేమో రెండు రోజులకే అడుగునవి మెత్తబడుతుంటాయి. దుంపలు, ఉల్లి వంటివి ఒకే ట్రేలో సరిత్తే కుళ్లి పోతుంటాయి. ఇలా కాకూడదంటే గతంలోనే ఉట్టి విధానం సరైనదంటున్నారు ఇంటీరియల్ నిపుణులు.

అరటిపండ్లను ఫ్రిజ్‌లో ఉంచడానికి వీలుండదు. అలాగని వేరే పండ్లతో కలిపి ఉంచితే త్వరగా పాడవుతాయి. వీటి కోసంప్రత్యేకంగా హ్యాంగింగ్ రోప్స్ మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. అలమరలకు పక్కగా గోడలకు ఏర్పాటు చేయడానికి హుక్కులు కూడా జతగా వస్తున్నాయి. అలా తగిలించిన రోప్స్‌కు అరటిపండ్ల హస్తాన్ని వేలాడదీస్తే చాలు. త్వరగా పాడవకుండా ఎక్కువ



రోజులుండే అవకాశం ఉంటుంది. అలాగే యాపిల్, నారింజ వంటివాఇని ఫ్రిజ్‌లో ఉంచినప్పుడు ఎక్కువ చల్లదనానికి కొన్నిసార్లు మెత్తబడుతుంటాయి. కొన్నిసార్లు ఫ్రిజ్‌లో ఉంచి మర్చిపోతుంటాం. అటువంటప్పుడు పండ్లన్నీ వృథా అవుతాయి. అలాకాకుండా కంటికి ఎదురుగా కనిపిస్తే తాజాగా ఉన్నాయా లేదా ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవచ్చు. వీటికోసం ప్రస్తుతం మార్కెట్లో ఊయల్లా అనిపించేలా ఊలుతో చేసిన క్రోషెట్స్ వస్తున్నాయి. వీటికి రెండు వైపులా ఉన్న రింగులను గోడకున్న మేకులకు తగిలిస్తే చాలు పండ్లను సర్దడానికి వీలుగా ఉంటుంది. ఇందులో ప్రతి పండుకు గాలి తగులుతూ ఉంటుంది. దీంతో ఎక్కువరోజులు తాజాగా ఉంటాయి.

**కూరగాయలను..** ఉల్లిపాయలు, టొమాటో.. బంగాళ దుంప, కంద వంటివాటిని ట్రేలో ఒకదానిపై మరొకదాన్ని ఉంచినా త్వరగా మెత్తబడతాయి. చినుకులు పడుతున్న ఈ సమయంలో ఉల్లి పాయలు త్వరగా పాడయ్యే ప్రమాదమూ లేక పోలేదు. ఇటువంటివాటిని గాలి తగిలేలా భద్రపరచే క్రోషెట్స్ వస్తున్నాయి. బాస్కెట్, లేదా సీసా ఆకారంలో వస్తున్న వీటిలో విడివిడిగా దుంపలను సర్ది వంటింట్లో వేలాడదీస్తే చాలు. ఎక్కువ రోజులు పాడవకుండా ఉంటాయి. అంతేకాదు, ఈ క్రోషెట్‌ఖ్లు ఎకో ఫ్రెండ్లీగా అనిపిస్తూ వంటింటి అలంకరణలోనూ భాగమవుతాయి. ❑

# ఇంట్లోనే వ్యాయామం ..

**స్పాట్ జాగింగ్ ..** జాగింగ్ తెలుసు కదా! దాన్ని ఒకే ప్రదేశంలో నిల్చొని చేయడమన్న మాట. కాళ్లతోపాటు చేతులనీ కదపాలి. దీన్ని అరగంట చేస్తే 215 కేలరీలు కరుగుతాయట.

**యోగా..** దీంతో శరీరంతోపాటు మానసిక ఆరోగ్యం అదనం. శరీరమూ ఫ్లెక్సిబుల్‌గా తయారవుతుంది. పైగా ఇంట్లోనే చేయొచ్చు. ప్రాణాయామం, సూర్య నమస్కారాలను ప్రయత్నించండి. ఆరోగ్యం, రోజంతా ఉల్లాసం.

**స్ట్రెంత్ ట్రైనింగ్..** రెండు లీటర్ వాటర్ బాటిళ్లను నీటితో నింపేయండి.



రెండు చేతుల్లో వాటినిపైకి ఎత్తి ఉంచండి. కుర్చీలో కూర్చున్నట్లుగా ఉండి రెండు చేతులతో రెండు బాటిళ్లను కాళ్లపై పెట్టకుండా 30 సెకన్ల పాటు ఉండండి. ఇవీ ఎముకల్నీ దృఢపరిచేవే! రోజు మొత్తంలో ఎప్పుడు వీలు కుదిరినా చేస్తుంటే 200 కేలరీల వరకూ ఖర్చు అవుతాయట.

**ప్లాంక్ :** బోర్లా పడుకోవాలి. మోచేతులు, అరి కాళ్లను ఆధారంగా చేసుకొని శరీరం మొత్తాన్నీ పైకి లేపి ఉంచాలి. 30 సెకన్లు అలా ఉండటానికి ప్రయత్నించాలి. ఓ పది సెట్లు చేయాలి! రోజులు గడిచేకొద్దీ సమయాన్ని క్రమంగా పెంచుకుంటూ వెళితే సరి. 100 కేలరీలు కరుగుతాయి. అదనంగా పొట్ట వద్ద కొవ్వు కరుగుతుంది. వెన్నెముక గట్టి పడుతుంది.



**తాడాట :** ఎముకలకే కాదు.. గుండె ఆరోగ్యానికీ ఇది మేలంటారు నిపుణులు. పిరుదులు, నడుము దగ్గర పేరుకున్న కొవ్వునీ కరిగించేస్తుంది. 30 నిమిషాలు చేస్తే 280 కేలరీలు దూరం చేసుకో వచ్చు. ❑

# తడిసినా పాడవదు !



ఆరోగ్యంపై శ్రద్ధ, ఫ్యాషన్.. ఏదైతేనేం..స్మార్ట్ వాచ్‌లను ఎంచుకుంటున్న అమ్మాయిలే ఎక్కువ. అసలే వర్షాకాలం! ఏ క్షణంలో చినుకులు పలకరిస్తాయో తెలియదు. వర్షంలో పొరపాటున తీసి, బ్యాగులో పడేయడం మర్చిపోయామో పాడైనట్లే, అంతంత ధరలు పెట్టి కొన్న వస్తువు పాడైతే ఎవరికైనా బాధే కదా! అందుకే వచ్చాయీ వాచ్ ప్రొటెక్టివ్ కవర్లు టెంపర్డ్ గ్లాస్ ఉన్న ఈ చిన్న పెట్టెలాంటి పరికరాన్ని వాచ్‌కి అవరిస్తే చాలు. నీటి నుంచి గడియారానికి రక్షణ కవచంలా మారుతుంది. పొరపాటున తడిసినా ప్రమాదం ఉండదు. భిన్న రంగుల్లోనూ దొరుకుతున్నాయి. కావాలనిపిస్తే ఆన్‌లైన్ వేదికల్లో వెతికేయండి. ❑

# ఆంజనేయుడికి సిందూరం

ఆంజనేయుడికి చేసే అర్చనలో భాగంగా స్వామి విగ్రహ దేహానికి సిందూరం పూసే ఆచారం బాగా ప్రచారంలో ఉంది. సిందూరం ఆంజనేయుడికి ఎందుకు ప్రీతిపాత్రమనే విషయాన్ని రామాయణగాథ మనకు తెలియజేస్తుంది. రామరావణ సంగ్రామం జరుగుతున్నప్పుడు ఓ సందర్భంలో.. శ్రీరాముడు ఆంజనేయుడి భుజాలపై ఎక్కి యుద్ధం చేశాడు. ఆనాటి యుద్ధంలో రావణుడు సంధించిన బాణాలు ఆంజనేయుడికీ తగిలాయి. హనుమ ఒళ్లంతా రక్తసిక్తమైంది. అయినా ఏ మాత్రం చలించకుండా దృఢదీక్షతో నిలబడ్డాడు హనుమ. ఆ సమయంలో ఆంజనేయుడి దేహం 'పూచిన మోదుగచెట్టు వలె ఉంద'ని వాల్మీకి మహర్షి వర్ణించారు. తన స్వామికోసం రక్త మోడటం హనుమకు ఎంతో ఆనందాన్ని, సంతృప్తినీ కలిగించింది. అర్చనలో భాగంగా భక్తులు తనకు సిందూరం పూస్తే ఆనాటి సంఘటన తలపులోకి వచ్చి పవనసుతుడు ఎంతగానో ప్రసన్నుడు అవుతాడట. అందుకే ఆంజనేయునికి 'సిందూరం'పూసే 'ఆచారం' లోకంలో ప్రచారమైంది. అంతేకాదు, ఎర్రని రంగు పరాక్రమానికీ, పవిత్రతకూ, త్యాగానికి సంకేతం. ఈ గుణాల సమ్మేళనమే హనుమంతుడు. కనుక అర్చన చేసే సమయంలో సిందూరం పూసే విధానం వాడుకలోకి వచ్చింది.❑





ఆధ్యాత్మికం

# వర్షాకాలంలో పిల్లల జాగ్రత్తలు

చిరు జల్లులతో పాటు బోలెడు వ్యాధులను కూడా తనతో తీసుకొస్తుంది వర్షాకాలం. వాతావరణంల తేమ శాతం పెరగడం వల్ల బ్యాక్టీరియా, వైరస్‌లు ముప్పేట దాడి చేస్తాయి. మన సంగతి పక్కన పెడితే రోగనిరోధక శక్తి తక్కువగ ఉన్న పిల్లలపై వీటి ప్రభావం ఎక్కువగానే ఉంటుంది. వీటికి తోడు దోమలు, కలుషిత నీరు-ఆహారం పిల్లల ఆరోగ్యాన్ని మరింత ప్రమాదంలోకి నెడతాయి. మరోవైపు కరోనా కాచుక్కూర్చున్న ప్రస్తుత తరుణంలో పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు మరింత శ్రద్ధ వహించాలంటున్నారు వైద్యులు.

**పిల్లలను ఇలా కాపాడుకుందాం !**

వర్షాకాలంలో పిల్లల్లో తలెత్తే ఇలాంటి అనారోగ్యాల నుంచి వారిని కాపాడుకోవాలంటే తల్లులు కొన్ని ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు.

- పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరిగేలా పండ్లు, పాలు, గుడ్లు, నట్స్ ఎక్కువగా తినిపించాలి.
- కూరగాయలు, పండ్లను ఉప్పు నీటితో శుభ్రం చేసిన తర్వాతే పిల్లలకు అందించాలి.
- మసాలాలు, ప్రాసెస్డ్, ఫాస్ట్ ఫుడ్స్‌కు పిల్లలను దూరంగా ఉంచాలి. వీలైనంత వరకు ఇంట్లో తయారుచేసిన ఆహారనికే ప్రాధాన్యమివ్వాలి.
- భోజనానికి ముందు, వాష్‌రూంకు వెళ్లొచ్చిన తర్వాత పిల్లలు తమ చేతులు శుభ్రంగా కడుక్కునేలా జాగ్రత్త వహించాలి.
- ఫంగల్ ఇన్ఫెక్షన్లకు దూరంగా ఉండేందుకు వీలుగా పిల్లలు తడి దుస్తులు, చెప్పులు, సాక్స్‌లు ధరించకుండా చూడాలి.
- దోమ కాటు నుంచి రక్షణ పొందేందుకు వీలుగా ఫుల్ స్లీవ్స్ ఉన్న దుస్తులనే పిల్లలకు తొడగాలి.
- కూలర్లు, పూలకుండీలు, ఇంటి చుట్టుపక్కలు పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి.
- ఇంట్లోని చెత్తను ఏ రోజుకారోజు బయట పడేయాలి.
- తులసి, లావెండర్.. వంటి మొక్కలను ఇంటి ఆవరణలో పెంచుకుంటే దోమల బెడద నుంచి తప్పించుకోవచ్చు.
- ఆహార పదార్థాలు, తాగేనీటిపై దోమలు వాలకుండా మూతలు పెట్టాలి.
- వర్షాకాలంలో సీజనల్ అలర్జీలు సాధారణమే అయినప్పటికీ నిర్లక్ష్యం చేయకూడదు. ఇవి క్రమంగా డెంట్యూ, న్యుమోనియా వంటి వ్యాధులకు దారి తీసే ప్రమాదం ఉంది. కాబట్టి వెంటనే వైద్యులను సంప్రదించడం మేలు.
- కరోనా నుంచి రక్షణ పొందేందుకు మాస్క్ ధరించడం, భౌతిక దూరం పాటించడం వంటి జాగ్రత్తలను పిల్లలు పాటించేలా చేయాలి. ❑



# నిద్రతో ఒత్తిడి దూరం

**మానసిక ఒత్తిడిని జయించి.. ఉత్సాహంగా ఉండాలంటూ రోజూ చక్కగా నిద్రపోవాలని వైద్య నిపుణులు సలహా ఇస్తున్నారు.**

- రాత్రిపూట ఆలస్యంగా పడుకుని ఉదయాన పొద్దెక్కాక ఆలస్యంగా లేచేవారికన్నా.. రాత్రి త్వరగా పడుకుని తెల్లవారగానే లేచేవారు ఉత్సాహంగా పనులన్నీ పూర్తిచేసుకుంటారు.
- సరైన నిద్ర మనసును శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. అందువల్ల ఒత్తిడి దరిచేరదని వైద్యులు సూచిస్తున్నారు.
- ప్రతీరోజూ ఒకే సమయానికి నిద్రపోవడం, ఒకేసమయానికి నిద్రలేవడం అలవాటుచేసుకోవాలి. ఖచ్చితంగా 8 గంటలు నిద్రపోవాలి. దీంతో మానసిక,శారీరక సమస్యలు దరిచేరవంటున్నరు పరిశోధకులు. ❑

## 24న మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పశువుల సంత ప్రారంభం



**సంతనూతలపాడు ,ఆగస్టు 21,ప్రభాతవార్త**

సంతనూతలపాడులోని మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ప్రాంగణంలో ఈ నెల 24న ఉదయం 9 గంటలకు పశువుల సంత పున:ప్రారంభం కానున్నట్లు మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మారెళ్ల బంగారుబాబు తెలిపారు. సంతనూతలపాడులోని మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కరోనా కాలంలో పశువుల సంత ఈ ప్రాంగణంలో మూతపడినట్లు మార్కెట్ కమిటీ ఛైర్మన్ బంగారుబాబు పేర్కొన్నారు. దీనిపై ఎటువంటి రాజకీయ అపోహలు లేవన్నారు. 24న ప్రారంభమయ్యే పశువుల సంతను రైతులు సద్వినియోగ పరుచుకోవాలని ఛైర్మన్ కోరారు. మార్కెట్ కమిటీ వారిచే పశువుల సంతకు తగు సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఆయా రైతులు దీనిని సద్వినియోగపరుకోవాల్సిందిగా ఆయన కోరారు. 2022 -23 ఆర్థిక సంవత్సరానికి రూ.3 కోట్ల 50 లక్షలు మార్కెట్ కమిటీ టార్గెట్ ఉండగా రూ.4 కోట్ల 50 లక్షల మేరకు టార్గెట్ చెస్ రూపాన అధికమించినట్లు ఆయన వెల్లడించారు. ఈ ఏడాది 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.4 కోట్ల 52 లక్షలు టార్గెట్ ఉండగా నేటి వరకు కోటీ 32 లక్షలకు సంబంధించి శనగ,కంది,సుబాబుల్ ,జామాయిల్ పంటలకు సంబంధించి చెస్ వసూల్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది 29 శాతం చెస్ వసూలైనట్లు కమిటీ ఛైర్మన్ బంగారుబాబు వెల్లడించారు. మార్కెట్ కమిటీ అధికారులు ,సిబ్బంది బాగా పనిచేసి కమిటీ అభ్యున్నతికి పాటుపడాలని మార్కెట్ కమిటీ ఛైర్మన్ బంగారుబాబు కోరారు. ఈ సమావేశంలోమార్కెట్ కమిటీ కార్యదర్శి పి.దానమ్మ ,అసిస్టెంట్ సెక్రటరీ వి.రవిశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## తహశీల్దార్ సెలవుతో ఇబ్బందులు పడుతున్న

### విద్యార్థులు,మహిళలు ,రైతులు ,ప్రజలు



**సంతనూతలపాడు ,ఆగస్టు 21,ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండల తహశీల్దార్ ఎస్ఎల్ నారాయణరెడ్డి సెలవులో ఉండటం వలన ముఖ్యంగా ఆయా సర్టిఫికేట్లు నిమిత్తం విద్యార్థులు,మహిళలు ,రైతులు ,ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నెల 18 వ తేదీ నుండి ఆరోగ్యం సరిగా లేనందు వలన మూడు వారాల పాటు తహశీల్దార్ నారాయణరెడ్డి సెలవు పెట్టారు. అయితే అప్పటి నుండి నేటి వరకు సంతనూతలపాడు మండలానికి జిల్లా అధికారులు ఇంచార్జి తహశీల్దార్‌ను నియమించలేదు. ప్రజలు వివిధ సర్టిఫికెట్ల నిమిత్తం జాప్యం ఏర్పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి ఈ ఏడాది ఎస్సీ,ఎస్టీ ,బిసి ,మైనార్టీలకు అందించే రూ.18,500 లు పొందేందుకుగానూ ఆయా వర్గాల మహిళలు తమ గ్రామాలలోని సచివాలయాలలో వైయస్సార్ చేయూత పథకానికి ఇన్‌కమ్ క్యాస్ట్ సర్టిఫికెట్ నిమిత్తం ముమ్మరంగా దరఖాస్తులను దాఖలు చేయాలి.అయితే తహశీల్దార్ సెలవు వలన ఆ సర్టిఫికెట్లు పొందలేక ఆయా వర్గాల మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మండలానికి ఇంచార్జి తహశీల్దార్‌ను నియమించి ప్రజల ఇక్కట్లను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

## దెబ్బతిన్న రహదారికి టీడీపి ఆధ్వర్యంలో మరమ్మతులు



**సంతనూతలపాడు ,ఆగస్టు 21,ప్రభాతవార్త**



మండలంలోని పేర్నమిట్ట పరిధిలోని పాలకేంద్రం సమీపంలో గల ఇండస్ట్రీ ఎస్టేట్ మొదటి గేటు వద్ద రహదారి దెబ్బతిని వాహనదారులు తరుచూ ప్రమాదాలకు లోనౌతున్నారు. దీనిపై పేర్నమిట్ట టీడిపి నాయకులు పలు పర్యాయంలు మున్సిపల్ కమీషనర్‌కు తెలియజేసినను నేటి వరకు లభించలేదని పలువురు వాపోయారు. ముఖ్యంగా అధికారులు ,అధికారపక్షనేతలు పాలకేంద్రం వద్ద గల దెబ్బతిన్న రహదారికి నేటి వరకు మరమ్మతులు చేయకపోవడంపై పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సోమవారం పేర్నమిట్ట టీడీపి నాయకులు ,పేర్నమిట్ట ఉపసర్పంచ్ కరిచేటి శ్రీనివాసరావు సౌజన్యంతో దెబ్బతిన్న రహదారికి సోమవారం మరమ్మతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పేర్నమిట్ట మాజీ ఉపసర్పంచ్ కరిచేటి శ్రీనివాసరావు టీడీపి నాయకులు తుళ్లూరి బాబూరావు ,నూకతోటి శ్రీను,ఎన్.మణి,దాసరి కోటి, ఎస్.కార్తీక్,కె.అశోక్ తదితరులు పాల్గొన్నారు. దెబ్బతిన్న రహదారి మరమ్మతులకు పూనుకున్న టీడీపి నేత కరిచేటి శ్రీనివాసరావును పలువురు ఈ సందర్భంగా అభినందించారు.

# భూ కబ్జాలకు పాల్పడితే ఉపేక్షించను

### – ఎమ్మెల్యే బాలినేని హెచ్చరిక





**ఒంగోలు – ప్రభాతవార్త**

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదని మాజీ మంత్రి ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. సోమవారం ఒంగోలులోని వారి స్వగృహంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. 30 మంది లబ్దిదారులకు రూ.47 లక్షలు చెక్కులను ఎమె ్మల్యే బాలినేని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలినేని మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేదల పక్షాన నిలబడి సంక్షేమ పాలన అందిస్తున్నారని పునరుద్ఘాటించారు. విద్య,వైద్యకు ప్రధానపీట వేశారని పేరొన్నారు. పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి పేదలకు సహాయం చేస్తున్నారని కొనియాడారు. నేడు సహాయనిధి చెక్కులు అందుకున్న లబ్దిదారులకు అందరు బాగుండాలని ఎమ్మెల్యే ఆకాంక్షిఆచరు.

### ఎంతటి వారైన ఉపేక్షించం

ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు శ్రీగిరి ప్రాంతంలో భూకబ్జాపై ఎమ్మెల్యే బాలినేని ప్రశ్నించారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు తన దృష్టికి వచ్చిందని చెప్పారు. వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేశామని ప్రభుత్వ స్థలంలో వెంటనే బోర్డు పెట్టి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. తమ పార్టీ వారెనా ఉపేక్షించేది లేదని ఖరాఖండిగా చెప్పారు. ఎంతటి వారైనా సహించనన్నారు.

## డిప్యూటి సియంను కలిసిన వైకాపా నేతలు



**పామూరు, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన పామూరు పట్టణంలోని ఇరువురు రోడ్డులో గల ముస్లింషాదీ మహల్ రెండవ అంతస్తుకు అవసరమైన 50 లక్షల నిధులు గురించి డిప్యూటీ సిఎం మైనారిటి మంత్రి అంజాద్ భాషను జిల్లా వైకాపా ప్రధానకార్యదర్శి గంసాని హుస్సేన్‌రెడ్డి, మండల గృహసారథులు కన్వీనర్ ఖాదర్‌బాషా, వైకాపా పట్టణ అధ్యక్షులు చాంద్‌బాషాలు కడపలోని మంత్రి నివాసంలో వినతిపత్రం అందజేశారు.

## ఘనంగా డాక్టర్ జయప్రకాష్ సాయి జన్మదిన వేడుకలు



**పామూరు, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛఆంధ్రకార్పొరేషన్ అడ్వైజర్ డాక్టర్ జయప్రకాశ్ సాయి జన్మదిన వేడుకలు హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్, ఒరిస్ బంజారా హోటల్లో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ జయ ప్రకాశ్‌సాయికి అత్యంత సన్నిహితులు కనిగిరి మాజీ ఏఎంసి ఛైర్మన్ దారపనేని చంద్రశేఖర్ జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో రాజేశ్వర్ రెడ్డి, శివప్రకాష్‌బన్సాల్, సతీష్ ఇతరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## నారాయణస్వామిని దర్శించుకున్న దారపనేని

**పామూరు, ప్రభాతవార్త**



జిల్లాలో ప్రసిద్ధిచెందిన శ్రీశ్రీశ్రీ మిట్టపాలెం నారాయణస్వామి వారిని శ్రావణమాసం, గరుడపంచమి, నాగపంచమి సందర్భంగా కనిగిరి మాజీ ఏఎంసిఛైర్మన్ దారపనేని చంద్రశేఖర్ దేవస్థానంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఉభయతెలుగు రాష్ట్రాల నుండి భక్తులు స్వామివారి దర్శనార్థం వస్తారని, మహాశివరాత్రి పర్వదినం రోజున భక్తులు దేశం నలుమూలలు నుండి వచ్చి మొక్కులు తీసుకుంటారని దారపనేని తెలిపారు. అనంతరం దేవస్థానం ఛైర్మన్ కొమ్మినేని చిన ఆదినారాయణ దారపనేనికి స్వామివారి పట్టువస్త్రం బహుకరించి తీర్థప్రసాదాలు అందజేశారు. సుబ్బారాయుడు, సిద్దార్ధ్, వెంకట్రావ్‌లు స్వామిని దర్శించుకున్నవారిలో ఉన్నారు.

## భూకబ్జాపై స్పందనలో ఫిర్యాదు

**ఒంగోలు టౌన్, ఆగస్టు 21, ప్రభాతవార్త**



స్థానిక శ్రీగిరి కొండమీద విలువైన భూమిని వైసిపి నేతలు కబ్జా చేశారని టిడిపి,జనసేన నగర విభాగం నాయకులు స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఒంగోలు నియోజకవర్గంలో ప్రభుత్వ,ప్రైవేట్ భూములపై వైసిపి నేతల కళ్ళు పడ్డాయని, అధికారాన్ని అడ్డం పెట్టుకొని యదేచ్ఛగా కబ్జా చేస్తున్నారని,పూర్తి స్థాయి విచారణ జరిపించి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### తప్పుడు ప్రచారం చేస్తారా – పోలవరపు వెంకట్రామయ్య ఆగ్రహం

**ఒంగోలు టౌన్, ఆగస్టు 21, ప్రభాతవార్త**



బొద్దులూరివారిపాలెం గ్రామ పంచాయతీ 1వ వార్డుకు జరిగిన ఎన్నికల్లో టిడిపి బలపరచిన చప్పిడి సురేష్ గెలుపొందితే వైసిపి మద్దతుతో గెలిచాడంటూ అధికారపక్షం తప్పుడు ప్రచారం చేసుకుంటోందని రాష్ట్ర తెలుగు రైతు కార్య నిర్వాహక కార్యదర్శి పోలవరపు వెంకట్రామయ్య మండిపడ్డారు. స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అధికారపక్షం బుకాయింపు ధోరణితో దిగజారుడు రాజకీయాలు ప్రదర్శిస్తోందని,గ్రామాలలో ప్రజలు వైసిపి పాలనను వ్యతిరేకిస్తున్నట్లు ఎన్నికల ఫలితాలు రుజువు చేస్తున్నాయన్నారు. వార్డుకు ఎన్నికైన చప్పిడి సురేష్ మాట్లాడుతూ తమ కుటుంబం టిడిపితో ఉన్నట్లు తెలిసి కూడా తప్పుడు ప్రచారానికి దిగారని,అధికారపక్షం తీరు మార్చుకోకుంటే జనం బుద్ధిచెప్పడం ఖాయమన్నారు. విలేకర్ల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు నల్లమోతు బాలగంగాధర్,నగర అధ్యక్షులు కొఠారినాగేశ్వరరావు,పార్టీ నేతలు చప్పిడి శేషయ్య,గల్లా సురేష్,అశోక్, వెంకటేశ్వర్లు,సుందర్‌రావు పాల్గొన్నారు.

### జిల్లా యోగా జట్ల ఎంపిక

**ఒంగోలు టౌన్, ఆగస్టు 21, ప్రభాతవార్త**



ప్రకాశం జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గద్దలగుంట ఓరియంటల్ స్కూల్ నందు జిల్లా యోగా జట్ల ఎంపిక పోటీలు నిర్వహించారు. అనంతరం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు శివాజీ,కిరణ్మయి మీడియాతో మాట్లాడుతూ సబ్ జూనియర్,జూనియర్,సీనియర్ విభాగాలలో జిల్లా జట్లను ఎంపిక చేశామని,వారంతా సెప్టెంబర్ 9,10 తేదీలలో కర్నూల్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

### – జిల్లా కలెక్టర్‌కు నీలం నాగేంద్ర వినతి

**ఒంగోలు టౌన్, ఆగస్టు 21, ప్రభాతవార్త**



బొట్లపాలెంలో అగ్రకులస్తులచే హత్యాయత్నానికి గురైన దళిత మహిళలను ఆదుకోవాలని స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు నీలం నాగేంద్ర విజ్ఞప్తి చేశారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని కోరగా ప్రభుత్వానికి ప్రతిపాదన పంపుతామని,రక్షణ కోసం గంగవరంలో ఇల్లు కట్టించి ఇస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. బాధితురాలు మౌనిక కుమార్తెలను చీమకుర్తి గురుకుల పాఠశాలలో చేర్పించాలని సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌ను ఆదేశించారు.

## చింతచెరువు వారి

### గృహప్రవేశకార్యక్రంమలో పాల్గొన్న దారపనేని

**పామూరు, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ ఛైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి కనిగిరిలో ఆదివారం నూతన గృహప్రవేశం నిర్వహించారు. కార్యక్రమలో కనిగిరి మాజీ ఏఎంసి ఛైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని చింతలచెరువుకు శుభాకాంక్షలు తెలిపారు.

## పలువురికి నివాళులు ,పరామర్శలలో గొట్టిపాటి

**అద్దంకి ,ఆగస్టు 21,ప్రభాతవార్త**

అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ సోమవారం నియోజకవర్గంలో పర్యటించి పలువురికినివాళులర్పించి పలువురిని పరామర్శించారు. అంబడిపూడిలో భాస్కరరావు కుటుంబసభ్యులను పరామర్శించారు. అద్దంకి 16 వ వార్డులో దీనమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. చందలూరులో తిరుపతమ్మకు దశదిన కార్యక్రమానికి హాజరైనారు. మాజీ జడ్పీటీసి కరి వెంకటసుబ్బారావు ప్రమాదవశాత్తు గాయపడి శస్త్ర చికిత్స చేయించుకోగా ఆయనను పరామర్శించారు. దూడవాడలో గుంజివీరయ్య కుటుంబసభ్యులను పరామర్శించారు. పవన్ కుటుంబసభ్యులను పరామర్శించారు. కుక్కపల్లి ఏడుకొండలు మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.













## రుద్రవరం ఎస్సీ వర్గాల స్థలవివాద సమస్యను అధికారులు తక్షణమే పరిష్కరించాలి

**సంతనూతలపాడు ,ఆగస్టు 21,ప్రభాతవార్త**





సంతనూతలపాడు మండలం రుద్రవర ం గ్రామంలో విడిది గృహానికి సంబంధించి ఎస్సీ వర్గంలోని రెండు సామాజికి వర్గాల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఎమ్మార్పీఎస్ కేం ద్ర వ్యవస్థాపకులు మందకృష్ణమాదిగ ఆధ్వర్యంలో మహాజన్ సోషలిజం పార్టీ జిల్లా అధ్యక్షులు పి.ఆనందమాదిగ మండల మహాజన్ పార్టీ అధ్యక్షులు పాలపర్తి శ్రీనివాసరావులు సోమవారం ఓ సంయుక్త ప్రకటనలో కోరారు. ఆదివారం సాయంత్రం రుద్రవరం గ్రామంలో విడిది స్థలానికి సంబంధించి ఎస్సీ వర్గంలోని రెండు వర్గాల వారి రగడ ఏర్పడిందన్నారు.గత ఎన్నో సంవత్సరాల నుండి గ్రామ నడిబొడ్డులో ఉన్నటు వంటి పెళ్ళి కుమార్తె విడిది స్థఆన్ని రెండు వర్గాల వారు వాడుకున్నట్లు వారు తెలిపారు. ఇరువర్గాల సోదరులు కలిసి జీవించాలని ఎలాంటి అపోహలకు వెళ్లకుండా అన్నదమ్ములా ,అంబేద్కర్ వారసులుగా ఉండాలన్నారు. రెవెన్యూ అధికారులు ,మండల పోలీసు యంత్రాంగం దీనిపై చొరవ తీసుకొని విడిది స్థల సమస్యను ఎస్సీ వర్గానికి చెందిన రెండు వర్గాల ఇక్కట్లు పరిష్కరించాలని జిల్లా అధ్యక్షులు టి.ఆనందమాదిగ ,జిల్లా మండల అధ్యక్షులు పాలపర్తి శ్రీనివాసరావులు కోరారు. ఇకనైనా సంబందిత అధికారులు స్పందించి రుద్రవరం గ్రామంలో చోటు చేసుకున్న విడిది స్థలానికి సంబంధించి ఎస్సీ వర్గాల రగడను పరిష్కరించాలని వారు కోరారు.

# పిటీఆర్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

## - లో ఓల్టేజి సమస్యకు పరిష్కారం



**అద్దంకి , ఆగస్టు 21 , ప్రభాతవార్త**

రామనగర్‌లోని సబ్ స్టేసన్‌లో 1.16 కోట్లతో ఏర్పాటు చేసిన పిటిఆర్-5 ఎంఇఎ ట్రాన్స్‌ఫార్మర్‌ను అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య సోమవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్బంగా బాచినకృష్ణ చైతన్య మాట్లాడుతూ అద్దంకి పట్టణంతోపాటు రామనగర్ సబ్ స్టేషన్‌కు పరిధిలోకి వచ్చే ప్రాంతాలలో కరెంటుకు సంబంధించిన లో ఓల్టేజి సమస్యకు ఈ ట్రాన్స్‌ఫార్మర్ వలన పరిష్కారం లభించినట్లు అయిందని ఆయనవెల్లడించారు.



ఈ కార్యక్రమంలో ట్రాన్స్ ఇఇ మస్తాన్ రావు, మున్సిపల్ వైఎస్ చైర్మన్ దేషు పద్మేష్, కాకానిరాధ కృష్ణమూర్తి, సందిరెడ్డి రమేష్, జ్యోతి హనుమంతరావు, కౌన్సిలర్‌లు నాగరాజు, కొమ్మాలపాటి సుధీర్, రామాయపాలెం సర్పంచ్ రామాంజనేయరెడ్డి, సోమా శ్రీనివాసరెడ్డి, ధర్మవరపు భాస్కర్, డాన్ శ్రీను, విద్యుత్ సిబ్బంది బాలకోటేశ్వరరావు, రామకోటి, తదితరులు వున్నారు.

# గృహా ప్రవేశ పూజలలో చైతన్య



**అద్దంకి , ఆగస్టు 21 , ప్రభాతవార్త**

అద్దంకి పట్టణంలోని రామనగర్‌లోగల మార్కెట్ యార్డుసమీపంలో కోట సురేష్ నూతన గృహా ప్రవేశ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య పాల్గొన్నారు. ఈ సందర్బంగా నిర్వహించిన పూజ కార్యక్రమంలో చైతన్య పాల్గొనగా ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ దేషు పద్మేష్, రావి శ్రీధర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# త్రిఫెజ్ విద్యుత్ సరఫరా కొరకు సబ్‌స్టేషన్‌లో భూమి పూజ చేసిన చైతన్య



**జె.పంగులూరు , ఆగస్టు 21 , ప్రభాతవార్త**

మండల కేంద్రమైన పంగులూరు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో 5 గ్రామాలకు త్రిఫెజ్ విద్యుత్ సరఫరా కొరకు ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుకై భూమి పూజ కార్యక్రమాన్ని సోమవారం అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య నిర్వహించారు. 5వేల పైబడి జనభా నివసించే గ్రామాలకు 24గంటలు మెరుగైన విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రత్యేక విద్యుత్ లైన్లు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు కొరకు భూమి పూజ కార్యక్రమం జరిగింది. మొత్తం 3.95కోట్లతో ఈ సౌకర్యాన్ని మండల కే ంద్రమైన పంగులూరు, జనకవరం, కొండమూరు, కోటపాడు, కొండమంజులూరు గ్రామలకు కల్పించనున్నారు. మొత్తం 760 కరెంటు స్తంభాలను ఏర్పాటు చేసి ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిధులను కేటాయించింది.

# గోగుమళ్ళకు చైతన్య పరామర్శ



**జె.పంగులూరు , ఆగస్టు 21 , ప్రభాతవార్త**

మండలకేంద్రమైన పంగులూరులో అనారోగ్యంతో బాధపడుతున్న గోగుమళ్ళను అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య పరామర్శించారు. ఆయన వెంట మండల నాయకులు వున్నారు.

## ఎస్టిమేట్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎంపి మాగుంట

**ఒంగోలు టౌన్, ఆగస్టు 21, ప్రభాతవార్త**

అధ్యయన సందర్శన కార్యక్రమంలో భాగంగా చెన్నైలోని ట్రిడెంట్ హోటల్ కాన్ఫరెన్స్ హాలులో పార్లమెంటరీ ఎస్టిమేట్స్ కమిటీ ఛైర్మన్ డాక్టర్ సంజయ్ జైస్వాల్ అధ్యక్షతన సదరన్ రైల్వే,తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో జరిగిన సమావేశంలో సభ్యుని హోదాలో ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం పురోగతికి ప్రభుత్వ ప్రతినిధులు చేసిన సూచనలపై తీసుకోవాల్సిన చర్యలు,సదుపాయాల ఏర్పాటు గురించి రైల్వే మంత్రిత్వ శాఖకు సిఫారసు చేస్తామని ఎంపి మాగుంటతో పాటు మిగతా సభ్యులు అధికారులకు తెలియజేశారు. .




# గడప గడప మన ప్రభుత్వం

## - ముఖ్య అతిధిగా పాల్గొన్న చైతన్య






**అద్దంకి , ఆగస్టు 21 , ప్రభాతవార్త**

మండలంలోని సింగరకొండ పాలెం సచివాలయ పరిధిలోని కొత్తరెడ్డిపాలెంలో సోమవారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరు అయ్యారు. ఈ సందర్బంగా ఇంటింట ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్ధి ఏమేరకు ఏప కుటుంబానికి ఎంత సమకూరిందో వివరిస్తూ కరపత్రాలను అందజేసారు. ఆయన వెంట సర్పంచ్ తిరుపతయ్య, ఎంపిపి అవిశన జ్యోతి, జ్యోతి హనుమంతరావు, సందిరెడ్డి రమేష్, కాకాని రాధ కృష్ణ మూర్తి, సోమా శ్రీనివాసరెడ్డి, డాన్ శ్రీను, వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు వున్నారు. ముందుగా గ్రామంలోకి ప్రవేశించిన చైతన్యకు బోకే అందజేసి, స్వాగతం పలికారు. అనంతరం మహానేత వైఎస్ విగ్రహానికి చైతన్య పూలమాల వేసి నివాళులర్పించారు.




# 27న ఒంగోలులో వడ్డెర్ల మహాసభ

**అద్దంకి , ఆగస్టు 21 , ప్రభాతవార్త**

ఒంగోలులోని అంబేద్కర్ భవనంలో ఈనెల 27వ తేది వడ్డెర మహాసభ జరుగుతుందని అద్దంకి మున్సిపల్ 20వ వార్డు కౌన్సిలర్ గుంజికోటేశ్వరరావు పెర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, వడ్డెర కార్పోరేషన్ ఛైర్మన్ దేవళ్ల రేవతి, వడ్డెర జాతీయ అధ్యక్షులు, శ్రీశైలం ట్రస్టు బోర్డు డైరెక్టర్ తన్నీరు ధర్మరాజు తదితరులు పాల్గొంటారని కోటేశ్వరరావు వెల్లడించారు. అద్దంకి నుండి వడ్డెర సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్ని ఈ మహాసభను జయపద్రం చేయాలని ఆయన కోరారు. ఈ సభలో ప్రజా ప్రతినిధులకు ముఖ్య నేతలకు ప్రత్యేకంగా సన్మానం జరుగుతుందని ఆయన తెలిపారు.

# గ్రామ విత్తన పథకంపై శిక్షణ




**అద్దంకి , ఆగస్టు 21, ప్రభాతవార్త**

గ్రామీణ విత్తనాభివృద్ధి పథకం యొక్క ప్రధాన లక్ష్యం రైతులు విత్తన స్వయం సంవృద్ధిని సాధించేంటమేనని బాపట్ల జిల్లా వ్యవసాయ ఉప సంచాలకులు విజయనిర్మల పెర్కొన్నారు. సోమవారం మండలంలోని శంఖవరప్పాడు ఆర్‌బికె వద ్ద గ్రామ విత్తనాభివృద్ధి పథకంపై రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ఎ.ఒ. కె. వెంకటకృష్ణ అధ్యక్షత వహించగా బాపట్ల ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త ఓబయ్య మాట్లాడుతూ 50శాతం రాయితీతో బిపిటి 5204 మూల విత్తనాలు, రైతులకు అందించడం జరిగిందని, ఇవి పండిన తరువాత మూడు సంవత్సరాల పాటు ఇవే విత్తనాలను రైతులు పంట సాగులో వినియోగించుకోవచ్చు అని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రియాంక, ఎఇ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బలుపునూరి అనూషను ఆశీర్వదించిన ప్రముఖులు




**అద్దంకిరూరల్, ఆగస్టు 21 ,ప్రభాతవార్త**

సంతమాగులూరు మండలం పాతమాగులూరు గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బలుపునూరి కృష్ణారెడ్డి చిన్న కుమార్తె అనూష వివాహం గుంటూరు జిల్లా పిరంగిపురం మండలం నుదురుబాడు గ్రామానికి చెందిన దొడ్డా వీరారెడ్డి వెంకటరమణ ల పెద్దకుమారుడు సర్వేశ్వరరెడ్డితో జరుగగా ఆ కార్యక్రమంలో ప్రముఖులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్ మరియు అద్దంకి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య, నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి అట్లా చిన్న వెంకటరెడ్డి, నరసరావుపేట మహత్మగాంధీ సూపర్ స్పెషాలిటీ వైద్యశాల అదినేత డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి,ఏపీయూ డబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షులు ఐ వీ సుబ్బారావు, బాపట్ల జిల్లా అధ్యక్షులు చెన్నుపాటి రాంబాబు, ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి దాసరి కనకయ్య, సీనియర్ జర్నలిస్ట్ లు కే .వీ ఎస్ హనుమారెడ్డి, సోమా శ్రీనివాసరావు, ఆంధ్ర జ్యోతి శ్రీనివసరావు,సంతమాగులూరు మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు గొట్టిపాటి చౌదరిబాబు తదితరులు బలుపునూరి వివాహా కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.




## గంగమ్మతల్లి దేవాలయంలో వైకాపా నేతలు ప్రత్యేక పూజలు

**పామూరు, ప్రభాతవార్త**

మండలంలోని వర్గంపల్లి గ్రామంలో ఇటీవల నూతనంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన గంగమ్మతల్లి దేవాలయంలో మండల వైకాపా అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి, జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, మాజీ వైస్ ఎంపిపి పువ్వాడి రాంబాబులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. వారికి గ్రామస్తులతో పాటు దేవస్థాన ధర్మకర్తల మండల సభ్యులు దేవాలయపూజారిచే పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు

## గంగపాలెంగ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటి - మహిళ శక్తి కార్యక్రమం

## టీడీపి నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు




**య ర్రగొండపాలెం, ఆగస్టు21, ప్రభాతవార్త**

య ర్రగొండపాలెం మండంలోని గంగపాలెం గ్రామంలో తెలుగుదేశంపార్టి నాయకుల ఆధ్వర్యంలో సోమవారం భవిష్యత్తులకు గ్యారెంటీ మరియు మహిళా శక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా య ర్రగొండపాలెం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు హాజరైనారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు ప్రతి ఇంటికి వెళ్ళి భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ తెలుగుదేశం పార్టీ హామీలుగా ఇస్తున్న పథకాల పాంప్లేట్లు ప్రతి ఇంటికి వెళ్లి ఇచ్చి వివరించడం జరిగింది. ఈ సందర్బంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో నిర్వహిస్తు ప్రతి ఒక్కరికి వివరిస్తున్నామని ఆయన తెలిపారు. మహాశక్తి పథకం కింద 18ఏళ్లునిండిన స్త్రీకి ఆడబిడ్డ నిధి కింద నెలకు 1500 రూపాలయలు, తల్లికి వందనం పథకం కింద మీఇంటో ఎంతమంది పిల్లలు చదువుకుంటే వారందరికి ఒక్కొరికి ఏడాదికి 15వేల రూపాయలు, దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇవే కాకుండ మహిళలందరికి ఉచితంగా బస్సు ప్రయాణం పథకం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అన్నదాత పథకం కింద ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి రైతుకు ఏడాదికి 20వేలు రూపాయలు ఆర్ధిక సహాయం అందజేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టి నాయకులు చేకూరి సుబ్బారావు, కామేపల్లె వెంకటేశ్వర్లు, చేకూ ఆంజనేయులు, యం. మంత్రునాయక్, వేగినాటిశ్రీను, కంచర్ల సత్యనారాయణగౌడ్ ,తెగుదేశంపార్టి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడ శిశువును వదిలి వెళ్ళిన గుర్తు తెలియని తల్లి




**పెద్దదోర్నాల ,ఆగస్టు 21,ప్రభాతవార్త**

అప్పుడే ప్రసవించిన ఆడశిశువును ఆర్టీసీ బస్సులో వదిలి వెళ్ళిన ఓ హృదయ విదారక సంఘటన. ఇది ఈ సంఘటన మార్కాపురం డిపోకు చెందిన మార్కాపురం-దోర్నాల బస్సులో సోమవారం ఉదయం వెలుగు చూసింది. దరిమడుగు, దేవరాజుగట్టు సమీపంలో ఆ మహిళ ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు ఎక్కి పెద్దారవీడు సమీపంలో దిగి వెళ్ళినట్లు తెలుస్తోంది. పసికందును మాత్రం సంచిలో పెట్టి బస్సు సీటు లో పెట్టి వదిలి వెళ్ళింది. ఆ బస్సులో ప్రయాణం చేస్తున్న దోర్నాలకు చెందిన ముస్తఫా అనే వ్యక్తి ఈ తతంగాన్ని గమనించాడు. బస్సు చిన్న దోర్నాల సమీపానికి చేరుకోగానే వెనుక కూర్చున్న ముస్తఫా ముందుకు వచ్చాడు. బస్సు సీట్లో ఉన్న సంచిలో నుండి కదలికలు రావడం గుర్తించాడు. సంచిని తెరిచి చూడగానే శిశువు ఉండటం గమనించాడు. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా పెద్దదోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొచ్చాడు. ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రసూల్ ఆ శిశువుకు వైద్యసేవలు అందించాడు . శిశువుకు రక్తస్రావం బాగా జరిగినట్లు గుర్తించారు. ప్రాథమిక వైద్యసేవలు అందించి మెరుగైన వైద్యం కోసం మార్కాపురం ఏరియా వైద్యశాలకు తరలించినట్లు ఆసుపత్రి సూపర్నెంట్ డాక్టర్ భాస్కరరావు తెలిపారు. ఏది ఏమైనప్పటికీ ఇటువంటి అనుమాన సంఘటనలు చోటు చేసుకోవడం ప్రజల హృదయాలను కలచి వేస్తుంది .సమాచారం అందుకున్న ఎస్సై అంకమ్మరావు, సూపర్‌వైజర్ భార్గవి ప్రభుత్వ వైద్యశాలకు చేరుకొని విచారణ చేపట్టారు.

# విజయవాడ ధర్నా జయప్రదం చేయాలి

## - ఫ్యాప్టో పిలుపు

**ఒంగోలు టౌన్, ఆగస్టు 21, ప్రభాతవార్త**

సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని, జీఓ నెం.117 రద్దుతో పాటు ఉపాధ్యాయుల సర్దుబాటు సమస్యలు పరిష్కరించి ప్రాథమిక విద్యను కాపాడాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న విజయవాడలో జరిగే 12 గంటల ధర్నాకు జిల్లా నుంచి పెద్దఎత్తున తరలిరావాలని ఫ్యాప్టో రాష్ట్ర బాధ్యులు వై శ్రీనివాసులు, జిల్లా కో-ఛైర్మన్ కెవిజి కీర్తి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# వేమారెడ్డి సత్రంలో జనరేటర్ ప్రారంభం

## - 10లక్షల 100కెవి పవర్ జనరేటర్ ఏర్పాటు






**అద్దంకి , ఆగస్టు 21 , ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింగరకొండలో వున్న వేమారెడ్డి సేవా సమితి సత్రంలో కమిటీ ఆధ్వర్యంలో 10లక్షల విలువైన 100కెవి విద్యుత్ పవర్ జనరేటర్‌ను సత్రానికి సమకూర్చారు. సోమవారం ఈ సత్ర కమిటీ ఆధ్వర్యంలో జనరేటర్ ప్రారంభ కార్యక్రమం జరిగింది. సత్ర కమిటీలోని పెద్దలు కమిటీ గౌరవ అధ్యక్షులు శ్యామల చలమారెడ్డి, ఉపాధ్యక్షులు కోట వెంకటేశ్వరరెడ్డి, బివి కృష్ణారెడ్డి, తదితరులు జనరేటర్‌ను బటన్ ఆన్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్రం వ్యవస్థాపకులు మేడగం ప్రభాకరరెడ్డి, సంగు నాగిరెడ్డి, వెంకటాపురం సర్పంచ్ పాకనాటి అంజిరెడ్డి, మారెడ్డి అంజిరెడ్డి, మేకల అంజిరెడ్డి, ప్రశాంత్ రెడ్డి, పాలం హనుమారెడ్డి, మాగులూరి శ్రీనివాసరెడ్డితోపాటు కమిటీ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కమిటీ సమావేశమై సత్ర అభివృద్ధిపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు.




# ఉస్తాద్ భగత్‌సింగ్ సంగతులు

పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్, దర్శకుడు హరీష్ శంకర్ తొలిసారి కలిసి ఇండస్ట్రీలో ఆల్‌టైమ్ బ్లాక్ బస్టర్స్‌లో ఒకటైన గబ్బర్‌సింగ్‌ను అందించారు. ఈ బ్లాక్‌బస్టర్ కాంబో మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న మరో స్పెషల్‌మూవీ



ఉస్తాద్ భగత్‌సింగ్‌తో అలరించబోతోంది.. ఈసినిమా మాసీవ్ షెడ్యూల్ సెప్టెంబర్ 5నుంచి ప్రారంభం కానుంది.. ఈ లెంగ్తీ షెడ్యూల్‌లో పవన్‌తోపాటు ఇతర తారాగణంపై కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు.. శ్రీలీల హీరోయిన్‌గా నటిసోతనంది.. దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

# అబ్బురపరిచే యాక్షన్ సీక్వెన్సులు



కింగ్‌ఖాన్ షారుఖ్‌ఖాన్ లేటెస్ట్ యాక్షన్ మూవీ జవాన్... ఫ్యాన్స్, ప్రేఓకులు ఎంతో అతృతగా సినిమా రిలీజ్ కోసం వెయిట్ చేస్తున్నారు. సెప్టెంబర్ 7న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కానుంది.. స్పైరో రజటోస్, యాన్నిక్ బెన్, క్రెయిన్ మ్యాక్రే, కెనా ఖంఫ్కాడె, సునీల్ రోడ్రిగ్స్, అనల్ అరసు వంటి యాక్షన్ కొరియోగ్రాఫర్స్ జవాన్ సినిమాకు ఫైట్స్ డిజైన్ చేయటం టాక్‌ఆఫ్‌ది ఇండస్ట్రీగా మారింది. జవాన్‌లో భారీ యాక్షన్ సన్నివేశాలున్నాయి. ఇవన్నీ కథలో భాగంగా ఉంటూనే ప్రేక్షకులకు అద్భుతమైన సినిమాటిక్ అనుభూతిని అందించనున్నాయి.. ఏకంగా 6గురు అత్యుత్తమ యాక్షన్ మాస్టర్స్ ఈసినిమాకు వర్క్‌చేయటం విశేషం. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌పై అట్లీ దర్శకత్వంలో గౌరీఖాన్ నిర్మిస్తున్నారు.. గౌరవ్ వర్మ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సెప్టెంబర్ 7న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా హిందీ, తెలుగు, తమిళ భాషల్లో రిలీజ్ కానుంది.

**జాతీయ పురస్కారం అందుకున్న కలర్‌ఫొటో, తెల్లవారితే గురువారం చిత్రాల తర్వాత లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రవీంద్ర బెనర్జీ (బెన్నీ) ముప్పానేని నిర్మించిన చిత్రం బెదరులంక 2012.. కార్తికేయ గుమ్మకొండ, నేహాశెట్టి జంటగా నటించారు.. క్లాక్స్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రానికి యువరాజ్ సమర్పకులు.. ఈ శుక్రవారం ఈచిత్రం విడుదల కానుంది.. ఈసందర్భంగా బెన్నీ మీడియాతో మాట్లాడారు.ఆయన మాటల్లోనే..**

# 2012లో 21 రోజులు ఏం జరిగింది



నేను పుట్టింది, పెరిగింది హైదరాబాద్‌లోనే..సినిమా లంటే ఆసక్తి, ప్రేమ, ఆరేళ్ల పాటు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేశా.. తర్వాత నిర్మాతగా ఎంట్రీ అయ్యా.. ఈచిత్రం కథలో ఫియర్ (భయం) కూడ ఓ పాత్ర పోషిస్తుంది.. అందు కుని బెదురులంక 2012 అని పెట్టాం.. ఓ ఊహాజనిత గ్రామంలో 2012లో 21 రోజులు ఏం జరిగింది. అనేది కథ.. మేం చెప్పాలనుకున్న కథకు 2012 నేపథ్యం అవసరం. కథ వేరుగా ఉం టుంది.. 100 పర్సెంట్ ఫోకస్ అంతా 2012 మీద ఉండదు. కలర్‌ఫొటో సమయం లోనే ఈ కథను ఓకే చేశా.. కార్తికేయతో ఒక్కశాతం కూడ ఇబ్బంది లేదు. ఆయనతో మళ్లీ పనిచేయాలని అనుకుంటున్నా. కార్తికేయ చాలా ప్రొఫెషనల్. అతనితో మరో సినిమా చేద్దామని అనుకుంటున్నాం.. తనకు నచ్చినట్టు జీవించే పాత్రలో కార్తికేయ కన్పిస్తారు. అతడ్ని సమాజం ప్రశ్నిస్తూ ఉంటుంది. హీరో ప్రేయసి పాత్రలో నేహాశెట్టి కన్పిస్తారు. క్లాక్స్ విజన్ స్క్రీన్ మీదకు రావటానికి ఎక్స్‌పీరియన్స్, టెక్నీషియన్ల అవసరం అన్పించింది. సంగీత దర్శకుడిగా మణిశర్మగారు కాంప్రమైజ్ కాలేదు..తదుపరి ప్రాజెక్టుల విషయానికొస్తే.. మూడు పాజెక్టులు, ఒకే చేశాం.. ఈచిత్రం విడుదల తర్వాత అనౌన్స్ చేస్తాం.

# 'రామన్న యూత్' రిలీజ్ డేట్




అభయ్ నవీన్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన చిత్రం రామన్న యూత్.. ఎంటర్‌టైనింగ్ పొలిటికల్ డ్రామాగా తెర కెక్కుతున్న ఈచిత్రాన్ని ఫైర్ ఫ్లైఆర్ట్స్ సంస్థ నిర్మిస్తోంది.. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈచిత్రం సెప్టెం బర్ 15న విడుదల కానుం ది.. తాజాగా రిలీజ్ డేట్ పోస్టర్‌ను లోక్‌సత్తా వ్యవ స్థాపకుడు డాక్టర్ జయ ప్రకాష్ నారాయణ విడుదల చేశారు. కార్య క్రమంలో హీరో, దర్శకుడు అజయ్ నవీన్ మాట్లా డుతూ, సెప్టెంబర్ 15న రామన్న యూత్ చిత్రాన్ని ప్రేక్ష కులముందుకు తీసుకు రాబోతున్నట్టు తెలిపారు.

**మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్ తాజాగా హీరోగా నటించిన యాక్షన్ ఎమోషనల్ థ్రిల్లర్ 'గాండీవధారి అర్జున'.సాక్షివైద్య హీరోయిన్‌గా నటిస్తోంది.. స్టైలిష్ ఫిల్మ్‌మేకర్ ప్రవీణ్ సత్తారు ఈమూవీని తెరకెక్కించారు.. శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేషన్స్ నిర్మించిన ఈసినిమా ఆగస్టు 25న విడుదల కానుంది. ఈసందర్భంగా హీరోయిన్ సాక్షివైద్యతో ఇంటర్వ్యూ విశేషాలు ఆమె మాటల్లోనే..**



# అభిమానుల ప్రేమను తిరిగి ఇస్తాను....

ఏజెంట్ సినిమా రిలీజ్ కాకముందే కొన్ని షాట్స్‌ను ప్రవీణ్‌సార్ చూశారు.. ఈసినిమాకు కొత్త హీరోయిన్ అనుకున్నారు. ఐరా పాత్రకు నేను సెట్ అవుతానని అనుకునానరు. అందుకే తీసుకున్నారు. మంత్రిగా నాజర్‌గారి పాత్రకు ఎంతో ఇంపార్టెన్స్ ఉంటుంది. ఆయన పక్కనే కన్పించే నా పాత్ర చాలా బాగుంటుంది. ప్రవీణ్‌గారు సన్నివేశాలను తెరకెక్కించే విధానం, ఎంతో క్రియేటివ్‌గా ఉంటాయి. భిన్న రకాలుగా తీస్తూ ఉంటారు.. ఆయన డైరెక్షన్ అద్భుతంగా ఉంటుంది. వరుణ్‌తేజ్ పెద్ద ఫ్యామిలీ నుంచి వచ్చారు. ఎలా ఉంటారో అని నేను భయపడుతూ ఉండేదాన్ని. కానీ ఆయనే పిలిచేవారు. మాట్లాడేవారు. ఆయనెంతో ఒదిగి ఉండేవారు.. నాకు ఈ ప్రయాణంలో ఆయన ఎంతో సాయం చేశారు. ఇపుడు తెలుగు కొంచెం కొంచెం అర్ధం అవుతుంది.. ఏజెంట్ బాగా ఆడకపోయినపుడు కాస్త బాధగా అన్పించింది. నాకు పర్సనల్‌గా ఎలాంటి ఫీలింగ్ అన్పించలేదు. కానీ టీం ఎంతో కష్టపడి పనిచేసింది.. అంత కష్టపడి పనిచేసినా ఫెయిల్ అవ్వటం బాధగా అన్పించింది.. ఉస్తాద్ భగత్‌సింగ్ షూటింగ్ త్వరలోనే స్టార్ట్ అవుతుంది.. నెక్ట్స్ సాయి ధరమ్‌తేజ్ గారి సినిమాను చేస్తున్నాను. జూలైలో ఖాళీగా ఉండటంతో ప్రైవేట్ ఆల్బమ్ చేశాను.తెలుగులోనూ అలాంటి అవకాశం వస్తే ప్రైవేట్ ఆల్బమ్‌లో నటిస్తాను. సమంత చేసి యశోద లాంటి సినిమాలు వస్తే చేయాలని ఉంది.. ప్రేమకథా చిత్రాలు కూడ చేయాలని ఉంది. ఈసినిమాకు నేను డబ్బింగ్ చెప్పుకున్నాను. నిర్మాతలు బాపినీడు, బివిఎస్ఎన్‌ప్రసాద్‌గార్లు చాలా మంచి వారు.. బాపిగారు ఎపుడూ సెట్స్‌మీదకు వచ్చేవారు. అందరినీ పలకరించేవారు. అందరి బాగోగులు చూసుకునేవారు.. అలాంటి నిర్మాతలు ఉండటం చాలా అరుదు. తెలుగు ప్రేక్షకులు నన్ను చాలా ప్రేమిస్తున్నారు. తెలుగుభాషను నేర్చుకుని అభిమానుల ప్రేమను తిరిగి ఇస్తాను. నాకు తెలుగులో అల్లు అర్జున్ అంటే ఇష్టం. రామ్‌చరణ్‌గారు నటించిన ఆర్ఆర్ఆర్ సినిమానుచూశా.. మా ట్రైలర్‌ను ఆయన రిలీజ్ చేస్తుండటం ఆనందంగా ఉంది..

# 'ఉపేంద్ర గాడి అడ్డా'

కంచర్ల ఉపేంద్ర హీరోగా, సావిత్రి కృష్ణ హీరోయిన్‌గా, ఆర్యన్ సుభాన్ ఎస్‌కె దర్శకత్వంలో ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ పతాకంపై కంచర్ల అచ్యుతరావు నిర్మిస్తున్న ఉపేంద్ర గాడి అడ్డా చిత్రం సోమవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది.. అమీర్‌పేటలోని సంస్థ కార్యాలయంలో పూజా కార్యక్రమాల అనంతరం హీరో,హీరోయిన్లపై తొలిసన్నివేశానికి చిత్ర నిర్మాత కంచర్ల అచ్యుతరావు



క్లాప్ ఇచ్చారు.. మరో అతిథి నిర్మాత సాయివెంకట్ కెమెరా స్విచ్చాన్ చేశారు. నిర్మాత మాట్లా డుతూ,మా స్వస్థలం విశాఖలో మేం నెలకొల్పిన ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నా మన్నారు. ఇక హీరోగా నటిస్తున్న మా అబ్బాయితోనే వరుసగా తొమ్మిది సినిమాలు తీయాలని సంకల్పించినట్టు తెలిపారు. ఇప్పటికే నాలుగు నిర్మాణంలో ఉన్నాయన్నారు. కార్యక్రమం లో దర్శకుడు ఆర్యన్ సుభాన్ ఎస్‌కె, హీరో కంచర్ల ఉపేంద్ర,హీరోయిన్ సావిత్రి కృష్ణ తదితరులు మాట్లాడారు.

# 'పరాక్రమం' ప్రీటీజర్ రిలీజ్

బిఎస్‌కె మెయిన్ స్ట్రీమ్ పతాకంపై బండి సరోజ్‌కుమార్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించ బోతున్న చిత్రం పరాక్రమం.. ప్రస్తుతానికి ఈచిత్రం ప్రీప్రొడక్షన్ పనుల్లో ఉంది. .సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో తెలుగు షెడ్యూల్స్‌లో 30 రోజుల్లో షూటింగ్ పూర్తిచేసి వచ్చేఏడాది ఫిబ్రవరి 14న విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.. కాగా తాజాగా ఈచిత్రం ప్రీటీజర్‌ను విడుదల చేశారు.. దర్శకుడు బండి సరోజ్‌కుమార్ మాట్లాడుతూ, ఒక నటుడిగా, దర్శకుడిగా అందరికీ సుపరిచితమే అన్నారు. ఇపుడు బిఎస్‌కె మెయిన్‌స్ట్రీమ్ అనే నా సొంత నిర్మాణ సంస్థ ద్వారా వెండితెరకు రాబోతున్నానని అన్నారు. ఫ్యామిలీ మొత్తం సినిమా హాలుకు తరలివచ్చే కథాంశంతో పరాక్రమం అనే చిత్రాన్ని నిర్మిస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 14న విడుదల చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో రెండు షెడ్యూల్స్‌తో 30రోజుల షూటింగ్ పూర్తవుతుందన్నారు. గొప్ప సంకల్పంతో నేను నిర్మించబోయే ఈచిత్రాన్ని ప్రేక్షకుల ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నానని అన్నారు.

# యాక్షన్ ప్యాక్డ్ ఇంటెన్స్ 'వెపన్' టీజర్

ప్రముఖ నటుడు సత్యరాజ్, వసంత్ రవి ప్రధాన పాత్రధారులుగా నటిస్తున్న సస్పెన్స్ థ్రిల్లర్ వెపన్.. మిలియన్ స్టూడియో బ్యానర్‌పై గుహన్ సన్నియప్పన్ దర్శకత్వంలో ఈసినిమా రూపొందుతోంది.. ఈసినిమా టీజర్‌ను మేకర్స్ రీసెంట్‌గా విడుదల చేశారు. టీజర్‌ను చూస్తుంటే



చాలా ఆసక్తికరంగా ఉంది. యాక్షన్ ప్యాక్డ్ ఇంటెన్స్ థ్రిల్లర్‌లో సత్యరాజ్, వసంత్ రవి పాత్రలను నెక్ట్స్ రేంజ్‌లో రూపొందించినట్టు తెలుస్తోంది. నటన పరంగా వీరిద్దరూ తమదైన విలక్షణతను చాటుకునేలా పెర్ఫామెన్స్ అందించారు. ఈచిత్రాన్ని తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.

# హీరో ఆశిష్ కొత్త చిత్రం స్టార్ట్

రాడీ బాయ్స్ చిత్రంతో హీరోగా తెరంగేట్రం చేసి తనదైన గుర్తింపు సంపాదించుకున్న యంగ్ హీరో ఆశిష్.. ఇపుడు సెల్ఫిష్ చిత్రంలో హీరోగా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈసినిమా 50 శాతం షూటింగ్ పూర్తిచేసుకుంది.. ఈసినిమాసెట్స్‌పై ఉండగానే, ఆశిష్ మూడో చిత్రం లాంఛనంగా ప్రారంభమైంది.. రొమాంటిక్ హారర్ బ్యాక్‌డ్రాప్‌తో తెరకెక్కనుంది. ఈ ఏడాది



దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత శిరీష్ సమర్పణలో బలగం మూవీని అందించిన యంగ్ ప్రొడ్యూసర్లు హర్షిత్‌రెడ్డి, హన్షిత రెడ్డిలతోపాటు నాగార్జున మల్లిడి నిర్మిస్తున్నారు. అరుణ్ భీమవరపు దర్శకత్వం వహిస్తున్నారు. చిత్రం ప్రారంభోత్సవానికి ప్రముఖ దర్శకడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. చినబాబు, నాగవంశీ తదితరులు హాజరయ్యారు. ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. త్వరలోనే ఇతర నటీనటులు, టెక్నీషియన్ల వివరాలను త్వరలోనే తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# సుడిగాలి సుధీర్ 'గోట్' గ్లింప్స్

సుడిగాలి సుధీర్ ప్రస్తుతం హీరోగా వరుస సినిమాల్లో నటిస్తున్నారు. ఇప్పటికే మూడు చిత్రాల్లో హీరోగా నటించి తనదైన నటనతో వెండితెర ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ఆయన చేస్తున్న నాలుగో చిత్రం 'గోల్'.. దివ్యభారతి హీరోయిన్‌గా నటిస్తోంది. నరేష్ కుప్పిలి దర్శకత్వం వహిస్తు



న్నారు. మహాతేజ క్రియేషన్స్ పతాకంపై చంద్రశేఖర్‌రెడ్డి మొగుళ్ల నిర్మిస్తున్నారు. సోమవారం ఈచిత్రం గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. మాస్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ షూటింగ్ పూర్తయింది.. రెండు పాటలు చిత్రీకరణ పూర్తయింది.



# జాతీయ రహదారిపై రాకపోకలను అడ్డుకుంటున్న కుకీ సంఘాలు



**ఇంఫాల్, ఆగస్టు 21:** మణిపూర్‌లో కుకీ ఆదివాసులు మరోసారి జాతీయ రహదారిని నిర్బంధిస్తున్నట్లు ప్రకటించారు. దిమాపుర్-ఇంఫాల్‌కు వెళ్లే జాతీయ రహదారిపై రాకపోకలను సోమవారం తెల్లవారుజాము నుంచి అడ్డుకొంటున్నారు. ఈ కారణంగా మైతేయిలు నివసించే ఇంఫాల్ లోయకు నిత్యావసర సరఫరాల్లో సమస్యలు తలెత్తుతున్నాయి. జిరిబామ్-ఇంఫాల్ మార్గమైన ఎన్‌హెచ్-37ను కూడా అడ్డుకొనేందుకు యత్నాలు జరుగుతున్నాయి. కుకీ-జొ జాతుల రక్షణలో కేంద్ర ప్రభుత్వం విఫలమైనందున, పర్వత ప్రాంతాలకు నిత్యావసర సరఫరాలో వైఫల్యం కారణంగా జాతీయ రహదారిపై రాకపోకలను అడ్డుకొని ఆందోళనలు చేస్తామని ది కమిటీ ఆన్ ట్రైబల్ యూనిటీ (సివోటియూ) పేర్కొంది. గత వారం నాగా జాతి అధికంగా ఉండే ఉఖ్రుల్ జిల్లాలో ఓ కుకీ-జొ విలేజ్ వాలంటీరు హత్యకు గురయ్యాడు. మరోవైపు చురాచాంద్‌పుర్, తెంగ్నౌపాల్ వంటి పర్వత ప్రాంత జిల్లాలకు నిత్యావసరాలను సరఫరా చేసే మార్గాన్ని మైతేయిలు మూసివేశారు. ఆగస్టు 19న అస్సాం రైఫిల్స్ కాన్వాయ్ ముఖ్యమైన ఔషధాలు, పిల్లల టీకాలను తీసుకొని ముందుకెళ్లలేకపోయింది. దీంతో హెలికాప్టర్లలో ఔషధాలను తరలించాల్సి వచ్చింది. వీటితో పాటు కాంగ్పోక్పి, సేనాపతి జిల్లాలకు కూడా ఔషధాల తరలింపును అడ్డుకొన్నారు. దీంతో అల్లరి మూకలను పోలీసులు నియంత్రించాల్సి వచ్చింది. మరోవైపు మణి పూర్ పోలీసులు మాత్రం నిత్యావసరాల రవాణాలో ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. 'నిత్యావసరాలతో వస్తున్న 163 ట్రక్కులకు రక్షణ ఇచ్చి పంపించాం.

సున్నితమైన ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు సాఫీగా ఉండేలా భద్రతా కాన్వాయ్‌ను కూడా ఇస్తున్నాం' అని వెల్లడించారు.

# దేశ ప్రగతిలో మహిళల కృషి అనిర్వచనీయం

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** జీవితంలో ఎదురయ్యే ఎన్నో సవాళ్లను అధిగమించి ముందుకు సాగుతున్న నారీమణులను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కొనియాడారు. ఢిల్లీలోని మానేక్షా సెంటర్ సోమవారం నిర్వహించిన ఆర్మీవైవ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముర్ము నారీశక్తి గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఒక సైనికుడి సతీమణి, ఝార్ఖండ్ నుంచి వచ్చిన ఓ ఉపాధ్యాయురాలు తమజీవితంలో ఎదుర్కొన్న సమస్యలను గురించి పంచుకున్నారు. అంతేకాకుండా ఆత్మస్థైర్యంతో వాటిని ఎదుర్కొన్న తీరును గురించి వివరించారు. అనంతరం ముర్ము మాట్లాడుతూ ముందుగా ఎడబ్ల్యుడబ్ల్యుఏకు సహకరించిన మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఇద్దరు వీర నారీమణుల జీవిత కథలను విన్నాము. క్లిష్ట సమస్యలు ఎదురైనా వారు దృఢ సంకల్పంతో ముందుకు సాగారు. అందుకే మహిళలను నారీశక్తిగా పిలుస్తున్నారు. సంగీతం నుంచి క్షిపణుల తయారీ వరకు మహిళల పాత్ర ప్రత్యేకమైనది. సమాజంలోని అసమానతలను సైతం ధైర్యంగా ఎదుర్కొని విజయం సాధిస్తున్నారు. దేశప్రగతిలో వారి కృషి అనిర్వచనీయం. ప్రతి పురుషుడి విజయం వెనుక ఒక మహిళ ఉంటుందనేది పాత సామెత. కానీ నేరు పురుషుడి పక్కనే ఆమె ఉంటోంది అని అన్నారు. ఆర్మీ చీఫ్ మనోజ్ పాండే సతీమణి అర్చనపాండే కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. అనంతరం మహిళల సాధికారత కోసం ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ముర్ము సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ సతీమణి సుదేశ్ ధన్‌ఖడ్‌తో పాటు కేంద్రమంత్రి మీనాక్షి లేఃకూడా పాల్గొన్నారు.

# వణికిస్తున్న తుఫాను, కంపించిన భూమి కాలిఫోర్నియాలో ప్రకృతి విపత్తులు



**వాషింగ్టన్, ఆగస్టు21:** అమెరికాలోని దక్షిణ కాలిఫోర్నియాలో ప్రకృతి భయపెడుతోంది. ఇప్పటికే హిల్లరీ తుఫాను విరుచుకు పడుతుండగా నేడు భూకంపం కూడా సంభవించింది. 5.1 తీవ్రతతో ప్రకంపనలు సంభవించినట్లు అమెరికా జియాలాజికల్ సర్వే సంస్థ పేర్కొంది. ఈ భూకంప కేంద్రం వెంచూరా, శాంటా బార్బర మధ్య ఒజైలో వద్ద ఉన్నట్లు గుర్తించారు. ప్రాణనష్టంపై ఎటువంటి సమాచారం లేదని వెంచురా, శాంటా బార్బర మధ్య ఒజైలో వద్ద ఉన్నట్లు గుర్తించారు. ప్రాణనష్టంపై ఎటువంటి సమాచారం లేదని వెంచురా కౌంటీ షరీఫ్ సోషల్ మీడియాలో వెల్లడించారు. ఈ భూప్రకంపనలను లాస్ ఏంజెలెస్ సమీప ప్రాంతాల్లోను గమనించారు. ఆ తర్వాత కూడా 3.1, 3.6 తీవ్రతతో మరో రెండు ప్రకంపనలు వచ్చినట్లు గుర్తించారు. మరోవైపు హిల్లరీ తుఫాను కారణంగా దక్షిణ కాలిఫోర్నియాలోని చాలా చోట్ల కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. దాదాపు 2.6 కోట్ల మంది ఈ తుఫాను దెబ్బకు ప్రభావితమయ్యారు. గత 84 ఏళ్లలో రాష్ట్రాన్ని ఈ స్థాయి తుఫాను తాకలేదు. లాస్‌ఏంజెలెస్, ఎడారి ప్రాంతాలైన డెత్‌వ్యాలీ, పామ్‌స్ప్రింగ్‌లో వరదలు వచ్చేలా చేసింది. దీంతో స్టేట్ ఆఫ్ ఎమర్జెన్సీ ప్రకటించారు. ఇప్పటికే ఫెడరల్ ప్రభుత్వ సాయం అందించాలని అధ్యక్షుడు జోబైడెన్ పేర్కొన్నారు. సోమవారం ఈ తుఫాను ఉత్తర దిశగా కదిలి నెవాడాకు చేరుతుందని అంచనావేశారు. అతి భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని అంచనావేస్తున్నారు. దీంతో మెరుపు వరదలు, కొండచరియలు విరిగిపడటం వంటి ఘటనలు చోటు చేసుకుంటాయని నేషనల్ వెదర్ సర్వీస్ హెచ్చరికలు జారీ చేసింది. ఒరెగాన్, ఇదాహుల్లో 5 సెంటీమీటర్ల వర్షం కురిసే అవకాశం ఉందని చెబుతున్నారు. మెక్సికోలో కొండచరియలు విరిగిపడి ఒక వ్యక్తి మృతిచెందాడు. లాస్ ఏంజెలెస్ యూనిఫైడ్ స్కూల్ డిస్ట్రిక్ట్‌ను తెరవరని ప్రకటించారు. అమెరికాలోని రెండో అతిపెద్ద స్కూల్ డిస్ట్రిక్ట్ ఇదే. ఇక్కడ ప్రధానమైన మూడు రహదారులను మూసివేశారు. పామ్‌స్ప్రింగ్స్‌లో దాదాపు ఆరెనెలల్లో కురిసే వర్షం కేవలం ఆరు గంటల్లో కురిసినట్లు రికార్డులు చెబుతున్నాయి.

# అత్యాచారం వల్ల తల్లికావడం కోలుకోలేని గాయమే

## 27 వారాల గర్భవిచ్ఛిత్తికి సుప్రీం అనుమతి



**న్యూఢిల్లీ, 21:** వైవాహిక బంధానికి వెలుపల తన సమ్మతి లేకుండా బలవంతంగా గర్భం దాల్చాల్సి రావడం కోలుకోలేని గాయం లాంటిదేనని, ఆ పరిస్థితి తీవ్ర మనోవేదనకు గురిచేస్తుందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. సామూహిక అత్యాచారానికి గురై, గర్భం దాల్చిన మహిళ తన 27 వారాల గర్భాన్ని విచ్ఛిత్తి చేసుకునేందుకు కోర్టు అనుమతించింది. ఈ సందర్భంగా బాధిత మహిళ కేసులో గుజరాత్ హైకోర్టు వ్యవహరించిన తీరును సర్వోన్నత న్యాయస్థానం తప్పుపట్టింది. మన వివాహ వ్యవస్థలో ఓ మహిళ తల్లవడం అనేది ఆ దంపతులకే కాదు, వారి కుటుంబసభ్యులకు అత్యంత సంతోషకరమైన విషయం. కానీ వివాహ బంధానికి వెలుపల తన సమ్మతి లేకుండా గర్భం దాల్చడం అనేది ఆ మహిళ జీవితానికి హానికరం. ముఖ్యంగా అత్యాచారం కారణంగా గర్భం రావడం బాధిత మహిళను తీవ్ర వేదనకు గురిచేస్తుంది. ఇది ఆమె శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఓ మహిళ లైంగిక దాడిని ఎదుర్కోవడమే అత్యంత బాధాకరమంటే దాని ఫలితంగా ఆమె గర్భం దాల్చడం కోలుకోలేని గాయమే అవుతుంది అని జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ కేసులో బాధిత మహిళ గర్భవిచ్ఛిత్తికి గుజరాత్ హైకోర్టు అనుమతించకపోవడం సరికాదని సుప్రీంకోర్టు ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. బాధిత మహిళ వ్యథ, వైద్య రిపోర్టులను పరిగణనలోకి తీసుకుని ఆమె తన 27 వారాల గర్భాన్ని తొలగించుకునేందుకు సుప్రీంకోర్టు అనుమతిచ్చింది. రేపే ఆమె ఆసుపత్రిలో చేరాలని ఆదేశించింది. ఒకవేళ, విచ్ఛిత్తి ప్రక్రియ సమయంలో పిండం సజీవంగా ఉంటే ఇంక్యుబేషన్‌లో పెట్టి సంరక్షించాలని సూచించింది. ఆ తర్వాత చట్టప్రకారం ఆ చిన్నారి సంరక్షణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం చూసుకోవాలని వెల్లడించింది.

# అధికారంలోకి వస్తే.. భారత్‌పై ప్రతీకార పన్ను

## ట్రంప్ నోట మళ్లీ అదే మాట



**వాషింగ్టన్, ఆగస్టు 21:** అమెరికా పాలనా పగ్గాల కోసం పోటీపడుతున్న మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారత్‌తో సుంకాల' తెరపైకి తీసుకొచ్చారు. కొన్ని అమెరికా ఉత్పత్తులపై భారత్ అత్యధిక పన్నులు విధిస్తోందని ఆరోపించిన ఆయన 2024 అధ్యక్ష ఎన్నికల్లో తాను అధికారంలోకి వస్తే ఢిల్లీపై ప్రతీకార పన్నులు విధిస్తానని బెదిరింపులకు దిగారు. 2019లో ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో భారత్‌ను ఆయన 'టారిఫ్ కింగ్' అని పేర్కొన్న విషయం విదితమే. ఈ క్రమంలోనే భారత్‌కు జీఎస్‌పిని రద్దు చేశారు. ఈ హోదా వల్ల భారత్ మార్కెట్లలోకి సమాన, హేతుబద్ధ సంధానత లభించలేదని ఆయన ఆరోపించారు. జీఎస్‌పి (జనరలైజ్డ్ సిస్టమ్ ఆఫ్ ప్రిఫరెన్స్) కింద అమెరికాకు అర్హత గల అభివృద్ధి చెందుతున్న దేశాలు సుంకం రహిత ఎగుమతులు చేయడానికి వీలుంటుంది. తాజాగా ఈ సుంకాల అంశాన్ని మరోసారి ప్రస్తావించిన ట్రంప్, భారత పన్ను రేట్లపై మళ్లీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'హార్లే-డేవిడ్‌సన్ లాంటి అమెరికా ఉత్పత్తులపై భారత్ పెద్దమొత్తంలో టారిఫ్‌లు విధిస్తోంది. అక్కడ 100శాతం, 150శాతం, 200 శాతం పన్నులు ఉన్నాయి. ఇలా అయితే మన కంపెనీలు భారత్‌లో ఎలా వ్యాపారం చేయగలవు? మనం వారి దేశానికి వెళ్లి అక్కడే ప్లాంట్‌ను నిర్మిస్తే, మనకు టారిఫ్‌లు ఉండవు. అలా చేయాలనే భారత్ కోరుకుంటోంది' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. 'మన ఉత్పత్తులకు భారత్ 200 శాతం పన్నులు వసూలు చేస్తుంటే మనం మాత్రం వారి ఉత్పత్తులకు ఎలాంటి సుంకాలు విధించకూడదా? అది సరికాదు. మనం పన్నులు కడితే వారి నుంచి కూడా వసూలు చేయాల్సిందే. 2024 అధ్యక్ష ఎన్నికల్లో నన్ను గెలిపించి అధికారంలోకి తీసుకొస్తే, భారత్‌పై పరస్పర సమానమైన ప్రతీకార పన్నును విధిస్తాను' అని ట్రంప్ హెచ్చరించారు. ట్రంప్ హయాంలో భారత్‌కు రద్దయిన జనరలైజ్డ్ సిస్టమ్ ఆఫ్ ప్రిఫరెన్స్ (జీఎస్‌పి) హోదాను పునరుద్ధరించేందుకు ఇరు దేశాల మధ్య ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి. 2024 అధ్యక్ష ఎన్నికల కోసం రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వానికి పోటీపడుతున్న ట్రంప్, ప్రైమరీ డిబేట్లకు తాను హాజరుకాబోనని వెల్లడించారు. ఈ బుధవారం జరిగే రిపబ్లికన్ ప్రెసిడెన్షియల్ ప్రైమరీ డిబేట్‌లో తాను పాల్గొనట్లేదని తెలిపారు. భవిష్యత్తులో జరిగే డిబేట్లకు కూడా రాబోనని చెప్పారు. 'నేనెవరో ఎంత విజయవంతంగా అధ్యక్ష పదవిని నిర్వర్తించానో ప్రజలందరికీ తెలుసు. అందువల్ల నేను చర్చలు చేపట్టాల్సిన అవసరం లేదు' అని ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియా ఖాతాలో రాసుకొచ్చారు. సాధారణంగా రిపబ్లికన్ పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీ చేసే నేతల మధ్య దశల వారీగా బహిరంగ డిబేట్‌లు జరుగుతుంటాయి.

# విమానంలో మహిళా సిబ్బందికి లైంగిక వేధింపులు - ప్రయాణికుడి అరెస్ట్

**బెంగళూరు, ఆగస్టు 21:** విమానాల్లో మహిళా సిబ్బందిపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న ఘటనలు ఇటీవలి కాలంలో తరచుగా చోటుచేసుకుంటున్నాయి. తాజాగా మాలే నుంచి బెంగళూరు బయల్దేరిన విమానంలో ఓ ప్రయాణికుడు మహిళా సిబ్బందిని లైంగిక వేధింపులకు గురి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ ఘటనపై విమానయానసంస్థ ఫిర్యాదు చేయడంతో ప్రయాణికుడిని బెంగళూరు పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు, విమానయాన సంస్థ తెలిపిన వివరాల ప్రకారం ఇండిగోఫ్లైట్ 6ఈ 1128 విమానం మాలే నుంచి బెంగళూరుకు బయల్దేరింది. విమానంలో మాల్దీవులకు చెందిన అక్రమ్ అహ్మద్ అనే ప్రయాణికుడు మద్యం కావాలని మహిళా సిబ్బందిని కోరాడు. అతనికి మద్యం గ్లాసు ఇచ్చేందుకు వెళ్లిన సమయంలో ఆమెను అసభ్యకరరీతిలో తాకుతూ వేధింపులకు గురిచేశాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అక్రమ్ ప్రవర్తనను గమనించి ప్రశ్నించేందుకు వచ్చిన మిగతా మహిళా సిబ్బందిని అసభ్య పదజాలంతో దూషిస్తూ వారిని కూడా లైంగిక వేధింపులకు గురిచేసినట్లు ఫిర్యాదులో తెలిపారు. విమానం బెంగళూరు చేరుకున్న అనంతరం మహిళా సిబ్బంది సిఐఎస్‌ఎఫ్ అధికారులకు సమాచారం అందించడంతో అక్రమ్‌ను అదుపులోకి తీసుకుని స్థానిక పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై ఇండిగో సిబ్బంది ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. కొద్దిరోజుల క్రితం ఢిల్లీ నుంచి ముంబయి వెళుతున్న స్పైస్‌జెట్ విమానంలో ఓ ప్రయాణికుడు మహిళా క్యాబిన్ సిబ్బందితో పాటు తోటి మహిళా ప్రయాణికులను లైంగిక వేధింపులకు గురిచేశాడు. వారిని అనుచిత రీతిలో ఫొటోలు, వీడియోలు తీస్తూ వేధించాడు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో ఢిల్లీ పోలీస్, పౌరవిమానయాన సంస్థలకు ఢిల్లీ మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసింది.

# ఇండియా కూటమి ముంబయి భేటీకి వెళతాం ఆప్ కన్వీనర్ ఢిల్లీ సిఎం కేజ్రీవాల్


**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** మహారాష్ట్ర రాజధాని ముంబయిలో ఈనెలాఖరులోజరిగే ఇండియా కూటమి సమావేశానికి హాజరవుతామని ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తెలిపారు. ముంబయి సదస్సుకు వెళతామని, సమావేశం వివరాలు కూడా మీకే చెపుతామంటూ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఢిల్లీ సిఎం వెల్లడించారు.



ఈనెల 31, సెప్టెంబరు 1వ తేదీల్లో ముంబయిలో ఇండియా కూటమి సమావేశాలు జరగనున్నాయి. ఇప్పటికి రెండు విడతలు పూర్తయిన ఈ సమావేశం మూడోసారి ముంబయిలో జరగనున్నట్లు తేలింది. ఈ కూటమి సదస్సుకు ఈసారి ఉద్ధవ్ థాకరే శివసేన పార్టీ ఆతిథ్యం ఇస్తోంది. బెంగళూరు సమావేశం తరహాలోనే ముంబయి సమావేశం కూడా జరుగుతోంది. ఈ సమా వేశంలోనే పార్టీలు తమతమ మధ్య ఉన్న అభిప్రాయభేదాలపై చర్చించుకుంటారని తెలిసింది. ఎన్సీపీ శరద్‌పవార్ పార్టీ, థాకరే శివసేనవర్గాలు సంయుక్తంగా ఈ సదస్సుకు ఆతిథ్యం ఇస్తున్నాయి. ఇండియా బ్లాక్ మొదటి సమావేశం జూన్‌నెలలో పాట్నాలో జరిగింది. రెండో విడత భేటీ బెంగళూరులోజరిగిన సంగతి తెలిసిందే. బెంగళూరు సమావేశంలోనే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే అపోజిషన్ బ్లాక్‌పేరును ప్రకటించారు. భారత జాతీయ అభివృద్ధి సమ్మిళిత కూటమి (ఇండియా)గా పేరును ప్రకటించారు. 26 పార్టీలు నాలుగు గంటల పాటు చర్చించిన అనంతరం ఈ పేరును ప్రకటిం చారు. మొత్తం 11 మంది సభ్యుల కమిటీ సమ న్వయంకోసం ఏర్పాటవుతుందని, కన్వీనం 'పేరును వచ్చే సమావేశంలోనే ప్రకటిస్తామని తెలిపారు. కాంగ్రెస్, టిఎంసి, డిఎంకె, ఆప్, జెడియు, ఆర్జెడి, జెఎంఎం, ఎన్సీపీ పవార్, శివసేన థాకరే, ఎస్‌పి, ఎన్సీ, పిడిపి, సిపిఎం, సిపిఐ ఆరెల్డీ, ఎండిఎంకె, కొంగునాడు మక్కదీఏశీయ కట్చి, విసికె, ఆర్‌ఎస్‌పి, సిపిఐఎంఎల్ లిబరేషన్, ఫార్వార్డ్ బ్లాక్, ఐయుఎంఎల్, కేరళ కాంగ్రెస '(జోసెఫ్)'కేరళ కాంగ్రెస్(మణి), అప్నాదళ్ (కామెరవాడి), ఎంఎంకె పార్టీలు సభ్యులుగా ఉన్న సంగతి తెలిసిందే.

# నా భర్త రాజకీయ జీవితం కిరాతకంగా ముగిసింది:సోనియా

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 79వ జయంతిని పురస్కరించుకుని ఢిల్లీలో జరిగిన ఓ అవార్డు కార్యక్రమంలో తన భర్త రాజకీయ జీవితం అత్యంత క్రూరంగా ముగిసిందని చెబుతూ భావోద్వేగానికి లోనయ్యారు కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ. భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 79వ జయంతి సందర్భంగా వీర్ భూమిలో ఆయనకు నివాళులర్పించి ఢిల్లీలోని జవహర్ భవన్‌లో జరిగిన జాతీయ సద్భావన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. సోనియా గాంధీ. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే, మరికొంత మంది కాంగ్రెస్‌నేతలు పాల్గొన్నారు. 25వ జాతీయ సద్భావన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సోనియా గాంధీ గురించి మాట్లాడుతూ, నా భర్త రాజీవ్ గాంధీ రాజకీయ జీవితం చాలా తొందరగా అత్యంత కిరాతకంగా ముగిసినప్పటికీ ఆయన ఈ కొంత కాలంలోనే ఎవ్వరికి సాధ్యం కాయాన్ని ఎన్నో ఘనతలు సాధించారన్నారు. ఆయనకు దొరికిన కొద్దిపాటి సమయంలోనే దేశం కోసం, ముఖ్యంగా మహిళా సాధికారత కోసం ఎంతో చేశారని జ్ఞాపకముచేశారు. రాజీవ్ గాంధీ ముందుచూపుతో వ్యవహరించడం వల్లనే ఈ రోజు దేశవ్యాప్తంగా పంచాయతీల్లోనూ, మున్సిపల్ కార్యవర్గాల్లోనూ మహిళలు సుమారు 15 లక్షల మందిద ఉన్నారన్నారు. ఇదంతా ఆనాడు రాజీవ్ గాంధీ పంచాయతీల్లోనూ, మున్సిపాలిటీల్లో మహిళలకు మూడో వంతు స్థానం కల్పించడానికి చేసిన కృషి ఫలితమేనన్నారు. అలాగే ఓటు హక్కును 21యేళ్ల నుంచి 18 యేళ్లకు కుదించిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా సోనియా గాంధీ ప్రస్తుత పరిస్థితుల గురించి వివరిస్తూ మత సామరస్యాన్ని చెడగొట్టి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ విద్వేషాలను రెచ్చగొట్టడమే ప్రధాన ఎజెండాగా చేసుకుంటున్నారు. వీరికి మరికొంత మంది మద్దతు తెలపడం చాలా ఆశ్చర్యంగా అనిపిస్తుందన్నారు. రాజీవ్ గాంధీ మత, జాతి, భాష, సంస్కృతులను సున్నితమైన అంశాలుగా చెబుతూ వీటిని అందరం కలిసి పండగలా నిర్వహించుకుంటేనే జాతి ఐక్యత సాధ్యమని నమ్మేవారన్నారు. దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ తన తల్లి ఇందిరా గాంధీ మరణానంతరం 40యేళ్ల వయసులో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన 1989 డిసెంబరు 2 వరకు ఆ పదవిలో కొనసాగారు. 1944, ఆగస్టు 24న జన్మించిన ఆయన ఎల్టీటిఇ ఆత్మాహుతి దాడిలో 1991, మే 21న మృతి చెందారు. ఈ జాతీయ ప్రధాని రాజీవ్ గాంధీ తన తల్లి ఇందిరా గాంధీ మరణానంతరం 40యేల్ల వయసులో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన 1989 డిసెంబరు 2 వరకు ఆ పదవిలో కొనసాగారు. 1944, ఆగస్టు 24న జన్మించిన ఆయన ఎల్టీటిఇ ఆత్మాహుతి దాడిలో 1991, మే 21న మృతి చెందారు. ఈ జాతీయ సద్భావనా అవార్డు 2021-22 సంవత్సరానికి గాను రాజస్థాన్‌లోని గురుకుల పాఠశాల బానస్థలి విద్యాపీఠ్ మహిళల గురుకుల సంస్థకు అందచేశారు. ఆ సంస్థ తరపున సిద్ధార్ధ శాస్త్రి మాజీ ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు.



# తీరానికి కొట్టుకొచ్చిన 250 కేజీల డ్రగ్స్!



**ముంబయి, ఆగస్టు21:** మహారాష్ట్ర లోని రత్నగిరి జిల్లాలో గత వారం రోజులుగా తీర ప్రాంతాలకు పెద్ద ఎత్తున మాదకద్రవ్యాలు కొట్టుకొచ్చాయి. ఆరు రోజుల్లో 250 కేజీలకు పైగా హాశీష్‌ను కస్టమ్స్ విభాగం స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు సోమవారం వెల్లడించారు. ఆగస్టు 14 నుంచి 19వ తేదీ మధ్య కర్దే, లద్ఘర్, కెల్షి, కొల్తారే, మురుద్, బురోంది, బోరియా బీచ్‌లు, దభోల్ క్రీక్ నుంచి ఈ మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. తొలుత కర్దే బీచ్‌లో ఆగస్టు 14వ తేదీన 12 కేజీల బరువున్న పది ప్యాకెట్లను గుర్తించారు. వాటిని పరిశీలించగా హాశీష్ డ్రగ్స్ అని తేలినట్లు అధికారులు తెలిపారు. ఆ తర్వాత వరుసగా మిగతా బీచ్‌ల్లోనూ ఈ ప్యాకెట్లను గుర్తించినట్లు తెలిపారు. అఫ్ఘానిస్థాన్ నుంచి ఈ డ్రగ్స్ వచ్చినట్లు కస్టమ్స్ డిపార్ట్‌మెంట్ అధికారులు అనుమానిస్తున్నారు. విదేశీ నౌకల నుంచి ఇది సముద్రంలో పడిపోయి ఉంటుందని, లేదా ఉద్దేశపూర్వకంగా స్మగ్లింగ్ కోసం దీన్ని పడేసి వెళ్లిపోయి ఉంటారని భావిస్తున్నారు. స్థానికుల సమాచారంతో ఈ మాదకద్రవ్యాలను గుర్తించిన అధికారులు ఈ ప్రాంతాల్లో మరిన్ని సోదాలు చేపడుతున్నారు. తీర ప్రాంతాల్లో ఇలాంటి అనుమానాస్పద ప్యాకేజీలు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని స్థానికులకు సూచిస్తున్నారు.

# గుజరాత్ హైకోర్టులో ఏం జరుగుతోంది? సుప్రీంకోర్టు ఫైర్

**గాంధీనగర్, ఆగస్టు 21:** మన దేశంలో కింది కోర్టులు ఇచ్చిన తీర్పుల్ని సవరించి హైకోర్టులు తీర్పులు ఇవ్వడం చూస్తూనే ఉన్నారు. అలాగే కింది కోర్టులు ఇచ్చిన తీర్పుల్ని సమర్థిస్తూ హైకోర్టులు ఉత్తర్వులు ఇవ్వడం కూడా చూశాం. కానీ గుజరాత్ హైకోర్టు మాత్రం గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు భిన్నంగా మరో తీర్పు ఇచ్చి వివాదంలో చిక్కుకుంది. ఈ వ్యవహారం కాస్తా సుప్రీంకోర్టులో విచారణకు రావడంతో అత్యున్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇంతకీ ఏం జరిగిందంటే..ఓ అత్యాచార బాధితురాలు తన గర్భాన్ని తొలగించుకోవడానికి అనుమతి కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన గుజరాత్ హైకోర్టు దీన్ని తోసిపుచ్చింది. దీనిపై ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం పలు కీలక అంశాల్ని ప్రస్తావించింది. ముఖ్యంగా గతంలో తాము చేసిన తీర్పుకు వ్యతిరేకంగా గుజరాత్ హైకోర్టు తీర్పు ఇవ్వడాన్ని తీవ్రంగా తప్పుబట్టింది. గుజరాత్ హైకోర్టులో ఏం జరుగుతోందని ఈ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రశ్నించింది. భారతదేశంలోని ఏ కోర్టు కూడా ఉన్నత న్యాయస్థానం ఆదేశాలకు వ్యతిరేకంగా ఉత్తర్వులు ఇవ్వదు. ఇది రాజ్యాంగ తత్వశాస్త్రానికి కూడా విరుద్ధమని జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. రేప్ బాధితురాలు గర్భం తొలగించుకోవడానికి గుజరాత్ హైకోర్టు నిరాకరించడంపై సుప్రీం ధర్మాసనం ఆశ్చర్యం వ్యక్తంచేసింది. గుజరాత్ ప్రభుత్వం తరపున వాదిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, కేవలం క్లరికల్ ఎర్రర్ సరిదిద్దేందుకే హైకోర్టు ఈ ఉత్తర్వులు జారీచేసిందని సుప్రీంకోర్టుకు తెలిపారు. హైకోర్టు గత ఆదేశాల్లో క్లరికల్ లోపం ఉందని, అది తాజాగా పరిష్కరించినట్లు పేర్కొన్నారు. ఇది కేవలం అపార్థం వల్లేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈ ఆదేశాలు వెనక్కి తీసుకోవాలని హైకోర్టును కోరతా మన్నారు. దీనిపై మండిపడిన సుప్రీంకోర్టు, అత్యాచార బాధితురాలి పిటిషన్‌పై నిర్ణయం తీసుకోవడంలో హైకోర్టు చేసిన జాప్యంతో ఆమె విలువైన సమయం వృథా అయిందని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. హైకోర్టు అలసత్వాన్ని తప్పు బడుతూ సుప్రీంకోర్టు గుజరాత్ ప్రభుత్వంతో పాటు ఇతరులకూ నోటీసులు జారీచేసింది.

# చిన్నారులను చిదిమేసిన నర్సుకు జీవించినంతకాలం జైలుశిక్ష

**లండన్, ఆగస్టు 21:** లండన్ ఆసుపత్రిలో చిన్నారులకు విషపు ఇంజక్షన్లు ఇచ్చి హతమార్చిన నర్సుకు జీవించినంతకాలం జైలుశిక్షను విధించారు. కొత్తగా జన్మించిన ఏడుగురు పసికందులపై విషప్రయోగంచేసి హత్యచేసినందుకుగాను మాంచెస్టర్‌న్యాయమూర్తి ఈఆదేశాలు జారీచేసారు. లక్కీ లెట్‌బీ అనే నర్సు ఈ ఘాతుకానికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఇలాంటి హేయకరమైన నేరాలకు సంబంధించి నిందితులను ఉపేక్షించడం న్యాయబద్ధం కాదని జడ్జి అభిప్రాయపడ్డారు. ఇక జీవితకాలంలో ఆమెను ఎప్పటికీ విడుదలచేయకూడదని కూడా జడ్జి అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్క నేరానికి గాను నిందితురాలు తన మిగిలిన జీవితం మొత్తం జైలులోనే గడపాలనిజడ్జి జేమ్స్ గాస్‌తీర్పు చెప్పారు. 33 ఏళ్ల లెట్బీ ఉద్దేశ్యపూర్వకంగానే ఈ ఘోరానికి పాల్పడిందని, పైశాచిక ప్రవృత్తి ఆమెలోపేరుకుని ఉన్నదని, ఆమె చేసిననేరాలకు బాధ్యత వహించడం కూడా లేదని జడ్జి పేర్కొన్నారు. ఆమెచేతిలో చిన్నారులు తీరనిబాధ అనుభవించి ఉంటారని అన్నారు. ఈ చిన్నారులకు సంబంధించిన లెట్‌బీ మెడికల్‌రికార్డులను కూడా తస్కరించి తన వద్దనేభద్రపరుచుకుంది. పోలీసులు ఆమె ఇంట్లో తనిఖీచేసినసందర్భంగా ఇవన్నీ బయటపడ్డాయి. ఆమె క్షమాపణకు అర్హురాలు కాదని, ఎలాంటి రాజీ ప్రశ్నేలేదని జడ్జి స్పష్టంచేసారు. ఈ శిక్షతోపాటే మరో 70 మంది నేరస్తులు ఇదేవిధమైన జీవితకాల శిక్షను బ్రిన్‌లో అనుభవిస్తున్నారు. అంతకుముందు మైరా హిండ్లే అనే మహిళ కూడా ఇదేవిధమైన శిక్షపడింది. 1960లో తన బాయ్‌ఫ్రెండ్‌తోకలిసి ఐదుగురు చిన్నారులను హతమార్చింది. సీరియల్ కిల్లర్స్ రోజ్‌వెస్ట్, జోన్నా డెన్ని, హిండ్లీ వంటివారు జైలులోనే 2002లో చనిపోయారు. ఒక వైద్యుడు హరాల్డ్ షిప్‌మాన్ 15 మంది రోగులను హత్చేయేసారన్న అనుమానంపై ఆతడికి సైతం జీవితకాలపు శిక్ష విధించారు.

అధికారికంగా 15 అని చెపుతున్నా సుమారు 250మందికిపైగా హత్యచేసినట్లు అధికారులు దర్యాప్తులో తేల్చారు.



# స్నేహితుడి కుమార్తెపై లైంగిక దాడి ఢిల్లీ స్త్రీశిశుసంక్షేమశాఖ అధికారి, భార్య అరెస్టు

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** స్నేహితుడి కుమార్తెను తానే సాకుతానని నమ్మబలికి తన ఇంటికి తెచ్చుకున్న ఢిల్లీ స్త్రీశిశుసంక్షేమశఖ అధికారిపై పోక్సో కేసునమోదయింది. ఢిల్లీ ప్రభుత్వశాఖలో డిప్యూటి డైరెక్టర్‌గా పనిచేస్తున్న ప్రేమోదయ్ ఖాఖా ఆతని భార్యను నిందితులుగా గుర్తించి అరెస్టుచేసారు. పదేపదే ఆమెపైలైంగిక దాడి చేయడంతోపాటు గర్భస్రావానికి ప్రయత్నించారని నిందితుడిభార్యపైనా కేసులునమోదయ్యాయి. 51 ఏళ్ల ప్రేమోదయ్‌ఖఖాతోపాటు ఆతనిభార్య సీమా రాణిని అరెస్టుచేసామన్నారు. సీమారాణికి ఈ సంఘటనలు మొత్తం తెలుసునని, అంతేకాకుండా గర్భం దాల్చిన టీనేజి యువతికి గర్భనిరోధక మాత్రలిచ్చి గర్భస్రావానికి ప్రయత్నించిందని సీనియర్ ఢిల్లీపోలీస్ అధికారి సాగర్‌సింగ్ ఖల్సి చెప్పారు. నిందితుడు కూడా స్థానిక గార్డియన్‌గా ఉన్నాడు. అరెస్టుకు ముందే ఖాఖాను తన పోస్టునుంచి సస్పెండ్‌చేసారు. అరవింద్‌కేజ్రీవాల్ ఢిల్లీ పోలీస్ వ్యవస్థ తాత్సారంచేస్తోందన్న విమర్శలపై పోలీస్ స్పందించి అరెస్టుచేసారు. ఖాకాను ఈ చట్టం పరిధిలో గరిష్ఠ శిక్ష వేయాలన్నారు. ఢిల్లీ మంత్రి అతిషి మాట్లాడుతూ తమ ముఖ్యమంత్రి డిడిని సస్పెండ్‌చేసారని, ఇపుడు పోలీసులు వంతు అని పేర్కొన్నారు. పలుదఫాలుగా నిందితుడు 14 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారంచేసాడని, దీనితో ఆమె గర్భవతిగా మారిందని, ఇది తెలిసిన ఖాఖా భార్య అబార్షన్ పిల్స్ ఇచ్చారని పోలీసులు తెలిపారు. 2020 నవంబరు నుంచి 2021 జనవరి మధ్యకాలంలో ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తెలిపారు. ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ ఆసుపత్రి వైద్యులకు ఈ బాలిక తనపై జరిగిన తీరును వివరించడంతో మొత్తం వెలుగులోకి వచ్చింది.



# పాస్‌పోర్టును నమిలేసిన శునకం..చిక్కుల్లో పడ్డ వరుడు!

**వాషింగ్టన్, ఆగస్టు 21:** ఒక శునకం చేసిన పనికి ఏకంగా పెళ్లి ఆగిపోయే పరిస్థితి ఏర్పడింది. కొన్ని రోజుల్లో పెళ్లి చేసుకునేందుకు వేరే దేశానికి వెళ్లాలనుకున్న వరుడి పాస్‌పోర్ట్‌ను పెంపుడు శునకం నమిలేసింది. దీంతో ఆ వ్యక్తి చిక్కుల్లో పడ్డాడు. ఈ ఘటన అమెరికాలో చోటు చేసుకొంది. డొనాటో ఫ్రాట్టరోలిస్ అనే వ్యక్తికి మాగ్దా మగ్రీస్ అనే యువతితో వివాహం నిశ్చయమైంది. ఈ మేరకు వారు ఇటలీలో పెళ్లి చేసుకోవాలనుకున్నారు. వేడుక ఏర్పాట్లలో భాగంగా బయటకు వెళ్లారు. ఈ సమయంలో డొనాటో పెంపుడు శునకం అతడి పాస్‌పోర్టును నమిలేసింది. ఇంటికి చేరుకున్న అనంతరం కుక్క చేసిన పనిని చూసి అందరూ కంగుతిన్నారు. దీంతో వరుడు స్థానిక అధికారుల దగ్గరికి పరుగులు పెట్టాడు. ప్రత్యామ్నాయం కోసం సహాయం కోరాడు. 'ఆగస్టు 31న ఇటలీలో నా వివాహం జరగనుంది.

# సిఎం ప్రసంగం పరనింద, ఆత్మస్తుతి సమ్మేళనం

## టిడిపి ఎమ్మెల్సీ అశోక్‌బాబు ధ్వజం

**అమరావతి, ఆగస్టు 21,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి ఎన్జీఓస్ 21 రాష్ట్ర మహాసభలకు హాజరైన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆయన ప్రసంగంలో ఉద్యోగులకు సంబంధించిన అంశాలకంటే రాజకీయ అంశాలను ఎక్కువగా ప్రస్తావించటం హాస్యాస్పందంగా ఉందని ఎమ్మెల్సీ అశోక్‌బాబు విమర్శించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆయన హయాంలో చేసుకున్న పనులు ఏమైనా ఉంటే చెప్పుకోవటంలో తప్పులేదు కానీ, గత ప్రభుత్వంలో ఉద్యోగులకు ఏదో అన్యాయం జరిగిపోయిందని చెప్పటం మాత్రం చాలా విడ్డూరంగా ఉందన్నారు. ఇవాళ ఆయన చెప్పిన అబద్ధాలు, దుష్ప్రచారాలు బహుశా ఆయన ఏ ఇతర రాజకీయ వేదికపై చెప్పలేదనేది మా అనుమానం అన్నారు. ఆయన ప్రభుత్వం ఏంచేస్తోంది, ఏం చేయబోతోంది అనేది ఎక్కడ ప్రస్తావించలేదన్నారు. ఉద్యోగ సంఘ నాయకులు కూడ సిఎంకు భజనపరులుగా మాట్లాడటం నా సర్వీసులో ఎపుడూ చూడలేదన్నారు. వైకాపా కార్యకర్తలు కూడ ఇలాంటి ఘోరమైన భజన చేయరని అన్నారు. మహాసభలకు 20వేల మంది ఉద్యోగులు వచ్చారని అధ్యక్షుడు బండిశ్రీనివాస్ చెప్పారని, వచ్చినవారంతా ఎన్జీఓలా? అంటూ సవాల్ చేస్తున్నానని అన్నారు. బస్సులు ఏర్పాటుచేసిన ఖర్చు సంఘం పెట్టిందా అని ప్రశ్నించారు. జిపిఎస్‌ను స్వాగతిస్తున్నామని బండి శ్రీను చెబుతున్నారని, ఇంతకంటే దౌర్భాగ్యం లేదన్నారు. పోరాటం చేయ కుండా జిపిఎస్‌ను



ఆహ్వానిస్తున్నామని చెప్పటం అనేది దారుణమైన పరిస్థితి అన్నారు. వైకాపా కార్యకర్తలంటే దిగజారి సంఘాన్ని తాకట్టుపెట్టి విజయవాడలో సమావేశం ఏర్పాటుచేశారని అన్నారు. ఉద్యోగుల సంక్షేమం, వారి భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ఏరకమైన చర్యలు జరగలేదనేది సభావేదికగా అందరూ గమనించటం జరిగిందన్నారు. వచ్చిన ఉద్యోగుల్లో ఏ ఒక్కరూ కూడ సంతృప్తిగా లేరనేది వాస్తవం అన్నారు. సిఎం తన ప్రసంగంలో చంద్రబాబుపై అబద్ధపు విమర్శలుచేయటంతోనే సరిపోయిం దన్నారు. జగన్‌రెడ్డి ఉద్యోగుల డబ్బు రూ.840 కోట్లు దొంగిలించారని కేంద్రమంత్రే చెప్పా రన్నారు. ఉద్యోగుల అనుమతి తీసుకోకుండా సిఎం వారిని ఉద్ధరించారని చెప్పటం పచ్చిమోసం కాదా అనిప్రశ్నించారు. విశాఖలో ప్రభుత్వ భూములు, కార్యాలయాలు తాకట్టుపెట్టి రూ.25వేల కోట్లు అప్పులు చేశారని, విద్యుత్ ఉద్యోగుల ఫండ్స్ రూ.12 వేల కోట్లను ఎపి బేవరేజెస్ కార్పొరేషన్‌కు మళ్లించారని అన్నారు. ఉద్యోగులతో చెప్పకుండా సెబీ అనుమతి లేకుండానే జగన్‌రెడ్డి ఈపనిచేశారన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం సొమ్ముకాజేశారని, రెక్కాడితేగానీ డొక్కాడని భవన నిర్మాణ కార్మికుల సొమ్ము రూ.1200 కోట్ల స్వాహా చేశారని ధ్వజమెత్తారు.. ఈ విధంగా నాలుగున్నరేళ్లలో జగన్‌రెడ్డి చేయని ఆర్థిక అరాచకం లేదన్నారు. సిఎం స్థానంలో ఉండి నిస్సిగ్గుగా నిర్భయంగా అబద్ధాలు చెప్పటం జగన్‌రెడ్డికే సాధ్యమైందన్నారు.

తన ప్రభుత్వం ప్రతినెలా ఠంచనుగా ఒకటోతేదీన రాష్ట్రంలోని ఉద్యోగులందరికీ జీతాలు ఇచ్చినట్లు జగన్‌రెడ్డి నిరూపించగలరా? అని ప్రశ్నించారు. 2019 ఫిబ్రవరి, 2023 ఫిబ్రవరిలో జీతాలు, పెన్షన్ల చెల్లింపుల వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయగలరా అని సవాల్ విసిరారు. సిఎం ఎన్ని అబద్ధాలు చెప్పినా,

ఎంత దుష్ప్రచారం చేసినా ఉద్యోగులు తెదేపాని ఆదరిస్తున్నారని అనటానికి మూడు ఎమ్మెల్సీల గెలుపే నిదర్శనమన్నారు.

ఫిబ్రవరి 2019లో ఉద్యోగుల శాలరీ బిల్లు ఎంతో, 2023 ఫిబ్రవరికి ఎంత ఉందో తక్షణమే సిఎం శ్వేతపత్రం విడుదల చేయాలని అశోక్‌బాబు డిమాండ్ చేశారు.

# రైల్వే డీజిల్ షెడ్డు ప్రమాదంలో మృతిచెందిన కార్మికుడి బకాయిల చెల్లింపు

## - కుటుంబ సభ్యుల సూచన మేరకు ఉద్యోగ అవకాశం

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 21 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డిఆర్ఎం మనీష్ అగర్వాల్ ఆదేశాల మేరకు స్థానిక రైల్వే డీజిల్ షెడ్డులో ఆదివారం జరిగిన దుర్ఘటనలో మృతి చెందిన డి.శాంతారాం భార్య యం.కల్పనాబాయికు రైల్వే యాజమాన్యం రూ.37.37 లక్షల రూపాయలు బకాయిలను చెల్లించింది. స్థానిక రైల్వే డీజిల్ షెడ్డులోని యాంత్రిక విభాగంలో టెక్నీషియన్-1గా పనిచేస్తున్న శాంతారాం, ఆదివారం ఉదయం ఆకస్మికంగా జరిగిన దుర్ఘటనలో అకాల మరణం గావించిన విషయం విధితమే. దీంతో బాధిత కార్మికుడి కుటుంబానికి రైల్వే శాఖ మంత్రి అందాల్సిన పరిహారాలను తక్షణం అందజేయాలని డీఆర్ఎం మనీష్ అగర్వాల్ సంబంధిత ఉన్నతాధికారులను ఆదేశించడంతో సీనియర్ డీఎంఇ మంగాచార్యులు, సీనియర్ డీపిఓ జయశంకర్ చౌహాన్, సీనియర్ డీఎఫ్ఎం కుందా ప్రదీప్‌బాబులు సవాలుగా తీసుకుని తమ తమ మెకానికల్ (డీజిల్) పర్సనల్; అకౌంట్స్, విభాగాల సంబంధిత అధికారులు, సీనియర్‌సబార్డినెట్లు సిబ్బంది సమన్వయంతో నిబద్ధతతో పని చేసి సోమవారం సాయంత్రం మృతుడి భార్య కల్పనా బాయికు రూ.37లక్షల, 37వేల, 200లు బకాయిలను, పిపిఓ పెన్షన్, తదితర పత్రాలను డిపిఓ సెల్వకుమార్ పర్సనల్ బ్రాంచి సిబ్బంది బాధిత కుటుంబం నివాసానికి వెళ్లి అందజేశారు. కుటుంబ సభ్యులతో ఒకరి పేరును సూచిస్తే, వారికి ఉద్యోగ అవకాశం కల్పిస్తామని ఈ సందర్భంగా రైల్వే యాజమాన్యం బాధిత కుటుబానికి తెలియజేసింది. ఇదిలా ఉండగా సోమవారం ఉదయం డీజిల్ షెడ్‌లో శాంతారాం మృతికి సంతాప సూచికగా సీనియర్ డీఎంఇ మంగాచార్యులు, ఎడిఎంఇ నవీన్‌కుమార్, పలువురు అధికారులు,సీనియర్ సబార్డినెట్లు, వందలాది మంది రైల్వే కార్మికులు రెండు నిమిషాలపాటు మౌనం పాటించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.





**తిరుమల,ఆగస్టు 21ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోని ధర్మాల్లోకంతా సనాతన హైందవ ధర్మం గొప్పదని టిటిడి జెఇఒ సదాభార్గవి తెలిపారు. సనాతన హైందవ ధర్మప్రచారానికి టిటిడి పెద్దపీట వేస్తున్నదన్నారు. టిటిడి సౌజన్యంతో హనుమాన్‌దీక్షపీఠం ఆధ్వర్యంలో కోటిహనుమాన్ చాలీసా

# హనుమాన్‌చాలీసా పారాయణ మహాయజ్ఞం రథయాత్ర

పారాయణ మహాయజ్ఞం ప్రచార రథాలు ఆంధ్ర, తెలంగాణా,తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలలో 2024 జనవరి 20వ తేదీ వరకు విస్తృత ప్రచారం చేయనున్నట్లు తెలిపారు.

తిరుమలలో 2024 జనవరి 21న కోటిహనుమాన్‌చాలీసా పారాయణం నిర్వహించనున్నట్లు జెఇఒ తెలిపారు. సోమవారం ఉదయం తిరుపతిలోని ఎస్వీవిశ్వవిద్యాలయం స్టేడియంలో కోటిహనుమాన్‌చాలీసా మహాయజ్ఞం రథయాత్ర ప్రారంభమైంది.

# సిద్దిపేటలో హరీష్‌రావును ఓడిస్తా !

## మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి

**తిరుమల,ఆగస్టు 21ప్రభాతవార్తప్రతినిధి:** మెదక్‌లో మంత్రి హరీష్‌రావు పెత్తనం ఏంటని,అక్కడ అభివృద్ధిని అడ్డుకున్నది ఆయనేనని,రానున్న ఎన్నికల్లో సిద్దిపేటలో హరీష్‌రావును ఓడిస్తానని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. జరగనున్న తెలంగాణా ఎన్నికల్లో అధికంగా కెసిఆర్ తన కుటుంబంలోని వారికే అధిక టిక్కెట్లు కేటాయించారని, హరీష్‌రావును ఓడించడమే తన ధ్యేయంఅని, ఆయన అడ్రస్ గల్లంతుచేస్తానని విరుచుకుపడ్డారు. మళ్ళీ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి నుంచి తాను, మెదక్ నుండి తన కుమారుడు రోహిత్ పోటీచేస్తామని వెల్లడించారు. హరీష్‌రావు గతం గుర్తుకు తెచ్చుకోవాలని, ఆయన తన నియోజకవర్గాన్ని వదిలేసి మా జిల్లాలో పెత్తనం చేయడంపై ఆగ్రహంవ్యక్తం చేశారు. సిద్దిపేటలో హరీష్‌ను ఓడిస్తానని శపథం పూనారు. హరీష్‌రావు లక్షలకోట్లు ఎలా సంపాదించాడని మైనంపల్లి విమర్శించారు. నేను బిఆర్ఎస్‌లోనే ఉన్నానని తిరుమలలో హాట్‌టాఫిక్ వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఉదయం తన అనుచరులతో కలసి తిరుమలకు వచ్చిన ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన ఆయన హరీష్‌రావు, సిఎం కెసిఆర్‌పై హాట్‌టాఫిక్‌గా వ్యాఖ్యలు చేశారు.

# గరుడునిపై మలయప్ప కటాక్షం - భక్తులకు మహద్భాగ్యం

**తిరుమల,ఆగస్టు 21ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన శ్రావణమాసం సోమవారం ఉదయం గరుడపంచమివేళ ఏడుకొండల దేవుడు తనకెంతో ఇష్టమైన గరుడుని అధిరోహించి భక్తులను కటాక్షించారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు పూర్తిచేసుకున్న అనంతరం మలయప్పస్వామిని విశేష ఆభరణాల అలంకృతుడ్నిచేసిన అర్చకులు వాహనమండపం వద్ద గరుడవాహనంపై కొలువుదీర్చారు. అక్కడ వేదమంత్రోచ్చరణలతో కర్పూర హారతులిచ్చి వాహనం మెల్లగా కదిలించారు. భక్తులు గోవింద నామ్మసరణల మధ్య గరుడవాహనం కదలడంతో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ వాహనసేవలో ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

# మొదటిఘాట్‌లో రెయిలింగ్‌ను ఢీకొన్న టెంపోట్రావలర్

**తిరుమల,ఆగస్టు 21ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానంతరం తిరుమల నుండి తిరుపతికి దిగివెళుతున్న టెంపోట్రావలర్ వాహనం 13వ మలుపువద్ద అదుపుతప్పింది. రెయిలింగ్‌ను ఢీ కొని ఆగిపోయింది. ఈ ప్రమాదంలో ముగ్గురు తమిళనాడు వాసులకు గాయాలయ్యాయి. ప్రమాదం జరగడంతో ఘాట్‌లో వాహనాలు స్తంభించాయి. సమాచారం అందుకున్న విజిలెన్స్‌సిబ్బంది సంఘటనాస్థలికి చేరుకుని వాహనాన్ని తరలించడంతో వాహనాల రాకపోకలు పునరుద్ధరించారు.






# రుణమాఫీ, రెన్యువల్స్‌పై టాస్క్ ఫోర్స్‌కమిటీ ఏర్పాటు

## రైతులకు లభం కలిగేలా సహకరించాలి

### బ్యాంకర్ల కమిటీ సమావేశంలో ఆర్థిక మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, అగస్టు 21, ప్రభాతవార్త :** రుణమాఫీ, రెన్యువల్స్ తీరును పరిశీలించేందుకు టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేస్తామని ఆర్థిక శాఖ మంత్రి టి హరీష్‌రావు అన్నారు. ఇందులో బ్యాంకింగ్, వ్యవసాయ, ఆర్థిక రంగాలకు చెందిన వారు ఉంటారని చెప్పారు. హైదరాబాద్‌లో సోమవారం జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ రుణ మాఫీ సొమ్ము వెళ్లాల్సింది బ్యాంకు ఖాతాల్లోకి కాదని, రైతుల చేతుల్లోకి అని. రెండు సార్లు రైతు రుణ మాఫీ చేసిన ఘనత దేశంలోనే ఒక్క తెలంగాణ రాష్ట్రానిదేనని స్పష్టం చేశారు. రైతు సంక్షేమం, వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ముఖ్యమంత్రి కేసీఆర్ రుణ మాఫీ చేస్తున్నారన్నారు. రుణ మాఫీ ప్రక్రియ వేగంగా జరిగేలా రైతులకు లాభం చేకూరేలా బ్యాంకులు సహకరించాలని సూచించారు. దేశంలో ఇతర రాష్ట్రాలు రుణ మాఫీ చేసినా అనేక పరిమితులు విధించాయని చెప్పారు. కానీ తెలంగాణలో ఎలాంటి నిబంధనలు లేకుండా రుణ మాఫీ అలు చేసిన ఏకైక సీఎం అని వ్యాఖ్యానించారు. మొదటి దఫాలో 35 లక్షల మందికి 16,144 కోట్ల రూపాయలు, ఈ సారి ఇప్పటి వరకూ 99,999 రూపాయల రుణాలు కలిగిన 16.66 లక్షల మంది రైతులకు 8,098 కోట్ల రూపాయలు మాఫీ చేయడం జరిగిందన్నారు. కొందరు రైతులకు బ్యాంకుల్లో ఇతర రుణాలు ఉన్నాయని, వాటికి రుణ మాఫీ సొమ్మును జమ చేయకుండా రైతులకు నేరుగా అందించాలని బ్యాంకులకు స్పష్టం చేశారు.వివిధ బ్యాంకుల్లో ఖాతాలు ఉన్న రైతులకు వాటిలో జమ అయ్యేలా చూడాలన్నారు. రుణ మాఫీని విడతల వారీగా కాకుండా నెల రోజుల్లో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయమంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి, రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ కన్వీనర్ దేబాశిష్‌మిత్రా, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

**వ్యవసాయ రుణాల కింద రూ.17,315 కోట్ల పంపిణీ**

కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ, అనుబంధ రంగాలకు గాను లక్ష్యాల్లో 35 శాతం చొప్పున 17,315 కోట్ల రూపాయల మేర రుణాలు పంపిణీ చేసినట్లు ఎస్ఎల్‌బిసి నివేదికలో తెలిపింది. మైక్రో, చిన్న, మధ్యతరగతి వర్గాల వారికి 81 శాతం మేర 44,068 కోట్ల రూపాయలు, గృహ నిర్మాణాలకు 880 కోట్ల రూపాయలు, విద్యా రుణాలు 70 కోట్ల రూపాయలు, ప్రధానమంత్రి ముద్రా యోజన పథకం కింద 16.48 శాతం మేర 1,662 కోట్ల రూపాయలు పంపిణీ చేయడం జరిగింది. ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్ కింద 10,140 కోట్ల రూపాయలు మంజూరు చేయగా, 9,266 కోట్ల రూపాయలను విడుదల చేశారు.

# ఓరుగల్లులో హీటెక్కిన రాజకీయం

ఉద్యమకారులు తమకు ఈ సారి సీఎం కేసీఆర్ అవకాశం ఇస్తారని భావించిన ఆశావాహులకు మూడోసారి సైతం బంగపాటు తప్పలేదు.

**ఓరుగల్లు నుంచే గులాబి పార్టీ ఎన్నికల శంకారావం**

## సిట్టింగులకు మల్లీ ఛాన్స్

## స్టేషన్‌ఘన్‌పూర్ రాజయ్యకు మొండిచేయి.. కడియంకు ఛాన్స్

## జనగామ అభ్యర్థిత్వంపై వీడని పీటముడి

## ఓరుగల్లు నుంచే గులాబి పార్టీ ఎన్నికల శంఖారావం

**ప్రభాతవార్త- హన్మకొండ:** ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలోని బిఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో కొంతకాలంగా ఉత్కంఠ నెలకొన్న విషయం విధీతమే. ఎప్పుడెప్పుడా అభ్యర్థులను ప్రకటిస్తారు అని టెన్షన్ పడ్డ ఎమ్మెల్యేలకు గులాభి అధినేత సీఎం కేసీఆర్ సోమవారం ప్రగతి భవన్‌లో ప్రకటించిన అభ్యర్థుల మొదటి జాబితాలో తమ పేర్లు రావడంతో సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఊపిరిపీల్చుకున్నారు. కాగా బిఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటనతో ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో ఒక్కసారిగా రాజకీయం హీటెక్కింది. స్వల్ప మార్పు మినహా సిట్టింగులకే అధినేత సీఎం కేసీఆర్ మల్లీ ఛాన్స్ ఇచ్చారు. స్టేషన్‌ఘన్‌పూర్ సిట్టింగ్ ఎమ్మెల్యే రాజయ్యకు బదులుగా ప్రస్తుత ఎమ్మెల్సీగా కొనసాగుతున్న కడియం శ్రీహరికి ఛాన్స్ ఇచ్చారు. జనగామ అభ్యర్థిత్వాన్ని సీఎం కేసీఆర్ పెండింగ్‌లో పెట్టారు. ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో మొత్తం 12 అసెంబ్లీ స్థానాలు ఉండగా అందులో 11మంది అభ్యర్థులను సీఎం కేసీఆర్ ఖరారు చేయగా జనగామ, జనగామ అభ్యర్థిత్వంపై మరో నాలుగు రోజుల్లో ప్రకటిస్తామని సీఎం కేసీఆర్ తెలుపడంతో జనగామ అభ్యర్థిత్వంపై ఉత్కంఠత నెలకొంది. ములుగు నియోజకవర్గంలో ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్కకు చెక్‌పెట్టడానికి అదే ఆదివాసి సామాజికి వర్గానికి చెందిన బడె నాగజ్యోతిని ములుగు అభ్యర్థిగా సీఎం కేసీఆర్ ప్రకటించారు. కాగా ఓరుగల్లులో మళ్లీ ఛాన్స్ దక్కించుకున్న ఎమ్మెల్యే అనుచరులు, గులాభిపార్టీ శ్రేణులు వారి నియోజకవర్గాల్లో క్యాంపు కార్యాలయాల్లో బాణాసంచా కల్చి పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు. కాగా పార్టీ మొదటి నుంచి పనిచేసిన ఉద్యమకారులు తమకు ఈ సారి సీఎం కేసీఆర్ అవకాశం ఇస్తారని భావించిన ఆశావాహులకు మూడోసారి సైతం బంగపాటు తప్పలేదు.

చారిత్రాత్మకమైన రాజకీయ చైతన్యం కలిగిన హైదరాబాద్ రాజదాని తర్వాత రెండో రాజదానిగా పిలువబడె ఓరుగల్లు నుండే గులాబి పార్టీ ఎన్నికల శంకారావం మోరించనున్నట్లు అక్టోబర్ 16న ఓరుగల్లులో భారీర్యాలీ, భారీబహిరంగ సభను ఏర్పాటు చేసి ఆ భారీ బహిరంగ సభలోనే గులాభి అధినేత సీఎం కేసీఆర్ బిఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను విడుదల చేస్తామని


సోమవారం అభ్యర్థుల ప్రకటణ తర్వాత చెప్పడంతో రాజకీయంగా ఓరుగల్లుకు సీఎం కేసీఆర్ ప్రధాన్యాత ఇచ్చారని ఓరుగల్లు గులాభిశ్రేణులు ఆనందాన్ని వ్యక్త పరుస్తున్నారు.

# బిగ్ సి మూడో దశాబ్దంలోనూ అగ్రస్థానమే

## ● సంస్థ ఫౌండర్ సిఎండి బాలుచౌదరి

**హైదరాబాద్, అగస్టు 21, ప్రభాతవార్త :** బిగ్ సి మూడవ దశాబ్దంలోనూ అగ్ర స్థానమేనని ఆ సంస్థ పౌండర్ సిఎండి యం బాలుచౌదరి అన్నారు. ఈ మేరకు హైదరాబాద్‌లో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ 2002లో విజయవాడలో తన తొలి స్టోర్‌కు శ్రీకారం చుట్టామన్నారు. అప్పటి మొబైల్ మార్కెట్ స్థాయి కేవలం 2 శాతం మాత్రమేనని, అయినా బిగ్ సి వినియోగదారులకు సంతృప్తికరమైన సేవలను అందించేందుకే అంకితమైందని చెప్పారు. మొబైల్ ఫోన్‌ను కొనుగోలు చేయకముందే దానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని, ఉపయోగించే విధానాన్ని వినియోగదారులకు అందుబాటులో ఉంచడం ద్వారా మొబైల్ ఫోన్ల అమ్మకాల్లో బిగ్ సి ఉన్నతమైన ప్రమాణాలను నెలకొల్పిందన్నారు. రెండు దశాబ్దాల ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని మూడవ దశాబ్దంలోనూ అగ్ర స్థానాన్ని కొనసాగిస్తున్నామని వివరించారు.ఉద్యోగుల సంఖ్య ప్రస్తుతం ఉన్న 2,500 నుండి రెండేళ్లలో 4 వేలకు చేరుతుందని చెప్పారు. 20 సంవత్సరాల వ్యవధిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో 250కు పై చిలుకు స్టోర్‌లను నెలకొల్పి అద్భుతమైన అమ్మకాలతో 5 కోట్ల మంది వినియోగదారులకు సంతృప్తికరమైన సేవలతో నేడు బిగ్ సి చరిత్ర సృష్టిస్తోందని, రాబోయే రెండేళ్లలో 4 టైయర్, 5 టైయర్‌కు చెందిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టితో మరో 150 స్టోర్లను ప్రారంభించేందుకు సన్నద్ధమైందని వివరించారు. 2022-23లో బిగ్ సి టర్నోవర్ 1,000 కోట్ల రూపాయలుగా ఉందని, దీన్ని ప్రస్తుత ఆర్థి సంవత్సరంలో 1,500 కోట్ల రూపాయలకు పెంచే విధంగా పనిచేస్తున్నామని తెలిపారు. 2006 నుండి బ్రాండ్ అంబాసిడర్ల కాన్సెప్ట్‌ను నియమించుకుంటున్నామని, ఒక రిటైల్ కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్ ను నియమించుకోవడం భారత్‌లో అదే తొలిసారి అని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో బిగ్ సి తన విస్తారమైన నెట్ వర్క్ ద్వారా కేవలం వారు కోరిన మొబైల్‌ను 90 నిముషాల్లో అందచేస్తున్నామని చెప్పారు. టెలికం రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మొబైల్స్ తయారీ సంస్థలతో కలిసి కస్టమర్లకు అధునిక మోడళ్లను అందిస్తున్నామని ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ వై స్వప్నకుమార్ తెలిపారు. రాబోయే రోజుల్లో 5 జీ కొత్త రికార్డులు నమోదు చేయనుందని, అఫ్‌లైన్ వాటా ఏకంగా 65 శాతానికి చేరిందని వెల్లడించారు. ప్రస్తుతం స్మార్ట్ టీవీలు, ల్యాప్‌టాప్‌లు, ఎసి, స్మార్ట్ వాచీలు వంటి వాటికి సంబంధించిన విక్రయాలు పుంజుకున్నాయని తెలిపారు. బిగ్ సి బ్రాండ్ అంబాసిడర్, సినీ నటుడు మహేశ్‌బాబుతో కలిసి ప్రముఖ మొబైల్ కంపెనీ సామ్‌సంగ్ నూతనంగా తయారు చేసిన శాంసంగ్ గెలాక్సి జెడ్ ఫోల్డ్5, శాంసంగ్ గెలాక్సి జెడ్ ఫ్లిప్5ను నేడు ఆవిష్కరించడం జరిగిందని పేర్కొన్నారు. వీటిని బిగ్ సి అన్ని షో రూంలలో అందుబాటులో ఉంచామని, ఈ సంచలన మొబైల్స్ కొనుగోలుపై 23 వేల రూపాయల ప్రయోజనాలు కలవని వెల్లడించారు.



# తొమ్మిది మంది రాజ్యసభ సభ్యులుగా ప్రమాణం

## విదేశాంగమంత్రి జైశంకర్‌చేత ప్రమాణం చేయించిన జగ్‌దీప్‌ధన్‌ఖడ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** రాజ్యసభసభ్యులుగా ఎన్నికైన తొమ్మిదిమంది ప్రతినిధుల చేత సోమవారం రాజ్యసభలో ఛైర్మన్ జగ్‌దీప్‌ధంకర్ ప్రమాణం చేయించారు. విదేశాంగమంత్రి ఎస్‌జైశంకర్‌కూడా వీరిలో ఉన్నారు. రాజ్యసబ సభ్యులుగా జైశంకర్‌తోపాటు బిజెపి సభ్యులు బాబుభాయ్ జేసంగ్‌భాయ్ దేశాయి గుజరాత్‌ఋంచి, ఇక్కడినుంచే మరో ఇద్దరు కూడా రాజ్యసభ సభ్యులుగా ఉన్నారు. కేసరిదేవ్‌సింగ్ దిగ్విజయ్ సింగ్‌ఝాలాల కూడా గుజరాత్ నుంచే ఎన్నికయ్యారు. పశ్చిమబెంగాల్‌నుంచి నాగేంద్రరాయ్, టిఎంసి ఎంపిలు డెరెక్‌ఓబ్రెయిన్, దోఆలసేన్, సుఖేందుశేఖర్‌రాయ్, ప్రకాష్‌చిక్, బరైక్, సమీరుల్ ఇస్లామ్ తదితరులు ప్రమాణస్వీకారంచేసారు. ఈసారి రాజ్యసభ సభ్యుల్లో ఏకంగా బెంగాల్‌నుంచే ఎక్కువ మంది వచ్చారు. మొత్తం ఐదుగురు రాజ్యసభ సభ్యులుగా ప్రమాణం చేసారు.

# నిత్యాసవరాల కోసం కుకీలు రెండు హైవేల దిగ్బంధం

**ఇంఫాల్, ఆగస్టు 21:** హింసతో అట్టుడికిపోతున్న మణిపూర్‌లో ఒక గిరిజన సంఘం రరెండు జాతీయ రహదారులను స్తంభింపచేసింది. ఇంఫాల్‌లోయలో కుకీ తెగను టార్గెట్‌చేస్తూమెయిటీలు చేస్తున్న దారుణ మారణకాండకు ప్రభుత్వమే బాద్యత వహించాలని కోరుతూ ఈ నిరవధిక స్తంభన కొనసాగించారు. కేబినెట్ ఆమోదం ఉన్నప్పటిక ఈమణిపూర్‌లో నేడు జరగాల్సిన అసెంబ్లీ సమావేశాలు జరగలేదు. కమిటీ ఆన్ ట్రైబల్ యునిటి సిఒటియు రెండునేషనల్ హైవేలను స్తంభింపచేసాయి.

అలాగే రాష్ట్రంలో ఉన్న కీలక మైన 37 మార్గాల్లోకూడా రోకోనిర్వహించారు. మణిపూర్‌నుంచి నాగాలాండ్‌కు వెళ్లే స్వల్ప వ్యవధిరూటు, ఎన్‌హెచ్37 అస్సాంనుంచి రాష్ట్రంలోకి వచ్చే సుదూరరూట్‌నుకూడా బంద్‌చేసారు. కుకీ మెజార్టీ ఉన్న కాంగ్‌పోక్పి జిల్లామీదుగానే ఇంఫాల్‌లోయలోకి వెళతాయి.అయితే వాహనాల రాకపోకలకు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మొత్తం 163 వాహనాలు ఎన్‌హెచ్2పై నిత్యావసర ఉత్పత్తులతో నిలిచిపోయాయి. వీటన్నింటినీ అక్కడినుంచి వదిలారు. వాహనాలకు దారిపొడవునా సెక్యూరిటీకాన్వాయ్‌కూడా ఏర్పాటుచేసామన్నారు.

కుకీ మెజార్టీ ఉన్న గిరిజన ప్రాంతాలకు నిత్యాసవర వస్తువుల సరఫరా నిరాఘాటంగా జరిపించాలనంటూ సిఒటియు మూడురోజుల డెడ్‌లైన్‌విధించింది. లేనిపక్షంలో రెండు హైవేలను స్తంభింపచేస్తామని ఈనెల 17వ తేదీ ప్రభుత్వానికి అల్టిమేటమ్ ఇచ్చింది. ఇంఫాల్‌నుంచి గిరిజన ప్రాంతాలకు సరఫరాను నిలిపివేసారని, కాంగ్‌పోక్పి, చురచందాపూర్, తేంగ్‌ణౌపాల్ జిల్లాలకు నిలిపివేసారని మైయిటీ అల్లరిమూకలు వీటినినిలిపివేసినట్లు తెలిపారు. అందువల్లనే హైవేలను స్తంభింపచేయాల్సి వచ్చిందని ప్రభుత్వం మెయిటీల బ్లాకేడ్‌ను విడిపించడంలో విఫలం అయిందని అందువల్లనే రెండు హైవేలు స్తంభింపచేసామని కుకీ సంఘాలు పేర్కొంటున్నాయి. ఏది ఎలా ఉన్నా ఈ ఉద్రిక్తతలతో మణిపూర్ అసెంబ్లీ సమావేశాలు కూడా జరగలేదు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో బంగారం స్వాధీనం

**శంషాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్ర యంలో 20లక్షల రూపాయల విలువైన బంగారాన్ని అక్రమంగా తరలిస్తుండగా కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసు కున్నారు. షార్జా నుండి ఇండిగో విమానంలో వస్తున్న ప్రయాణికుడిని అధికా రు లు ఎయిర్‌పోర్టులో తనిఖీ చేయగా అతని వద్ద 397 గ్రాముల బంగారాన్ని అక్రమం గా తరలిస్తున్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.దీని విలువ అంతర్జాతీయ మార్కెట్లో 20లక్షల 59వేల రూపాయలు ఉంటుందని తెలిపారు.

# బిఆర్ఎస్ టిక్కెట్ల కేటాయింపులో బిసిలకు అన్యాయం : జాజుల

**హైదరాబాద్, ఆగస్టు 21,ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ అభ్యర్థుల జాబితాలో బిసిలకు అన్యాయం జరిగిందని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మండిపడ్డారు. ఈమేరకు సోమవారం బిసిభవన్‌లో ఆయన మాట్లాడుతూ 60శాతం ఉన్న బిసిలకు కేవలం 20శాతం కేటాయించి ఐదుశాతం ఉన్న రెడ్లకు 33శాతం, అరశాతం ఉన్న వెలమలకు 16శాతం టికెట్లు కేటాయించి మరోసారి బిఆర్ఎస్ బిసి ద్రోహులపార్టీగా నిలిచిందన్నారు. సిట్టింగ్‌లకు సీట్లు ఇచ్చి అగ్రకులాల పాలనను కెసిఆర్ శాశ్వతం చేయలని చూస్తున్నారని మండిపడ్డారు.



రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్టు చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రొఫెసర్ డా.ఎన్.సుధాకర్‌రావు

# సిద్దిపేటలో హరీశ్ అడ్రస్ గల్లంతుచేస్తా

## మా ఇద్దరికీ టిక్కెట్లు ఇస్తేనే పోటీ

## లేకుంటే స్వతంత్రంగా బరిలోకి

### మంత్రి హరీశ్‌రావుకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి ఝలక్

**హైదరాబాద్(అల్వాల్), ఆగస్టు 21, ప్రభాతవార్త:** మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మంత్రి హరీశ్‌రావుపై మండిపడ్డారు. కుమారుడికి మెదక్ అసెంబ్లీ టికెట్ కేటాయించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరికి టిక్కెట్లు ఇస్తేనే పోటీ చేస్తామని లేకుంటే స్వతంత్రులుగా బరిలో ఉంటామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీ సోమవారం అభ్యర్థులను ప్రకటించిన నేపథ్యంలో మైనంపల్లి వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. తిరుమల శ్రీవారి సందర్శన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. హరీశ్‌రావు వలనే ఇప్పటివరకు మెదక్ అభివృద్ధి చెందలేదని ఆ ప్రాంతం తన జాగీరుగా ఆయన వ్యవహరిస్తున్నారని తెలిపారు. సిద్దిపేట నుంచి తాను స్వయంగా బరిలోకి దిగుతానని, మంత్రి హరీశ్ అడ్రస్ గల్లంతు చేస్తానన్నారు. ఉద్యమానికి ముందు నీ పరిస్థితి ఏమిటో గుర్తించాలని నేడు వేల కోట్లు ఎక్కడ నుంచి వచ్చాయని ప్రశ్నించారు. తన కుమారుడు మైనంపల్లి రోహిత్ సొంత డబ్బు కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి నియోజకవర్గంలో సేవ చేశాడని వివరించారు. ఇదిలా ఉండగా బిఆర్ఎస్ ప్రకటించిన జాబితాలో మల్కాజిగిరి అభ్యర్థిగా మైనంపల్లిని అధిష్ఠానం ప్రకటించింది. రెండోసారి టిక్కెట్ లభించడంపై స్థానిక పార్టీ నేతలు సంబురాలులో ఉండగా తమ నాయకుడు వ్యాఖ్యలు వారిని కలవరానికి గురి చేశాయి. మల్కాజిగిరి బిఆర్ఎస్ భవిష్యత్తు ఎలా ఉంటుందనేది వేచి చూడాల్సిందే.

# నేడు ఎంసెట్ స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్ వెబ్‌ఆప్షన్లకు తుదిగడువు

## 26న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 2023-24 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరం ఇంజినీరింగ్ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించే ఎంసెట్-2023 స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్‌కు సంబంధించిన వెబ్‌ఆప్షన్ల ప్రక్రియ నేటి(మంగళవారం)తో ముగియనుంది. వీరికి ఈ నెల 26న సీట్ల కేటాయింపు చేయనున్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించారు. దరఖాస్తు చేసుకున్న వారికి గత శుక్రవారం సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తి చేశారు. ఇప్పటికే వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ప్రారంభం కాగా.. నేటితో ఆప్షన్ల ప్రక్రియ ముగియనుంది. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 26న సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన వారు ఈ నెల 26 నుంచి 28 వరకు ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని .. ఈ నెల 27 నుంచి 29 వరకు సీటు పొందిన కాలేజీల్లో చేరాలని స్పష్టం చేశారు. స్పెషల్ ఫేజ్‌లో మొత్తం 45 కోర్సుల్లో 19,049 సీట్లు అందుబాటులో ఉన్నట్టు ప్రకటించారు.

# అకౌంట్స్ ఆఫీసర్స్ పరీక్షల ప్రాథమిక కీ విడుదల

### 23 - 25 వరకు అభ్యంతరాలు స్వీకరణ: టిఎస్‌పిఎస్సీ

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలో అకౌంట్స్ ఆఫీసర్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్, సీనియర్ అకౌంటెంట్ పోస్టులకు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(సీబీఆర్‌టీ) పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పోస్టుల రిక్రూట్‌మెంట్ కోసం ఈ నెల 8న పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పోస్టుల భర్తీ కోసం టీఎస్‌పీఎస్‌సీ నోటిఫికేషన్ నంబర్ 32-20222 ను డిసెంబర్ 31, 2022లో జారీ చేసిన విషయం తెలిసిందే. పరీక్షలకు సంబంధించిన రెస్పాన్స్ షీట్స్‌ను ఇప్పటికే కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్టు కమిషన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. రెస్పాన్స్ షీట్స్‌ను సెప్టెంబర్ 20 వరకు అభ్యర్థులకు అందుబాటులో ఉంచుతామని తెలిపిన టీఎస్‌పీఎస్‌సీ ఆ తరువాత అందుబాటులో ఉండవని ప్రకటనలో స్పష్టం చేసింది. ప్రాథమిక కీని విడుదల చేసిన నేపథ్యంలో.. ప్రాథమ కీపై అభ్యర్థుల నుంచి ఈ నెల 23 నుంచి 25 సాయంత్రం 5 గంటలవరకు అభ్యంతరాలను స్వీకరించనున్నట్టు టీఎస్‌పీఎస్‌సీ ఓ ప్రకటనలో స్పష్టం చేసింది.

# నేడు సిపిజిఇటి-2023 ఫలితాలు

## ఉన్నత విద్యామండలి కార్యాలయంలో విడుదల

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన కామన్‌పీజీఎంట్రన్స్ ఎగ్జామ్(సీపీజీఈటీ)-2023 ఫలితాలను నేడు(మంగళవారం) విడుదల చేయనున్నారు. నేడు మధ్యాహ్నం 3.30 గంటలకు హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేయనున్నారు. ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి ఫలితాలను విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ వీసీ ప్రొఫెసర్ డి రవీందర్, సీపీజీఈటీ-2023 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి పాల్గొంటారు. రాష్ట్ర యూనివర్సిటీలైన ఉస్మానియా, కాకతీయ, శాతవాహన, మహాత్మాగాంధీ, తెలంగాణ, పాలమూరు, జేఎన్‌టీయూ, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయాల్లో మొత్తం 45 కోర్సుల్లో ప్రవేశాల కోసం పరీక్షను నిర్వహించారు. పరీక్షలకు 69,377 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 60,443 మంది హాజరయ్యారు. కామన పీజీ ఎంట్రన్స్ పరీక్షలను జూన్ 30 నుంచి జులై 10 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన విషయం తెలిసిందే.

# రెండో ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

## సిఎం కెసిఆర్‌కు సిపిఐ కూనంనేని లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న 2వ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు కూనంనేని సోమవారం లేఖ రాశారు. రాష్ట్రంలో దాదాపు 6 రోజుల నుంచి 5,500 మంది సెకండ్ ఏఎన్ఎంలు, యూపీహెచ్‌సీ, ఏఎన్ఎంలు, ఈసీఏఎన్ఎంలుల వంటి వివిధ పేర్లతో పిలవబడుతున్న కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు సమ్మె చేస్తున్నారని, వీరందరూ గగత 16 సంవత్సరాలకు పైబడి విధులు నిర్వహిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. వీరు డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ(డీఎస్‌సీ) ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్, మెరిట్, సర్టిఫికెట్ వెరిఫికేషన్‌తో నియమితులయ్యారని కూనంనేని లేఖలో పేర్కొన్నారు. ఎన్‌హెచ్ఎం స్కీమ్‌లో పనిచేస్తున్న సిబ్బందిని దేశంలోని అనేక రాష్ట్రాల్లో వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేయడం, ప్రక్కనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిపార్ట్‌మెంట్‌లో ఎగ్జామ్ ద్వారా కొత్తగా పోస్టులను సృష్టించి కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను క్రమబద్ధీకరణ చేయడం జరిగిందని లేఖలో గుర్తు చేశారు. తెలంగాణలో కూడా తమ ఉద్యోగాలు క్రమబద్ధీకరణ అవుతాయని ఆశతో సెకండ్ ఏఎన్ఎంలు ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఎంతోమంది ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేసిన తమరు సెకండ్ ఏఎన్ఎంల ఉద్యోగాలను కూడా క్రమబద్ధీకరించి వారికి న్యాయం చేయాలని సీఎంకి రాసిన లేఖలో కూనంనేని సాంబశివరావు కోరారు.

## యాదాద్రీశుడి బంగారు విమాన నిర్మాణానికి

# ఐదు కిలోల పసిడి విరాళం

### ● విరాళం సమర్పించిన త్రిదండి చినజీయర్‌స్వామి



బాలాలయం ప్రదేశంలో భూమిపూజ చేస్తున్న చినజీయర్‌స్వామి

**యాదగిరిగుట్ట, ఆగస్టు 21, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి బంగారు విమాన నిర్మాణానికై శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారి తరుపున 5 కేజీల బంగారాన్ని విరాళంగా సమర్పించారు. ముందుగా చిన జీయర్‌స్వామి, త్రిదండి దేవనాథ జీయర్‌స్వామి, మైహోం గ్రూప్ అధినేత జూపల్లి రామేశ్వరరావులు శ్రీస్వామి వారిని దర్శించుకుని ప్ర త్యేక పూజలు నిర్వహించారు. అనం తరం పాత్రికేయులతో చినజీయర్ స్వామి మాట్లా డుతూ .. యాదాద్రి దేవస్థాన నిర్మాణ సమ యంలో బంగారు విమాన నిర్మా ణార్థం 1 కేజీ బంగారు ఇస్తామని ప్రకటించడం జరిగిందని, కానీ స్వామి వారికి బంగారాన్ని సమర్పించడం ఆలస్యం అయ్యింది కావున స్వామి వారికి వడ్డీతో సహా ఒక కేజీకు మరో 4 కేజీలు జోడించి 5 కేజీల బంగారాన్ని సమర్పించడం జరిగిందని అన్నారు. ఈ 5 కేజీల బంగారం మై హోం ఇండస్ట్రీస్ తరుపున 2 కేజీల బంగారం సహకరించగా, మై హోమ్ కన్స్‌స్ట్రక్షన్ తరుపున మూడు కేజీలు సహకరించారని, మొత్తం 5 కేజీల బంగారాన్ని దేవస్థాన కార్యనిర్వహణా ధికారికు సమర్పించడం జరిగిందని అన్నారు. యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహా స్వామి వారి దేవస్థాన పునఃనిర్మాణాన్ని ఇంత చక్కగా నిర్మించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావుకు మంగళ శాసనములు తెలుపుతున్నామని అన్నారు. ప్రతి గ్రామాలలో దేవస్థానాలు నిర్మించడం వలన అసలు శ్రీస్వామి వారి జన్మప్రదేశం యొక్క దేవస్థాన ప్రాశస్త్యం తగ్గుతున్న వేళ .. ప్రాచీన శిల్ప ప్రచాణాన్ని కళ్ళకు కట్టే విధంగా నిర్మింపచేయడానికి ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన ముఖ్య మంత్రి కేసిఆర్‌కు మరొక్కసారి మంగళశాసనములు తెలుపుతు న్నామని, అదేవిధంగా ఇతర భక్తులు కూడా బంగారు విమాన నిర్మాణానికి వారు ప్రకటించిన బంగారాన్ని సమర్పించాల్సిందిగా కోరారు. అదేవిధంగా శ్రీ స్వామి వారి బాలాలయం యొక్క ప్రదేశంలో కళ్యాణమండపం, సంగీత్ భవనం నిర్మాణం తలపెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా బాలాలయం ఉన్న ప్రదేశంలో కొబ్బరికాయ కొట్టి ప్రత్యేకపూజలు నిర్వహించారు. యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ పాత్రికేయుల సమావేశంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి గీతారెడ్డి, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# అసత్య ప్రచారం నమ్మొద్దు

## కొత్తగూడెంలో పొలిటికల్ కామెంట్లపై మంత్రి హరీశ్‌రావు నాతో మాట్లాడలేదు

### పబ్లిక్‌హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరక్టర్ శ్రీనివాసరావు మరోసారి వార్తల్లోకి వచ్చారు. కొత్తగూడెంలో పొలిటికల్ కామెంట్లు చేయవద్దని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు తనకు సూచించలేదని డాక్టర్ శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. మంత్రి తనకు ఫోన్ చేసి క్లాస్ తీసుకున్నట్టుగా సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమన్నారు. డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్ట్ సేవా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఆదివారం కొత్తగూడెంలోనే ఉన్నానని.. అక్కడి ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు గడప గడపకు గడల కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మంచి పేరు రావడంతో గిట్టని వ్యక్తులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. ప్రజలు, మీడియా తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. ఎవరెన్ని అడ్డుపుల్లలు వేసినా కొత్తగూడెంలో డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్ట్ సేవలు నిరాటంకంగా కొనసాగిస్తామని స్పష్టం చేసిన శ్రీనివాసరావు సీఎం కేసీఆర్ స్ఫూర్తితో ముందుకెళ్తామని చెప్పారు.

# మద్యం అమ్మకాల్లో తెలంగాణది మొదటి స్థానం

### ● మద్యం దుకాణాలు, బెల్ట్‌షాపులతో రాష్ట్రం కలకల
### ● బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), ఆగస్టు 21, ప్రభాతవార్త :** దేశంలో తెలంగాణ రాష్ట్రం మద్యం అమ్మకాలలో మొదటి స్థానాన్ని దక్కించుకుందని రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాలు, బెల్ట్‌షాపులతో కలకలలాడు తుందని హుజురాబాద్ శాసనసభ్యుడు ఈటెల రాజేందర్ ఎద్దేవాచేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజే శ్వరరావు తలపెట్టిన ఇంటింటికి బిజెపి పాదయాత్రలో భాగంగా 50రోజులకు చేరడంతో సోమవారం ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ఎన్నికల హామీలైన డబుల్‌బెడ్ ఇండ్లు, ఫించన్లు, నిరుద్యోగ భృతి, ఉద్యోగాలు కల్పించడంలో పూర్తిస్థాయిలో విఫల మైందని రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే నరేంద్రమోడీ సహకారంతో డబుల్ బెడ్ ఇండ్ల నిర్మాణం చేయించి, ఫించన్లను అందజేస్తామని తెలిపారు.
అదేవిధంగా వైద్యంలో ఒక్కరూపాయి ఖర్చు లేకుండా అందించేదిశగా బిజెపికృషి చేస్తుందని, విద్యలో సైతం నాణ్యతకు ప్రాముఖ్యతను ఇస్తామన్నారు. ఎల్లమ్మబండలోని సర్వే నెంబర్ 57లో ప్రభుత్వ భూమిని ప్రైవేట్ అయ్యేలాచేసి అందులో శ్మశానవాటికను సైతం తమ స్వలాభాలకు వాడు కుంటున్న ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.
కూకట్‌పల్లి ప్రాంతంలో సీనియర్ నాయకుడైన దివంగతనేత వడ్డేపల్లి నర్సింగరావు కుమారుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు 50 రోజులుగా బిజెపి భరోసాయాత్ర చేపట్టడం అభి నందనీయమన్నారు. ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి కొరకు రానున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఓటువేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు పన్నాల హరీశ్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు నాయినేని సూర్య ప్రకాశ్‌రావు, అద్వానీ సూర్యారావు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్

# మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు చేయండి

### ఇసికి టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** తెలంగాణ అధికార పార్టీ శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల పేర్లు ప్రకటించిన నేపథ్యంలో తెలంగాణలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు చేయాలని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు జి. నిరంజన్ సుధీర్ఘ లేఖను భారత చీఫ్ ఎన్నికల కమీషనర్ రాజీవ్ కుమార్‌కు రాసినారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు రెవెన్యూ, పోలీసు అధికారులతో కలిసి ఓటర్లను ప్రలోభపెట్టే అవకాశాలు పెరుగుతాయని ఆయన భయాందోళన వ్యక్తం చేశారు. అధికార దుర్వినియోగంకు అవకాశం కల్పించకుండా ఎన్నికల కోడ్ అమలు చేయాలని కేవలం బందోబస్తుకు మాత్రమే అవకాశం కల్పించి, అధికార కార్యక్రమాలకు మంత్రులను ఎమ్మెల్యేలను దూరంగా వుంచాలని ఆయన సూచించారు. 119 నియోజకవర్గాలకు గాను 115 నియోజకవర్గాలకు అభ్యర్థులను ఎంపిక చేసి లిస్టు విడుదల చేసినారని అధికార పార్టీ ప్రజాప్రతినిధులను ప్రారంభోత్సవాలకు కొత్తపథకాల ప్రకటన చేయకుండా చేయాలని కోరారు.

# పోలీసుల వల్ల గాయపడిన గిరిజన మహిళ లక్ష్మికి డబుల్‌బెడ్ ఇల్లు

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** పోలీసు దాడిలో గాయపడిన లక్ష్మీబాయి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేయడంతో మంత్రి సబితాఇంద్రారెడ్డి స్పందించి బాధితురాలికి మూడులక్షల రూపాయల నగదు, ఒక డబుల్‌బెడ్ ఇల్లు ఇవ్వడానికి ఒప్పుకున్నారని మాజీ పిసిసి అధ్యక్షుడు వి.హనుమంతరావు తెలిపారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా బాధిత మహిళను ఆదుకోవడానికి ముందుకు వచ్చారని ఆయన తెలిపారు. స్థానిక నాయకుడు చల్లా లక్ష్మారెడ్డి లక్షరూపాయల నగదు ఇచ్చారని ఆయనతోపాటు మరికొంత మంది సుమారు ఐదు లక్షల నగదు జమచేసి బాధితురాలు అందజేశామని ఆయన తెలిపారు. మరొక ఐదు లక్షల రూపాయలు ఇచ్చి పేదింటి పెళ్లిని ఘనంగా జరిపేలా చేయాలని మంత్రికి విహెచ్ లేఖ రాసినట్లు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం తరఫున సబితా ఇంద్రారెడ్డి పూనుకోవాలని ఆయన కోరారు. ఈనెల 30న ఆమె కూతురు వివాహం అన్ని పార్టీలు బాధ్యతగా తీసుకొని చేయాలని హన్మంతరావు కోరారు.

# మైనార్టీల జీవనోపాధులు పెంపొందిస్తాం

### ● డ్రాఫ్ట్ కమిటీ చైర్మన్ షబ్బీర్‌అలి

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్ కల్పించింది కాంగ్రెస్ పార్టీ అయితే బిఆర్ఎస్ 12శాతం రిజర్వేషన్ చేస్తామని ఆచరించలేదని మైనార్టీ డిక్లరేషన్ డ్రాఫ్ట్ కమిటి చైర్మన్ షబ్బీర్ అలి అన్నారు. గాంధీభవన్‌లో సోమవారం మైనార్టీ డిక్లరేషన్ అంశంలో చైర్మన్ షబీబర్ అలి నేతృత్వంలో సమావేశం జరిగింది. ఏఐసిసి పరిశీలకులు రాష్ట్ర ఇంచార్జ్ మాణిక్‌రావ్ ఠాక్రే వర్కింగ్ ప్రసిడెంట్ అజారుద్దీన్ మైనార్టీ చైర్మన్ సోహైల్ పాల్గొన్నారు. ముస్లిం డెవలప్మెంట్ వక్ఫ్‌బోర్డు భూములు పరిరక్షణ వంటి అంశాలపై విధానలు రూపకల్పన చేస్తామని షబ్బీర్ తెలిపారు. మైనార్టీల కోసం కెసిఆర్ ఏవమీ చేయలేదని ఆయన ఆరోపించారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తనకు ఈ బాధ్యతలు ఇచ్చారని ధన్యవాదాలు షబ్బీర్ తెలిపారు.

**కెసిఆర్ చరిత్రలో పొరపాటు చేస్తున్నారు**

ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు చరిత్రలో ఓ పొరపాటు చేస్తున్నారని కాంగ్రెస్ నేత మాజీ మంత్రి షబ్బీర్ అలీ వ్యాఖ్యానించారు. రాజకీయ జీవితం అక్కడే కామారెడ్డి గడ్డపై ముగించుకోవాలని కెసిఆర్ అనుకుంటున్నారని షబ్బీర్ అలి అన్నారు. పాస్‌పోర్ట్ ఏజెంట్‌గా మొదలై సిఎంగా అభివృద్ధి చెందిన కెసిఆర్ మళ్ళీ పాస్‌పోర్ట్ ఏజెంట్‌గా మారే తీర్పు కామారెడ్డి ప్రజలు ఇస్తారు మైనార్టీ ఫైనాన్స్ కమీషన్ నిధులు ఇవ్వలేదు ఒక్కరి ఉపాధి కల్పించబడలేదు. మైనార్టీసబ్‌ప్లాన్ నిధులు కేటాయించలేదు. కామారెడ్డికి లక్షా 50వేల ఎకరాలకు సాగు నీరు ఇస్తా అని గత ఎన్నికల్లో కెసిఆర్ హామి ఇచ్చారు ఎక్కడ ఇచ్చారో చూపాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రాణహిత చేవెళ్ళ నుంచి కామారెడ్డికి నీరు తీసుకొచ్చేందుకు వైఎస్ ప్రయత్నం చేశారని ఆప్రాజెక్టును నిలిపివేసిన ఘనుడు కెసిఆర్ అని ఆయన అన్నారు. గజ్వేల్‌తోపాటు కామారెడ్డి లో కూడా సిఎం పోటీచేయడం వ్యక్తులను టార్గెట్ చేయడమేనని అన్నారు. కామారెడ్డి ప్రజలపై తనకు విశ్వాసం ఉందని కెసిఆర్‌ను అక్కడ ప్రజలు ఓడిస్తారని చెప్పారు. కామారెడ్డి అభివృద్ధికి కెసిఆర్ చేసిందేమిలేదని ఉద్ఘాటించారు.

# డిసిఆర్‌బి, సిసిఆర్‌బి అర్ధవార్షిక ఆన్‌లైన్ వర్క్‌షాప్

### ఫింగర్ ప్రింట్స్, మిస్సింగ్ కేసులు, జైళ్ల నుంచి విడుదలయ్యే ఖైదీలపై దృష్టి సారించాలి : డిజిపి

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు, కమిషనరేట్లకు చెందిన క్రైం రికార్డు బ్యూరో విభాగాల అర్థ వార్షిక ఆన్‌లైన్ వర్క్‌షాప్ సోమవా రం జరిగింది. డిజిపి కార్యాలయం నుంచి ఈ ఆన్‌లైన్ వర్క్‌షాప్‌ను డిజిపి అంజనీకుమార్ ప్రారంభించారు. ఆయా జిల్లాలు, కమిషనరేట్లకు చెందిన డిసిఆర్‌బి, సిసిఆర్‌బి సిబ్బంది ఆన్‌లైన్ ద్వారా ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు విభాగాల్లో డిసిఆర్‌బి, సిసిఆర్‌బిలు ఎంతో కీలకంగా వు న్నాయని అన్నారు. పోలీసు శాఖలో యూనీఫాం సర్వీస్ విషయంలో అధికారులు, సిబ్బంది రాజీలేకుండా పనిచేయాలని ఆయన కోరారు. పోలీసు శాఖలో కేసుల విషయంలో నాణ్యతను పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి డిజిపి వివరించారు. మిస్సింగ్ కేసుల దర్యాప్తులో మరింత తీవ్రంగా వ్యవహరించాలని ముఖ్యంగా చిన్నతనంలో కనిపించకుండా పోయిన బాలల విషయంలో దర్పన్ సహాయాన్ని తీసుకోవాలని, ఫింగర్ ప్రింట్స్‌కు సంబంధించి మరింత నాణ్యత వచ్చేలా చూడాలని ఆయ న ఆదేశించారు. జైళ్ల నుంచి విడుదలయ్యే ఖైదీలు, బెయిల్‌పై వచ్చే నేరగాళ్లపై నిరంతరం నిఘా వుంచాలని డిజిపి ఆదేశించారు. ఫింగర్ ప్రింట్స్ విషయంలో మరింత దృష్టి సారించాలని, నేరాలు జరిగిన ప్రాంతంలో లభించే వేలిముద్రలను పాత నేరగాళ్ల వేలిముద్రలతో పోల్చి చూడడాన్ని తీవ్రం చేయాలని ఆయన కోరారు. వేలిముద్రల విభాగం అధికారుల పనితీరు వల్ల అనేక మంది కరుడుగట్టిన నేరగాళ్లు పట్టుబడిన విషయాన్ని డిజిపి ఈ సందర్భంగా ఉదహరించారు. ఇక డిసిఆర్‌బి, సిసిఆర్‌బి సిబ్బం ది తమ విధుల నిర్వహణలో నిక్కచ్చిగా వుండాలని ఆయన కోరారు. కోర్టు కేసులను పర్యవేక్షించే సిబ్బంది మరింత అప్రమత్తంగా వుండాలని ఆయన కోరారు. ఈ స మావేశంలో సిఐడి చీఫ్ మహేష్ భగవత్, ఐజిలు షా నవాజ్ ఖాసీం, చంద్రశేఖర్ రెడ్డి, డిఐజి గౌస్ ఆలం తదితరులు పాల్గొన్నారు.



డిసిఆర్‌బి, సిసిఆర్‌బి అర్ధవార్షిక ఆన్‌లైన్ వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న డిజిపి అంజనీ కుమార్. చిత్రంలో సిఐడి చీఫ్ మహేష్ భగవత్ తదితరులు

# ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలి

### ● రౌండ్‌టేబుల్ సమావేశంలో రైతులు, నేతల డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** ముత్యంపేట షుగర్‌ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని రైతులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ముత్యం పేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్దరణ కమిటీ సభ్యులు రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. దీనికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ప్రొఫెసర్లు కోదండరాం, హరగోపాల్, దొంతు నర్సింహ్మారెడ్డిలు హాజరయ్యారు. ఈసందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ షుగర్‌పార్టీ మూపించిన పార్టీకి ఓటు వేయొద్దన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో టిఆర్ఎస్ పార్టీ 2014లో అధికారంలోకి రాగానే 100రోజుల్లో స్వాధీనం చేసుకుని ఫ్యాక్టరీని తెరిపించి పూర్వ వైభవం తెస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించారన్నారు. 10 సంవత్సరాల్లో రెండు సార్లు స్థానిక ఎమ్మెల్యేతోపాటు బిఆర్ఎస్ పార్టీ ఒక్క చిన్న ప్రయత్నం కూడా చేయలేదన్నారు. లక్షల టన్నుల చెరుకు క్రసింగ్ సామర్థ్యం ఉన్న ఫ్యాక్టరీని పునరుద్దరించకపోగా కుంటి సాకులతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ నిజాం షుగర్ ఫ్యాక్టరీ అమ్మకానికి పెట్టనప్పుడే తీవ్రమైన నిరసన వ్యక్తం చేశామన్నారు.

# బాలలతో భిక్షాటన..తాగుబోతు అరెస్టు

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలో బిక్షాటన చేస్తున్న వారిపై వారి వెనకాల వున్న వారిని పట్టుకు నేందుకు పోలీసుల దాడుల పరంపర కొ నసాగుతూనే వుంది. గడచిన నాలుగు రోజులుగా 60 మంది వరకు యాచకులతో పాటు వీరిచే బిక్షాటన చేయిస్తున్న వారిని అరెస్టు చేసిన పోలీసులు సోమవారం నాడు ఫిలింనగర్‌లో పసిబాలల చేత వారి తల్లిదండ్రులకు తెలియకుండా యాచక వృత్తిలో దించిన తాగుబోతును కటకటాల్లో నెట్టారు. దీనికి సంబంధించిన వివరాలను పశ్చిమ మండల అదనపు డిసిపి హనుమంత రావు మీడియాకు వెల్లడించారు. ఫిలింనగర్‌లోని బసవతారక నగర్‌కు చెందదిన సూర్యప్రకాష్ (36) ఓ మాజీ ఫోటోగ్రాఫర్. ఇతను ఓ తాగుబోతు. తన వ్యసనాల కోసం అతను ఫిలింనగర్‌కు చెందిన ఐదుగురు బాలురచేత బిక్షాటన చేయించ సాగాడు. ఇందుకోసం వారిని వీలువున్న సమయంలో బస్ స్టాప్‌లలో ముఖాలకు ముసుగులు ధరింపచేసి, చేతిలో తాళం వేసిన ఓ చిన్నపాటి స్టీల్ బాక్స్‌ను ఇచ్చాడు. ఈ బాక్స్‌కు క్యూ ఆర్ కోడ్ కూడా ఇచ్చాడు. ఎవరైనా డబ్బులు వస్తే బాక్స్‌లో వేసే విధంగా జాగ్రత్త పడ్డాడు. ఇదే సమయంలో ఎవరైనా ఫోన్ పే చేసినా తీసుకునే విధంగా ఏర్పాట్లు చేశాడు. ఐదుగురు బాలలను వారి తల్లి దండ్రులకు తెలియకుండా బిక్షాటన చేయించడం ఇతగాడి ప్రత్యేకత. పార్ట్ టైంగా ఈ బాలురు బిక్షాటన చేస్తుండగా ఇందుకుగానూ సూర్యప్రకాష్ వీరికి నిత్యం 50 రూపాయలు ఇచ్చేవాడు. నిత్యం కనీసం వెయ్యి నుంచి రెండు వేల రూపాయల వరకు వచ్చేలా చూసుకునేవాడు. సాయంత్రం నిర్ణీత గడువు ముగియగానే సూర్యప్రకాష్ వచ్చి బాలల వద్ద నుంచి బాక్స్ తీసుకుని అందులోని డబ్బు లను తీసుకునేవాడు. ఇలా కొన్ని నెలలుగా ఇతగాడి గోల్‌మాల్ వ్యవహారం సాగుతోంది. కాగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్, ఫిలింనగర్ పోలీసులు సోమవారం ఉదయం దాడిచేసి మొదట ఐదుగురు బాలలను, ఆ తరువాత వీరిని ఈ వృత్తిలో దించిన సూ ర్యప్రకాష్‌ను అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి మూడు స్టీల్ బాక్స్‌లతో పాటు అందులోని 640 రూపాయలను, ఒక స్మార్ట్ ఫోన్‌ను కాగా బిక్షాటన చేస్తున్న ఐదుగురు బా లురను సికింద్రాబాద్‌లోని అమన్‌వేదిక స్నేహ ఘర్ అనే స్వచ్ఛంద సంస్థలో చేర్చగా సూర్యప్రకాష్‌ను తదుపరి విచారణ నిమిత్తం ఫిలింనగర్ పోలీసులకు అప్పగించారు.



బాలలచే బిక్షాటన చేయిస్తూ పోలీసులకు పట్టుబడిన తాగుబోతు



## అల్కరాజ్‌పై జకోవిచ్ విక్టరీ

### చొక్కా చించుకుని మరీ జకో సంబరాలు

**సిన్సినాటి:** టెన్నిస్ దిగ్గజం వరల్డ్ నంబర్2గా ఉన్న టెన్నిస్ ప్లేయర్ సెర్బియా వీరుడు నొవాక్ జకోవిచ్ సంహగర్జనచేసాడు. చొక్కా చింపేసుకుని మరీ విజయం సంబరాలుచేసుకున్నాడు. సిన్సినటి ఓపెన్ ఫైనల్‌లో వరల్డ్‌నంబర్‌వన్ కార్లోస్ అల్కరాజ్‌ను ఓడించిన అనంతరం జకో ఈ తరహా వేడుకలు చేసుకున్నాడు. 35 రోజులకిందట వింబుల్డన్ 2023 ఫైనల్‌లో అల్కరాజ్‌చేతిలో ఎదురైన పరాభవాన్ని గుర్తుచేసుకుంటూ విజయానందంతో ఊగిపోయాడు. 3గంటల 49 నిమిషాలు సాగిన ఫైనల్‌లో జకోవిచ్ 5-7, 7-6, 78-6 తేడాతో అల్కరాజ్‌ను ఓడించి తన ఏటిపి మాస్టర్స్ 1000 టైటిల్స్ సంఖ్యను 39కి పెంచుకున్నాడు. ఈమ్యాచ్ ఐటిపి టూర్‌చరిత్రలో అత్యంత సుదీర్ఘమైన మ్యాచ్‌గా రికార్డయింది. రోజర్ ఫెదరర్ మార్డీ ఫిష్ మధ్య 2010లో జరిగిన మ్యాచ్ 2.49 నిమిషాలుజరిగింది. మ్యాచ్‌కు ముందువరకూ ఎటిపి టూర్‌చరిత్రలో అత్యంత సుదీర్ఘమైన మ్యాచ్‌గా ఉంది. జకోవిచ్, అల్కరాజ్ కొదమ సింహాల్లా పోరాడి అభిమానులకు అసలుసిసలు టెన్నిస్ మజాను అందించారు. జకో ఛాంపియన్‌షిప్ పాయింట్‌వరకూ వచ్చి వెనకబడిపోయాడు. అయితే ఎట్టకేలకు విజయం జకోనే వరించింది. ఓటమి అనంతరం వరల్డ్‌నంబర్ ప్లేయర్ అల్కరాజ్ కన్నీటిపర్యంతం అయ్యాడు. అదేసమయంలో జకోవిచ్ విజయగర్వంతో ఊగిపోయాడు.

## డిడిసిఏకు కెకెఆర్ కెప్టెన్‌నితీష్‌రాణా గుడ్‌బై

### యుపి క్రికెట్ అసోసియేషన్‌తో జతకట్టిన యువ బ్యాటర్



**కోల్‌కత్తా:** టీమిండియా క్రికెటర్ ఐపిఎల్ 2023లో కెకెఆర్‌ఫ్రాంచైజీ కెప్టెన్, 29 ఏళ్ల నితీష్‌రాణా సంచలన నిర్ణయం ప్రకటించాడు. తన సొంత రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ ఢిల్లీఅండ్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్‌తో పదేళ్ల అనుబంధాన్ని తెంచేసుకున్నాడు. తదుపరి దేశవాళీ సీజన్‌నుంచి యుపి క్రికెట్ అసోసియేషన్‌తో జతకట్టాలని నిర్ణయించుకున్నాడు. ఆతడికి డిడిసిఏ నుంచి నిరభ్యంతర ధృవీకరణ కూడా లభించింది. రాణాకు ఢిల్లీ అసోసియేషన్‌తో అధికారికంగా అనుబంధం తెగిపోయినట్లయింది. త్వరలోప్రారంభం అయ్యే యుపిటి20 లీగ్‌తో రాణా యుపి క్రికెట్‌అసోసియేషన్‌తో జతకడుతున్నాడు. ఈ లీగ్ ప్రారంభసీజన్‌లో రాణా నోయిడబా సూపర్‌కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తాడు. టీమిండియా తరపున ఒక వన్డే, రెండు టి20లు ఆడిన రాణా 2011లో ఢిల్లీ తరపున అరంగేట్రంచేసి 40కిపైగా ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌లు, 50కిపైగా లిస్ట్ ఏ మ్యాచ్‌లు, 100కిపైగా టి20లు ఆడాడు. రాణా తన దేశవాళీ కెరీర్‌లో మొత్తం తొమ్మిదిసెంచరీలు, 46 అర్ధసెంచరీలుసాధించాడు. ఢిల్లీ అసోసియేషన్‌తో తనకు సహకరించిన ప్లేయర్లు,సిబ్బంది అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# కుర్రాళ్లకోసం సన్‌రైజర్స్ టాలెంట్ హంట్!




**చెన్నై:** ఐపిఎల్ 2024 సీజన్‌కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్ రెడీ అవుతోంది. టీమ్‌నుప్రక్షాళన చేస్తున్న ఆరెంజ్ ఆర్మీ డిసెంబరులోజరిగే ఐపిఎల్ 2024 మినీ వేలం కోసం ప్రణాళికలు సిద్ధంచేస్తోంది. కొత్త హెడ్‌కోచ్,న్యూజిలాండ్ డేనియల్ వెటోరి పర్యవేక్షణలో మినీ వేలానికి సిద్ధం అవుతోంది. జట్టుకుభారం అయిన ఆటగాళ్లను వదిలేస్తున్న ఆరెంజ్ ఆర్మీ రిలీజ్‌చేసే వారి జాబితాను ఇప్పటికే రెడీచేసింది. హ్యారీబ్రూక్‌తోపాటు మయాంక్ అగర్వాల్‌ను వదులుకునేందుకు హైదరాబాద్ టీమ్ సిద్ధం అవుతోంది. ఇద్దరినీ వదులుకుంటే ఆరెంజ్ ఆర్మీకి 21.5 కోట్ల డబ్బు ఆదా అవుతోంది. టీమిండియా యువ స్టార్లపై ఆతను కన్నేసినట్లు జట్టు ప్రతినిధులు చెపుతున్నారు. హైదరాబాద్ స్టార్ తిలక్‌వర్మతోపాటు శుభ్‌మన్‌గిల్, పృధ్వీషాలను కొనుగోలుచేసేందుకు వెటోరి వ్యూహం అమలుచేస్తున్నాడు. ముగ్గురిలో ఒకరిని తీసుకున్నా జట్టుకు ఎంతో ఉపయోగమని చెపుతున్నాడు. శుభ్‌మన్‌గిల్,పృధ్వీషాలు తమ ఫ్రాంచైజీలు వీడతారని ప్రచారం వస్తోంది. వీరికి భారీ ఆఫర్‌ఇచ్చి జట్టులోకి తెచ్చుకోవాలని చూస్తున్నారు. శుబ్‌మన్‌గిల్‌కెప్టెన్సీ ఆఫర్‌కోసంచూస్తున్నాడు. దీనితో అలర్ట్ అయని సన్‌రైజర్స్ ఆతడిని రప్పించేందుకు ప్రయత్నాలుచేస్తోంది. అయితే సన్‌రైజర్స్‌కు పంజాబ్‌కింగ్స్‌నుంచి పోటీ వస్తోంది. గిల్ పంజాబ్ వ్యక్తికావడంతో లోకల్‌సెంటిమెంట్‌తో ఆతడిని జట్టులోకి తీసుకునే ప్రయత్నం జరుగుతోంది. ట్రేడింగ్ విండోద్వారా ఈ ఇద్దరి ఆటగాళ్లకోసం సన్‌రైజర్స్ ప్రయత్నాలు ముమ్మరంచేసింది. తిలక్‌వర్మ స్టార్‌క్రికెటర్‌గా రాణించడంతోముంబయి ఇండియన్స్ వదులుకోదు. వెటోరీ సత్తాకలిగిన కుర్రాళ్లకోసం టాలెంట్‌హంట్ చేస్తున్నాడు.

## ఐర్లాండ్ సిరీస్‌లో త్రీ ఇండియన్స్ వేస్ట్!

### ఆటతీరుపై నెటిజన్ల ఫైర్



**డబ్లిన్:** ఐర్లాండ్‌తోజరిగిన టి20 సిరీస్‌లో భారత్‌జట్టు అద్భుతంగా ఆడింది. ఇంకోమ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్‌ను తన ఖాతాలో వేసుకుంది. అయితే రెండో మ్యాచ్‌లో కొందరుటీమిండియా ప్లేయర్లు దారుణంగా విఫలం అయ్యారు. వాషింగ్టన్‌సుందర్ ఏమాత్రం రాణించలేకపోయాడు. స్పిన్‌బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా వచ్చిన ఆతడు ఈ సిరీస్‌లో కీలకం అనుకుంటే నిరాశపరిచాడు. ఇక శివమ్‌దూబె పరిస్థితి కూడా అంతే. రెండో టి20లో దూబేకు టీమిండియా కొంత అన్యాయంచేసింది. స్పిన్ సమర్థంగా ఎదుర్కొనే దూబేను చివరివరకూ బ్యాటింగ్‌కు దింపలేదు. చివరిలోపేసర్లు వచ్చాక ఆతడు బరిలోకి దిగాడు. అప్పటికీ బ్యాట్‌తోరాణించాడు. కొంతముందు వస్తే క్రీజులో చెలరేగేవాడే. బౌలింగ్‌లో దూబే ప్రదర్శన ఏమాత్రం ఆశాజనకంగాలేదు. రెండు సిక్సర్లుఇచ్చిన తర్వాత తడబడ్డాడు. రెండు విభాగాల్లో మరింతగా రాణించాల్సి ఉంది. విండీస్‌టూర్‌లో అరంగేట్రంచేసిన తిలక్‌వర్మ ఐర్లాండ్‌లో మాత్రం చతికిల బడ్డాడు. తొలిమ్యాచ్‌లో గోల్డెన్‌డక్‌గా పెవిలియన్‌చేరిన ఆతడు రెండో మ్యాచ్‌లో కూడా పెద్దగా రాణించలేదు. ఒకే ఒక్కపరుగుచేసి ఔట్ అయ్యాడు. రెండుమ్యాచ్‌ల్లోనూ షార్ట్‌బాల్‌కే ఔట్ అయ్యాడు. ఆతడి ఆటతీరుచూసిన ఫ్యాన్స్ ఆతడికి జట్టులో చోటు దండగ అని పోస్టులుపెట్టారు. షార్ట్ బాల్స్ ఫేస్‌చేయడంలో తిలక్ కొంతకాలంగా తడబడుతున్నాడు. ఆసియా కప్‌కు ఎంపికైన ఆనందంలో అయినామూడో మ్యాచ్‌లో తిలక్‌సత్తా చాటతాడేమో చూడాలి.



## ఆసియాకప్‌కు టీమిండియా రెడీ!

### జట్టును ప్రకటించిన బిసిసిఐ సెలక్షన్ కమిటీ

**న్యూఢిల్లీ:** క్రికెట్‌ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం రానేవచ్చింది. ఈమెగా ఈవెంట్‌కు 17 మంది సభ్యులతోకూడిన జట్టును అజిత్ అగార్కర్‌నేతృత్వంలోని సెలక్షన్ కమిటీప్రకటించింది. గాయం కారణంగా జట్టుకు దూరంగా ఉంటున్న స్టార్ ఆటగాళ్లు కెఎల్‌రాహుల్, అయ్యర్‌లకు ఆసియాకప్‌కోసం ఎంపికచేసిన జట్టులో చోటుకల్పించారు. అంతేకాకుండా ఇటీవలే అంతర్జాతీయ క్రికెట్‌లోకి ప్రవేశించిన తిలక్‌వర్మను కూడా తీసుకున్నారు. గాయం నుంచి కోలుకుని ఐర్లాండ్ సిరీస్‌లో ఉన్న ప్రసిద్‌కృష్ణకు కూడా జట్టులో స్థానం దక్కింది. వికెట్‌కీపర్ బ్యాటర్ సంజూశాంసన్‌కు మాత్రం జట్టులో స్థానం లభించలేదు. ఆతడిని స్టాండ్‌బై ప్లేయర్‌గాఎంపికచేసారు. సోమవారం ఢిల్లీలోజరిగిన సెలక్షన్‌కమిటీ సమావేశంలో ఆసియాకప్ పాల్గొనే జట్టును ఖరారుచేసారు. ఈ ఏడాది ఆసియాకప్ శ్రీలంక, పాకిస్తాన్ వేదికలుగా ఆసియాకప్ జరగనున్న విషయం తెలిసిందే. ఆగస్టు 30 పాకిస్థాన్‌నేపాల్‌మధ్య మ్యాచ్‌తో టోర్నీ షురూ అవుతుంది. టీమిండియా తన తొలిమ్యాచ్ శ్రీలంక వేదికగా సెప్టెంబరు రెండున పాక్‌తో తలపడుతుంది. ఇక టీమ్‌పరంగా కెప్టెన్ రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్,సూర్యకుమార్‌యాదవ్, తిలక్‌వర్మ, కెఎల్‌రాహుల్, ఇషాన్‌కిషన్, హార్థిక్‌పాండ్యా, రవీంద్రజడేజా, శార్దూల్‌ఠాకూర్, అక్షర్‌పటేల్, కుల్‌దీప్‌యాదవ్, జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ప్రసిద్‌కృష్ణ, స్టాండ్‌బై ప్లేయర్‌గా సంజూశాంసన్‌లను ఎంపికచేసినట్లు సెలక్షన్‌కమిటీ ప్రకటించింది.

## ఎమోజీలతో స్పిన్నర్ చాహల్ ఉద్వేగం!



**న్యూఢిల్లీ:** ఆసియాకప్ 2023లో చోటు దక్కకపోవడంపై టీమిండియా వెటరన్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ భిన్నంగా స్పందించాడు. సోషల్‌మీడియా వేదికగా తన ఆవేదన వ్యక్తంచేసాడు. ఎమోజీలతోనే తనబాధను వ్యక్తంచేసిన చాహల్ సెలక్టర్లతోపాటు టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మకు సవాల్ విసిరాడు. కారుమబ్బులను చీల్చుకుంటూ సూర్యుడు ఉదయిస్తాడని ఎమోజీలతో గుర్తుచేసాడు. తాను కూడా నేలకు కొట్టిన బంతిలా జట్టులోకి దూసుకొస్తానని సవాల్ విసిరాడు. ఆసియాకప్ 2023కోసం ఎ ంపికచేసిన జట్టును అజిత్ అగార్కర్ నేతృత్వంలోని భారత్‌సెలక్షన్‌కమిటీప్రకటించింది. తిలక్‌వరక్మతోపాటు గాయాలతో రికవరీ అయి రీఎంట్రీ ఇచ్చిన శ్రేయష్‌అయ్యట్, కేఎల్‌రాహుల్‌కు ప్లేస్ ఇచ్చిన సెలక్టర్లు చాహల్‌ను మాత్రం పక్కనపెట్టారు. చాహల్‌పై వేటువేసి అక్షర్‌పటేల్‌నెంపికచేసారు.స్పెషలిస్టు స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్‌కు చోటిచ్చారు. చీఫ్ సెలక్టర్ అగార్కర్‌మాట్లాడుతూ బ్యాటింగ్ సామర్థ్యం కలిగిన అక్షర్‌పటేల్‌ను ఎంపికచేసేందుకు మణికట్టు స్పిన్నర్‌ను పక్కనపెట్టామన్నాడు. పటేల్ బౌలింగ్‌తోపాటు బ్యాటింగ్‌లోకూడా సత్తాచూపించాడని అందుకే ఆతడిని ఎంపికచేసామని అగార్కర్ చెప్పాడు. రోహిత్‌శర్మ మాట్లాడుతూ చాహల్‌తోపాటు అశ్విన్, వాషింగ్టన్ సుందర్‌లకు టీమిండియా తలుపులు తెరిచే ఉన్నాయన్నాడు. చాహల్‌కోసం ఒక పేసర్‌ను పక్కనపెట్టలేని పరిస్థితి. ఆసియాకప్ 2023జట్టులో 17 మందికిమాత్రమే చోటుంది. అందుకే చాహల్‌ను తీసుకోలేకపోయామని చెప్పాడు. చాహల్ పోస్టును 2018లో రోహిత్‌కూడా ఇలాగే ట్వీట్‌చేసాడని ఫ్యాన్స్ రెండు పోస్టులతో మళ్లీ రీపోస్టులు పెట్టారు.

## చైనాలో 40 యేళ్ల వృద్ధి రివర్స్‌గేర్



**చైనా, ఆగస్టు 21:** ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ఉన్న చైనా ప్రస్తుతం సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని అనేక నివేదికలు పేర్కొంటున్న విషయం విదితమే. అమెరికా మీడియా సంస్థ వాల్‌స్ట్రీట్ జనరల్ కూడా తాజాగా ఇదే విధమైన అంచనా వేసింది. ప్రస్తుతం చైనా ఆర్థిక వ్యవస్థ తీవ్ర కష్టాలను ఎదుర్కొంటోందని 40యేళ్లుగా కొనసాగిస్తోన్న వృద్ధి నమూనా విఫలమైపోయిందని పేర్కొంది. జనాభా, ఆర్థిక సమస్యలు, చైనాను 'పేలడానికి సిద్ధంగా ఉన్న టైమ్ బాంబు'లా మార్చేశాయని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇటీవల వ్యాఖ్యానించిన తరుణంలోనే ఈ కథనం వెలువడింది. చైనా ఆర్థిక వ్యవస్థ వృద్ధి మందగమనంలోకి ప్రవేశిస్తోందని ఆర్థికవేత్తలు భావిస్తున్నారని వాల్‌స్ట్రీట్ జనరల్ తన ప్రత్యేక కథనంలో పేర్కొంది. ప్రతికూల జనాభా సరళి, అమెరికాతోపాటు దాని మిత్ర దేశాలతో సంబంధాలు దెబ్బతినడం వంటి అంశాలు వాణిజ్యం, విదేశీ పెట్టుబడులను ప్రమాదంలో పడేస్తున్నాయని డబ్ల్యూఎస్‌జె అభిప్రాయపడింది. ఆర్థిక వ్యవస్థ బలహీనత ప్రభావం దీర్ఘకాలం ఉండొచ్చని, ప్రస్తుతం ఆ దేశ 'ఆర్థిక నమూనా' పేలిపోయిందని తెలిపింది. చైనా ఆర్థిక చరిత్రలోనే అత్యంత భారీ మార్పును చూస్తున్నామని ఆర్థిక సంక్షోభాల వ్యవహారాల్లో నిపుణులైన కొలంబియా యూనివర్సిటీ ప్రొఫెసర్ అడమ్ టూజ్ పేర్కొన్నట్లు డబ్ల్యూఎస్‌జె పేర్కొంది. బ్యాంకు ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్‌మెంట్స్ డేటా ప్రకారం, చైనా ప్రభుత్వం దాని ఆధీనంలోని సంస్థలు కలిపి తీసుకున్న రుణాలు ఆ దేశ జిడిపిలో 300 శాతానికి పెరిగాయని తెలిపింది. పవర్ కారిడార్ల విషయానికి వస్తే, గత దశాబ్ద వృద్ధి నమూనా దాని పరిమితులకు చేరుకుందని సీనియర్ అధికారులు గుర్తించినట్లు పేర్కొంది.

## రికార్డుస్థాయికి ఇపిఎఫ్ఒ ఖాతాలు



**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ ఇపిఎఫ్ఒలో మొదటిసారి ఉద్యోగంలో చేరిన వారి సంఖ్య భారీగా పెరిగింది. జూన్ నెలలో అత్యధికంగా వీరి సంఖ్య ఉన్న సంస్థ ప్రకటించింది. ఆగస్టు 2022 తర్వాత అత్యధికంగా మొదటిసారి ఉద్యోగంలో చేరిన వారి సంఖ్య జూన్ నెలలో 11 లక్షలు చేరినట్లు కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ సంఖ్య మే నెలలో 9.2 లక్షల మంది ఉద్యోగులు ఇపిఎఫ్‌లో చేరారు. ఇక్కడ విశేషం ఏమిటంటే, ఇపిఎఫ్ఒలో తొలిసారిగా 0.28 మిలియన్ల మంది మహిళా సభ్యులు చేరినట్లు డేటా వెల్లడించింది. వ్యవస్థీకృత వర్క్‌ఫోర్స్‌లో చేరిన కొత్త మహిళా సభ్యుల శాతం గత 11 నెలల్లో అత్యధికంగా ఉంది. ఇపిఎఫ్ఒ పేరోల్ డేటా ఆర్థిక వ్యవస్థలో అధికారిక రంగ ఉద్యోగ సృష్టికి అధిక ఫ్రీక్వెన్సీ కొలతగా పరిగణించబడుతుంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో మొదటి అర్ధభాగంలో ఇపిఎఫ్ఒలో కొత్తగాప్రవేశించిన వారి సంఖ్య 10 లక్షల కంటే ఎక్కువగా ఉంది. కొత్తగా చేరిన సభ్యుల్లో 18-25 సంవత్సరాల వయస్సు గల వారు ఈ నెలలో జోడించబడిన మొత్తం కొత్త సభ్యుల్లో 57.87శాతం ఉన్నారు. వీరు దేశంలోని సంఘటిత రంగ వర్క్‌ఫోర్స్‌లో చేరిన మొదటిసారి ఉద్యోగార్థులుగా ఉన్నారని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇపిఎఫ్ఒ జూన్ 20123లో 17.8లక్షల మంది సభ్యులను నికరంగా జోడించింది. అలాగే డేటా ప్రకారం సుమారు 12.6 లక్షల మంది సభ్యులు నిష్క్రమించారు. వీరు ఇపిఎఫ్ఒ సరికొత్త రికార్డులు తమ ఉద్యోగాలను మార్చుకున్నారని ఇపిఎఫ్ఒ వెల్లడించింది. 3,491 సంస్థలు ఈ నెలలో తమ మొదటి ఎలక్ట్రానిక్ చలాన్ కమ్ రసీదుని పంపడం ద్వారా తమ ఉద్యోగులకు ఇపిఎఫ్ఒ సామాజిక భద్రతను పొడిగించాయని డేటా వెల్లడించింది.

## 22 యాప్‌లపై గూగుల్ వేటు

**వాషింగ్టన్, ఆగస్టు 21:** మాల్‌వేర్ దాడుల నుంచి యూజర్లకు భద్రత కల్పించేందుకు డెవలప్ పాలసీని పాటించని యాప్‌లను ప్లేస్టోర్ నుంచి గూగుల్ తొలగిస్తోంది. ఈ క్రమంలోనే మరో 22 యాప్‌లను ప్లేస్టోర్ నుంచి తొలగించింది. ఈ యాప్‌ల ద్వారా సైబర్ నేరగాళ్లు గూగుల్ ప్లేస్టోర్ నిబంధనలకు విరుద్ధంగా డేటా సేకరించడంతోపాటు, యూజర్ అనుమతి లేకుండా డివైజ్‌ను యాక్సెస్ చేసి ప్రకటనలు స్క్రోల్ చేయడం వంటివి చేస్తున్నారని మెకాఫే సైబర్ సెక్యూరిటీ సంస్థ తెలిపింది. దీనివల్ల యూజర్ ఫోన్ బ్యాటరీ ఛార్జింగ్ త్వరగా తగ్గిపోవడంతో పాటు, మొబైల్ డేటా కూడా ఖాళీ అవుతుందని వెల్లడించింది. గూగుల్ ప్లేస్టోర్ నుంచి తొలగించిన వాటిలో లైవ్ టివి, మ్యూజిక్ డౌన్ లోడ్, డిజిటల్ గిఫ్టింగ్, కొరియన్ లైవ్ టివి, ఆన్‌లైన్ లైవ్ టివి, ఉచిత మ్యూజిక్ రింగ్‌టోన్, సోషల్ మీడియా స్ట్రీమింగ్ కేటగిరి యాప్‌లు ఉన్నట్లు తెలిపింది. ఇప్పటి వరకు ఈ యాప్‌లను సుమారు 2.5 మిలియన్ మంది డౌన్‌లోడ్ చేసుకున్నట్లు వెల్లడించింది. యూజర్లు వెంటనే తమ డివైజ్‌ల నుంచి వీటిని తొలగించాలని సూచించింది. ప్లేస్టోర్ నుంచి తొలగించిన యాప్‌ల వివరాలు కంపోజ్ మ్యూజిక్ విత్ ఇన్‌స్ట్రుమెంట్స్, ట్రాట్ మ్యూజిక్ బాక్స్, ఏటి ప్లేయర్, మ్యూజిక్ ప్లేయర్-ఆడియో ప్లేయర్, పబ్‌జీ మొబైల్, ఎమ్‌మ్యూజిక్, ఆన్‌ఎయిర్ ఎయిర్‌లైన్ మేనేజర్, లైవ్‌ప్లే, స్క్రీమ్‌కర్ లైవ్ స్ట్రీమింగ్, వాచ్ రియల్‌టైమ్ టివి డిఎంబి, కామ్ ఆన్‌ఎయిర్, ఆల్ ప్లేయర్, రింగ్ టోన్ ఫ్రీ మ్యూజిక్, బారో, న్యూలైవ్, బారోటివి, బారో, మ్యూజిక్ డౌన్‌లోడర్, మ్యూజిక్ బడా, జిహో సాఫ్ట్ మొబైల్ రికవరీ యాప్, డిఎంబి యాప్‌లున్నాయి.

## 120% పెరిగిన ఎలక్ట్రిక్ వాహనాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** ఈ యేడాది రెండో త్రైమాసికంలో దేశీయ ఎలక్ట్రిక్ వాహనాల వృద్ధి 120శాతం నమోదైంది. హైబ్రిడ్ వాహనాలు 400 శాతం పెరిగాయని సోమవారం ఓ నివేదిక తెలిపింది. ప్రముఖ సిబర్ మీడియా రీసెర్చ్ (సిఎంఆర్) నివేదిక ప్రకారం వాహనాల్లో అత్యాధునిక టెక్నాలజీ అయిన అడ్వాన్స్‌డ్ డ్రైవర్-అసిస్టెన్స్ సిస్టమ్స్ (ఎడిఎఎస్) వినియోగం గతేడాది కంటే 350శాతం అధికంగా ఉండడం వల్ల ఈవీల వృద్ధిగణనీయంగా పెరుగుతోందని సిఎంఆర్ అభిప్రాయపడింది. ముఖ్యంగా ప్యాసింజర్ వాహనాల్లో కనెక్టెడ్ ఫీచర్ల వినియోగం భారీగా పెరగడం కూడా ఇందుకు దోహదపడింది. ఇదే సమయంలో కార్ల తయారీ కంపెనీలు కూడా వేగంగా కొత్త మోడళ్లను విడుదల చేస్తూ వినియోగదారులను ఈవీ వైపు మారేందుకు సహకారం అందిస్తున్నాయి. ఇటీవల కార్లతయారీ



కంపెనీ లు లెవల్-2 ఎడిఎఎస్ ఈవీలను మార్కెట్లో విడుదల చేయడంపై దృష్టి సారించాయి. ఇందులో అడాప్టివ్ క్రూజ్ కంట్రోల్, లేన్ సెంటరింగ్, ఆటోమేటెడ్ లే ఛేంజ్ వంటి కొత్త ఫీచర్లు ఉన్నాయి. మరోవైపు టయోటా, మారుతీ సుజుకి, హోండా మోటార్స్ సహా పలు కంపెనీలు హైబ్రిడ్ వాహనాలను విడుదల చేస్తూ మెరుగైనవృద్ధిని సాధిస్తున్నాయి. ఈ యేడాది చివరి నాటికి 5 శాతానికిపైగా ప్యాసింజర్ వాహనాలు పూర్తి ఎలక్ట్రిక్ విభాగంలో ఉండనున్నాయని నివేదిక పేర్కొంది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై,ఆగస్టు 21:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిసాయి. గత రెండు ట్రేడింగ్ సెషన్లలో వరుస నష్టాలు చవిచూసిన సూచీలు, కొనుగోళ్ల మద్దతుతో సోమవారం రాణించాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాల ప్రభావం మన మార్కెట్లపై పడింది. దేశీయంగా ఐటి సహా అన్ని రంగాల షేర్లూ రాణించాయి. దీంతో సెన్సెక్స్ 65వేల పాయింట్ల ఎగువన ముగియగా, నిఫ్టీ 19,400 స్థాయికి కాస్త దూరంలో ముగిసింది. చివరికి సెన్సెక్స్ 267.43 పాయింట్లు లాభపడి 65,216.09 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 83.45 పాయింట్లు లాభపడి 19,393.60 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.11గా ఉంది.





బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, ఎన్‌టిపిసి, ఐటిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి షేర్లు క్షీణించాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ నుంచి వేరుపడిన జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ స్టాక్ ఎక్ఛేంజీల్లో సోమవారం లిస్ట్ అయింది. ఉదయం బిఎస్ఇలో 1.20 శాతం పెరిగి రూ.265 వద్ద, ఎన్ఎస్ఇలో రూ.262 వద్ద ట్రేడింగ్‌ను మొదలు పెట్టింది. ఆ తర్వాత ఇంట్రాడేలో 5శాతం నష్టంతో లోయర్ సర్క్యూట్‌కు చేరింది. చివరికి బిఎస్ఇలో రూ.251.75 వద్ద, ఎన్ఎస్ఇలో 248 రూపాయల వద్ద షేర్లు ముగిసాయి.

# వాణిజ్యం

## ఢిల్లీ హైకోర్టులో గూగుల్‌కు ఊరట..

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** గూగుల్ అందిస్తున్న సేవల్లో వినియోగదారులు ఎక్కువగా ఉపయోగించే ఓ విభాగం పేమెంట్‌సర్వీసెస్. 'గూగుల్ పే' ద్వారా ఇండియాలో యుపిఐ ఉపయోగించి చెల్లింపులు జరిపేందుకు యూజర్స్‌ను ఈ యాప్ అనుమతిస్తోంది. అయితే గూగుల్ పే ఢిల్లీ హైకోర్టులో వ్యాజ్యాలు దాఖలయ్యాయి. గోప్యతా నిబంధనలను గూగుల్ పే ఉల్లంఘిస్తోందంటూ ఢిల్లీ హైకోర్టులో రెండు ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు (పిల్) దాఖలయ్యాయి. అయితే వీటిని న్యాయస్థానం తిరస్కరించింది. ప్రధాన న్యాయమూర్తి సతీష్ చంద్ర శర్మ నేతృత్వంలోని ధర్మాసనం, ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. దీంతో టెక్ దిగ్గజానికి ఉపశమన లభించినట్లయింది. పేమెంట్ సిస్టమ్ ప్రొవైడర్‌గా గూగుల్ పే అనధికార




కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు అభిజిత్ మిశ్రా అనే వ్యక్తి తన పిటిషన్‌లో ఆరోపించారు. పిఎస్ఎస్ సహా ఇతర చట్టపరమైన నిబంధనల ప్రకారం అధికారం పొందిన ఎంటిటిల జాబితాలో గూగుల్‌పే లేదని వాదించారు. తద్వారా ఈ సేవలు అందించేం దుకు అవసరమైన పూర్తి స్థాయి పర్మిషన్ కూడా లేదన్నారు. అయితే ఈ పిటిషన్లను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి కొట్టివేశారు. గూగుల్ పే అనేది కేవలం థర్డ్ పార్టీ యాప్ ప్రొవైడర్ మాత్రమేనని పేర్కొన్నారు. అందువల్ల దీనికి చెల్లింపులు, సెటిల్‌మెంట్ సిస్టమ్స్ చట్టం ప్రకారం ఆర్‌బిఐ నుంచి ఎటువంటి అనుమతి అవసరం లేదన్నారు. కాబట్టి ఈ పిటిషన్ పరిగణనలోనికి తీసుకోలేమని తేల్చి చెప్పారు. భాగస్వామ్య బ్యాంకులకు పెద్ద మొత్తంలో కస్టమర్ బేస్‌ను అందించేందుకు గూగుల్ పే వంటి థర్డ్ పార్టీ యాప్స్ రూపొందించబడినట్లు ధర్మాసనం తెలిపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps